


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ముగ్గురు శక్తిమంతమైన భారతీయ మహిళలు 5


విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

14-12-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 316 పేజీలు: 10+4 వెల: 6.50


# 'పుష్ప' అరెస్టు.. బెయిలు


శుక్రవారం హైదరాబాద్‌లో అల్లు అర్జున్‌ను అరెస్టు చేసి తీసుకెళుతున్న పోలీసులు

## అల్లు అర్జున్‌కు 14 రోజుల రిమాండ్ విధించిన నాంపల్లి కోర్టు

## తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిలుతో నేడు విడుదల

## రోజంతా నాటకీయ పరిణామాలతో చంచల్‌గూడ జైలువద్ద కొన్ని గంటలపాటు తీవ్ర ఉత్కంఠ

## హైకోర్టు నుంచి బెయిలు ఉత్తర్వుల కాపీ ఆలస్యం కావడంతో రాత్రంతా జైలులోనే అల్లు అర్జున్

## అండర్ ట్రయల్‌గా పరిగణించి మంజీరా క్లాస్-1 బ్యారక్‌లో ఉంచిన అధికారులు

## సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో అర్జున్‌ను ఎ11గా పేర్కొన్న పోలీసులు

**హైదరాబాద్, (చిక్కడపల్లి. సైదాబాద్) డిసెంబరు 13, ప్రభాతవార్త:** పుష్ప 2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటకు సంబం ధించిన కేసులో శుక్రవారం మధ్యాహ్నం అరెస్టయిన టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌కు హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చినా ఈ ఉత్తర్వులు జైలు అధికారులకు ఆలస్యం గా అందడంతో చంచల్‌గూడ జైలులో రిమాండు ఖైదీగా వుండిపోయారు. అల్లు అర్జున్ విడుదలపై రాత్రి 11 గంటల వరకు సస్పెన్స్ కొనసాగినా చివరకు హైకోర్టు ఉత్తర్వులు ఆలస్యమవడంతో ఆయన విడుదల శనివారం ఉదయానికి వాయిదా పడింది. దీనిపై జైలు అధికారులు హోం శాఖకు సమాచారం అందించారు. మరోవైపు అల్లు అర్జున్‌ను చంచల్‌గూడ జైలు అధికారులు అండర్ ట్రయల్ ప్రిసినర్‌గా గుర్తించి మంజీరా క్లాస్ 1 స్పెషల్ బ్యారక్‌లో విడిది ఏర్పాటు చేశారు. కాగా అల్లు అర్జున్ అరెస్టు, చిక్కడపల్లి పోలీసు స్టేషన్, గాంధీ ఆసుపత్రికి, నాంపల్లి కోర్టుకు, అనంతరం చంచల్‌గూడకు తరలించిన సందర్భంలో ఆయనను చూసేందుకు ప్రజలు భారీగా తరలిరావడం తో పోలీసులు భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో అరెస్టు చేయడం తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపింది. ఈ నెల నాలుగవ తేదీ రాత్రి సంధ్య థియేటర్‌లో పుష్ప ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేణుక అనే మహిళ చనిపోగా ఆమె కుమారుడు ఇప్పటికీ చావుబతుకుల మధ్య పోరాడుతున్న సంగతి తెలిసిందే. ఈ ఘటన తరువాత సంధ్య థియేటర్ యజమాని సహా 11 మందిపై చిక్కడపల్లి పోలీసు లు కేసు నమోదు చేయడం విదితమే. ఈ కేసులో ఇప్పటి వరకు ఏడుగురు అరెస్టయ్యారు. వీరంతా జైల్లో వున్నారు. ఇక ఇదే కేసులో ఎ11గా వున్న అల్లు అర్జున్ తనపై నమోదైన కేసుతో పాటు సంధ్య థియేటర్‌పై నమోదైన కేసును కొట్టి వేయాలని హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టులో విచారణ జరుగుతుండగానే చిక్కడపల్లి ఎసిపి రమేష్ కుమార్, ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్‌లు తమ బృందంతో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో జూబ్లీహిల్స్‌లో గల అల్లు అర్జున్ ఇంటికి చేరుకున్నారు. ఆ సమయంలో ఇంట్లో టీ షర్ట్, షాట్ నిక్కర్‌తో అల్లు అర్జున్ టీ తాగుతున్నారు. పోలీసులు తన ఇంటికి రావడంతో అల్లు అర్జున్ షాక్‌కు గురై ఎందుకు వచ్చారని అడిగారు. సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట కేసుకు >>2


శుక్రవారం స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేష్, సత్యకుమార్ యాదవ్, సీఎస్ నీరబ్ కుమార్

## 10 సూత్రాలతో

# స్వర్ణాంధ్రవిజన్-2047

### ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన

### సంపన్న, ఆరోగ్య, సంతోషకరమైన ఆంధ్ర ఆవిష్కరణే ఆశయం

### ప్రతి ఇంటికి ఓ పారిశ్రామికవేత్త తయారయ్యేలా చేస్తాం

### ఆరు నెలల్లోనే ప్రణాళికను రూపొందించి అంకితం చేస్తున్నాం

### డాక్యుమెంట్ విడుదల సందర్భంగా సీఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** సంపన్నమైన,ఆరోగ్యవంతమైన,సంతోషకరమై ఆంధ్రా ఆవిష్కరణే తమ ప్రభుత్వ కీలక ఆశయమని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు. ఆ లక్ష్యంతోనే స్వర్ణాంధ్ర విజన్ 2047 -10 సూత్రాలు రూపొందించామని స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజం అనేది మంత్రంగా తయారు కావాలని, ఆర్థిక అసమానతలు తగ్గించాలని అన్నారు. ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేటు భాగస్వామ్యంతో (పీ4 విధానంలో) పేదరిక నిర్మూలన చేయాలని సూచించారు. నాడు విజన్ 2020 సంకల్పంలో భాగంగా ప్రతి ఇంటి నుంచీ ఓ ఐటీ ఉద్యోగి తయారయ్యాడని సీఎం చంద్రబాబు విజన్ 2047- పది సూత్రాలులో భాగంగా ఇప్పుడు ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పనే రెండో సూత్రమని తెలిపారు. స్వర్ణాంధ్ర విజన్2047 కార్యక్రమానికి విజయవాడ నగరం వేదిక అయింది. శుక్రవారం స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఇందిరా గాంధీ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. అంతకుముందు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం లో స్వర్ణాంధ్ర 2047 -10 సూత్రాలపై ఏర్పాటు చేసిన స్టాల్‌లను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రులు సందర్శించారు. స్వచ్ఛాంధ్ర స్టాల్ వద్ద సీఎం చంద్రబాబు ఛలోక్తులు విసిరారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన ఆలోచనలు ఉండాలని సూచించారు. పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారంటూ విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. మహిళా రైతులతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. మహిళా ఆర్థికాభివృద్ధికి అందుతున్న తోడ్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను 10సూత్రాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో >>2



## మోహన్‌బాబు ముందస్తు బెయిలు పిటిషన్ డిస్మిస్

### వచ్చే గురువారానికి వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** తనపై నమోదైన హత్యాయత్నం కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ మోహన్‌బాబు దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు తిరస్కరించింది దీనికి సంబంధించిన పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. దీనికి సంబంధించిన తదుపరి విచారణను వచ్చే గురువారానికి హైకోర్టు వాయిదా వేసింది. మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ డిస్మిస్ అయిన విషయం తెలియడంతో పహాడిషరీఫ్ పోలీసులు ఆయనను అరెస్టు చేసేందుకు జల్‌పల్లిలోని ఫాంహౌజ్‌కువెళ్లారు. అక్కడ మోహన్ బాబు కనిపించలేదు. ఆయన పెద్ద కుమారుడు విష్ణుకూడా లేకపోవడంతో >>2

## అర్జున్‌పై క్రిమినల్ కేసులు సరికాదు

### మాజీ సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ ఉత్తమ నటుడు అవార్డు గ్రహీత అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఖండించారు.ఆయనపై క్రిమినల్ కేసులు బనాయించడం సరికాదన్నారు. హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద అల్లు అర్జున్ నటించిన పుష్ప-2 విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్ల ఆ కుటుంబానికి జరిగిన నష్టం ఎవ్వరూ తీర్చలేనిదన్నారు. అదే సమయంలో దీనిపై అల్లు అర్జున్ జరిగిన ఘటనపై తన విచారాన్ని వ్యక్తం చేసి, ఆ కుటుంబానికి అండగా ఉంటా నంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించారు. అయితే ఈ ఘటనకు నేరుగా అతడ్ని బాధ్యుడ్ని చేయడం ఎంతవరకు సమంజసం? తొక్కిసలాట ఘటనలో తన ప్రమేయం లేకపోయినా అర్జున్‌పై క్రిమినల్ కేసులు >>2

### నా ముక్కుసూటితనం వల్ల

## రాష్ట్రానికి మంచే జరగాలి

### సీఎం చంద్రబాబు కర్తవ్యదీక్షను ఎంతమెచ్చినా సరిపోదు: డి.సీఎం పవన్


విజన్ 2047 ఆవిష్కరణ సభలో ప్రసంగిస్తున్న డి.సీఎం పవన్

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:**ఏ విషయమైన నేను నిక్కచ్చిగా మాట్లాడతాను, నిజాయితీగా మాట్లాడతానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.తనకు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్న సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలన్నారు.స్వర్ణాంధ్ర విజన్2047 ఆవిష్కరణ వేదికగా సీఎంపై పవన్ ప్రశంసల వర్షం కురిపించారు. సీఎం దగ్గర పనిచేయడం ఎంతో గర్వంగా ఉందని చెప్పుకొచ్చారు. సైబరాబాద్ రూపకర్త, శిల్పి, చీఫ్ ఆర్కిటెక్ట్ చంద్రబాబే అంటూ పవన్ కొనియాడారు. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో స్వర్ణాంధ్ర విజన్2047 ఆవిష్కరణ కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ నా ముక్కుసూటితనం వల్ల రాష్ట్రానికి మంచే జరగాలి అని అన్నారు. ప్రజల జీవితాలు బాగుపడాలంటే సరైన సారథ్యం వహించే మహానాయకుడు సీఎం చంద్రబాబు అని ఉప ముఖ్యమంత్రి అన్నారు. విజన్ స్వర్ణాంధ్ర డాక్యుమెంట్ కోట్లాది మంది కలలను సాకారం చేసే మహాసంకల్పమన్నారు. పార్టీ పెట్టి తాను నలిగిన తర్వాతే చంద్రబాబు విలువేంటో మరింత తెలిసి ఆయనపై అపార గౌరవం పెరిగిందని చెప్పుకొచ్చారు. పార్టీ నడపటం అంటే ఆత్మహత్యా సాదృశ్యంతో సమానమన్నారు. ప్రతీ ఒక్కరికీ దిక్సూచీ అవసరమన్నారు. 2047 విజన్ అంటే ఇప్పుడు హాస్యాస్పదంగా ఉండొచ్చు కానీ, 2047 నాటికి ఆ ఫలాలను అందుబాటులోకి వచ్చినప్పుడు దాని విలువ అర్థమవుతుందని పవన్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు విజన్ 2020 అని ప్రారంభించారు. అప్పట్లో మేమంతా మాదాపూర్, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో ట్రైనింగ్ కోసం వెళ్లి కొండలు చూడటానికి వెళ్లేవాళ్లం. కానీ, చంద్రబాబు నాయుడు అప్పట్లోనే అక్కడ సైబర్ సిటీని చూశారని పవన్ కల్యాణ్ కొనియాడారు. 2020 విజన్ అంటే అప్పట్లో కొందరు అపహాస్యం చేశారు. కానీ, ఇప్పుడు వాళ్లే అక్కడ స్థలాలు కొనుక్కొని, బిల్డింగ్స్ కట్టుకున్నారు. వాళ్లకు ఉపాధి అయిపోయిందని పవన్ అన్నారు. విజన్ 2020నాడు తన స్థాయికి అర్థం కాలేదని తెలిపారు. లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న సైబరాబాద్ రూపకర్త, శిల్పి, చీఫ్ ఆర్కిటెక్ట్ చంద్రబాబే అంటూ కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి పొగడ్తలతో ముంచెత్తారు సిఎం రూపొందించిన డాక్యుమెంట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉన్నతాధికారులదే అని వెల్లడించారు.

# 'ఇవి'లపై 5శాతం రాయితీ

## ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీని ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచడం ద్వారా పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థను అభివృద్ధిపరిచే ఉద్దేశంతో సుస్థిర ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీని 4.0ను ప్రభుత్వం రూపొందించింది. 2024-29 సంవత్సరానికి ఈ పాలసీ అమల్లో ఉంటుంది. విద్యుత్తు వాహనాల తయారీ దారులతోపాటు కొనుగోలుదారులకూ రాయితీలను ప్రకటించింది. విద్యుత్తుతో నడిచే ద్విచక్రవాహనాలు, ఆటోలు, బస్సులు, రవాణా వాహనాలు, ట్రాక్టర్లకు ఎక్స్‌షోరూం ధరలో 5 శాతం రాయితీ వర్తిస్తుంది. ఆర్‌వీఎస్‌ఎస్ ఆపరేటర్ నుంచి సర్టిఫికెట్ ఆఫ్ డిపాజిట్ తీసుకుంటే ధరలో 10శాతం రాయితీ ఇస్తుంది. 2027 మార్చి వరకు మాత్రమే ఈ ప్రోత్సాహకం వర్తిస్తుంది. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న అన్ని విద్యుత్ వాహనాలకు ఐదేళ్లపాటు రోడ్డు ట్యాక్స్ మినహాయింపు. హైబ్రిడ్ వాహనాలకు ఈ మినహాయింపు వర్తించదని పాలసీలో తెలిపింది. ఎక్స్ షోరూమ్ ధరకు కూడా పరిమితి విధించింది. ద్విచక్రవాహనానికి గరిష్ఠంగా రూ.లక్ష, త్రిచక్రవాహనానికి రూ.2 లక్షలు, సరకు రవాణా వాహనానికి రూ.5 లక్షలు, ట్రాక్టర్‌కు రూ.6 లక్షలు, విద్యుత్ బస్సుకు రూ.2 కోట్ల వరకు పరిమితిగా తీసుకుని రాయితీ వర్తింపజేస్తారు. మొదటి 5 వేల ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసే వారికి ఖర్చులో 25 (గరిష్ఠంగా రూ. 3లక్షల) వరకు రాయితీ ఇస్తుంది.

**విధానపరమైన లక్ష్యాలు:** 2029 లోగా 2 లక్షల విద్యుత్ వాహనాలను రిజిస్టర్ చేయడం, 2029 నాటికి కనీసం 10 వేల త్రిచక్ర వాహనాలు, 2029 నాటికి 20 వేల కొత్త కార్లను తీసుకురావడం, ఆర్టీసీలో నూరు శాతం విద్యుత్ బస్సుల వినియోగం, 30 కి.మీ.లకు ఒక విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్ అందుబాటు, ఈమొబిలిటీ నగరాల నిర్మాణానికి రూ.500 కోట్లతో కార్పస్ నిధి, ఈమొబిలిటీ స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు 100 ఇంక్యుబేషన్ సెంటర్ల ఏర్పాటు

**పరిమితులు:** ఈవీ రంగంతో అనుసంధానమై ఉన్న భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చిన అభిప్రాయాలపై పాలసీ విధానాలను ప్రభుత్వం రూపొందించింది. ఉత్పత్తిలోకి వచ్చిన తేదీ నుంచి వార్షిక టర్నోవర్‌లో 5 శాతం చొప్పున మూడేళ్లపాటు గరిష్ఠంగా రూ.10కోట్లు బీసీ/ఎస్సీ/ ఎస్టీ/ మైనారిటీ/ దివ్యాంగులు/ ట్రాన్స్‌జెండర్లకు, ఎఫ్‌సీఐలో 45 శాతం. గరిష్ఠంగా రూ.7 కోట్లు లేదా ఉత్పత్తిలోకి వచ్చిన తేదీ నుంచి వార్షిక టర్నోవర్‌లో 15 శాతం చొప్పున మూడేళ్లపాటు చెల్లింపు.. గరిష్ఠంగా రూ.10 కోట్లు. యూనిట్‌కు రూపాయి చొప్పున ఆరేళ్లపాటు విద్యుత్ రాయితీ. ఏడాదికి గరిష్ఠంగా రూ.15 లక్షలు, జీఎస్టీ పూర్తిగా తిరిగి చెల్లింపు (ఏసీఐగా చూపిన మొత్తానికి మించనప్పుడు మాత్రమే), ఆరేళ్లపాటు విద్యుత్ సుం కంలో 50 శాతం రాయితీ (ఈవీల్లో వినియోగించే బ్యాటరీ తయారీ యూనిట్లు ఏర్పాటు చేసిన వారికి మాత్రమే), పేటెంట్ హక్కులు పొందేందుకు చేసిన ఖర్చు గరిష్ఠంగా రూ.2లక్షలు, పారిశ్రామిక అవసరాలకై కొనుగోలు చేసిన భూములకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు పూర్తిగా మినహాయింపు భూముల వినియోగ మార్పిడి ఛార్జీలు పూర్తిగా మినహాయింపు. ఉద్యోగి తరఫున యాజమాన్యం చెల్లించాల్సిన ఈపీఎఫ్ పూర్తిగా మూడేళ్లపాటు తిరిగి చెల్లింపు.. ఒక్కో సంస్థకు గరిష్ఠంగా రూ.లక్ష జీఎస్టీతో కలుపుకుని ప్రోత్సాహకాల కింద ఎంఎస్‌ఎంఈలకు చెల్లించే మొత్తం ఎఫ్‌సీఐలో 75 శాతానికి దాటకూడదు రవాణా రంగంలో వినూత్నమైన విధానానికి రూ. 250 కోట్ల నిధులు అందుతాయి.

**పీఎల్ఐ స్కీం కింద ప్రోత్సాహకం:** ఈ ప్రోత్సాహకం పెట్టుబడి రాయితీకి అదనంగా ఉంటుంది. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం కింద కేంద్రం ఆమోదించిన ప్రాజెక్టులకు.. రాష్ట్రం ఎప్పటికప్పుడు నోటిఫై చేసే ఏదైనా కేంద్ర పథకం కింద వర్తిస్తుంది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ప్రోత్సాహకల్లో 10శాతం రాష్ట్రం అందిస్తుంది. రాష్ట్రంలో పెట్టిన ఎఫ్‌సీఐలో గరిష్ఠంగా 5శాతానికి మించకూడదు. డీసీపీ నుంచి 5ఏళ్లపాటు ప్రోత్సాహకమొత్తం సమాన వాయిదాల్లో చెల్లింపు డీకార్బనైజ్డ్ సబ్సిడీ, నికర జీఎస్టీ పూర్తిగా మినహాయింపునిస్తుంది.

# పులివెందులలో 'నీటి'యుద్ధాలు


శుక్రవారం వైఎస్సార్సీ నాయకులతో మాట్లాడుతున్న ఎంపి అవినాష్ రెడ్డి

### వేములలో నామినేషన్‌ను అడ్డుకున్న టిడిపి నేతలు


### తహశీల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లడానికి ప్రయత్నించిన ఎంపి అవినాష్ రెడ్డి

### అరెస్ట్ చేసి ఇంటికి తరలించిన పోలీసులు

### అన్ని మండలాలలో వైఎస్సార్‌కి నో ఛాన్స్ అంటున్న టిడిపి

### ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన మాజీ సిఎం జగన్

**పులివెందుల, డిసెంబరు13, ప్రభాతవార్త :**పులివెందుల నియోజవర్గంలో నీటి యుద్ధాలు ప్రారంభమయ్యాయి.రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నీటి సంఘాల ఎన్నికలు పులివెందుల నియోజవర్గంలో ఘర్షణకు దారితీశాయి. దీనితో పులివెందుల నియోజక వర్గం అంతటా టెన్షన్ వాతావరణం నెలకొంది. వేముల తాసిల్దార్ కార్యాలయానికి నామినేషన్ వేయడానికి వచ్చిన వైసిపి నాయకులను టిడిపి నేతలు అడ్డుకొని పన్ను చెల్లింపు పత్రాలను చించివేశారు. ఈ సంఘటనను కవరేజీ చేస్తున్న మీడియా ప్రతి నిధులను చితకబాదారు.అంతే కాకుండా వారి కెమెరాలను మొబైల్స్‌లను పగల కొట్టారు. విషయం తెలుసుకున్న కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి వేముల పోలీస్ >>2



## దగాపాలనపై రైతన్నల తొలిపోరు సక్సెస్

### మాజీ సీఎం జగన్

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న మోసాలను నిలదీస్తూ, అన్యాయాలను ప్రశ్నిస్తూ రైతన్నలు ఇవాళ రోడ్డెక్కారని వైకాంగ్రెస్‌పార్టీ అధినేత,మాజీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు. రైతులకు తోడుగా నిలిచిన వైయస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు అందరికీ అభినందనలన్నారు.ప్రభుత్వ రైతాంగ విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వైకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేసారు.ధాన్యం కొనుగోలు,పంటలకు గిట్టుబాటు ధరల చెల్లింపుపై,పంటలబీమా వారు ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా తీవ్రంగా విమర్శించారు. కలెక్టరెట్లు,ఆర్డీవో కార్యాలయాల్లో వినతి పత్రాలను అందించారు.ఈ ఆందోళన సందర్భంగా పలువురు వైకాంగ్రెస్ పార్టీ నేతలను పోలీసులు గృహనిర్బందం చేసారు.పలువురిని అదుపులోకి తీసుకున్నారు.ఈ ఆందోళనను ఉటంకిస్తూ మాజీ సీఎం జగన్ "ఎక్స్" వేదిక ప్రభుత్వంపై విమర్శలు చేసారు. ఆరునెలల కాలంలోనే చంద్రబాబుపై ప్రజావ్యతిరేకతకు ఇవ్వాల్టి కార్యక్రమం అద్దంపట్టింది. దీన్ని అడ్డుకోవడానికి చంద్రబాబుగారు పోలీసులను ఉపయోగించుకుని పార్టీ నాయకులపైన, రైతులపైన హౌస్ అరెస్టులకు, బెదిరింపులకు దిగినా ఎక్కడా వెనకడుగు వేయకుండా, వారు తమ డిమాండ్లు వినిపించడం హర్షణీయం. చంద్ర బాబు గారూ ప్రజలకు మీరు ఇస్తానన్న సూపర్ సిక్స్‌ను గుర్తుచేస్తూ అందులో భాగంగా ప్రతిఏటా పెట్టుబడి సహాయం కింద రూ.20వేలు ఎందుకు ఇవ్వడంలేదని రైతన్నలు ప్రశ్నించడం తప్పా? ఆర్బీకే వ్యవస్థను నిర్వీర్యంచేసి,ఇక్రాప్‌ను గాలికి వదిలేసి, దళారీ వ్యవస్థను ప్రోత్సహించి, ధాన్యం కొనుగోళ్లను మధ్య వర్తులకు, మిల్లర్లకు అప్పగించడంవల్ల ఇవాళ ప్రతి బస్తాకు రూ.300, >>2



రాజ్యసభకు జరిగిన ఉప ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థులుగా ఆర్.కృష్ణయ్య,బీదా మస్తాన్‌రావు,సానా సతీష్‌లకు ధృవీకరణ పత్రాలు అందిస్తున్న రిటర్నింగ్ అధికారి

# రాజ్యసభకు ఎన్డీయే అభ్యర్థులుగా ఆర్.కృష్ణయ్య, బీదా మస్తాన్‌రావు, సతీశ్ ఎంపిక

**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ నుంచి రాజ్యసభకు జరిగిన ఉప ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థులు ముగ్గురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైన టీడీపీ నుంచి సానా సతీష్,బీదా మస్తాన్‌రావులు నామినేషన్ దాఖలు చేసారు.బిజెపి తరపున ఆర్. కృష్ణయ్యలు నామినేషన్ దాఖలు చేసారు.వీరికి పోటీగా ఎవ్వరు నామినేషన్ వేయలేదు,ఎన్నికల ప్రక్రియను అనుసరించి నామినేషన్ల ఉప సంహరణ ప్రక్రియ ముగియడంతో ఈ ముగ్గురిని ఎంపీలు ఎంపికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి,అసెంబ్లీ వ్యవహారాల డిప్యూటీ కార్యదర్శి ప్రకటించారు.అంతే కాకుండా వారి ముగ్గురికి శుక్రవారం గెలుపు ధృవీకరణ పత్రాలు అందజేసారు.

# దగాపాలనపై రైతన్నల తొలిపోరు సక్సెస్

>> 400లు నష్టపోతున్నామని రైతులు నిలదీయడం తప్పా? తమకు కనీస మద్దతు ధర ఇవ్వమని అడగడం నేరమా? దేశంలో ఎక్కడాలేని విధంగా ఉచిత పంటల బీమా పథకాన్ని వైయస్సార్‌సీపీ ప్రభుత్వం తీసుకు వస్తే, ఆ ఉచిత పంటలబీమా పథకాన్ని పూర్తిగా ఎత్తివేసి తమపై అదనపు భారం వేస్తున్నారని రైతులంతా నిలదీయడం తప్పా? ఈ అంశాలపై కలెక్టర్లకు డిమాండ్ పత్రాలు అందించకూడదా? తీవ్రంగా నష్టపోతున్న నేపథ్యంలో రైతులు ఇది కూడా చేయకూడదని అడ్డుపడ్డం చంద్రబాబుగారి రాక్షస మనస్తత్వానికి నిదర్శనం.ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు నిర్వహించామని ఓవైపు డప్పాలు కొట్టుకుంటూ మరోవైపు పోలీసులను దన్నుగా పెట్టుకుని దాడులు చేస్తున్నది నిజం కాదా? అందుకే అప్రజాస్వామికంగా జరుగుతున్న ఈ నీటి సంఘాల ఎన్నికలను ఖండిస్తూ, బహిష్కరించాలని వైయస్సార్‌సీపీ నిర్ణయం తీసుకుంది. రైతుల తరఫున ఎప్పుడూ వారికి అండగా ఉంటూ వైయస్సార్‌సీపీ పోరాటం కొనసాగిస్తుందని జగన్ స్పష్టం చేసారు.

# గ్రామాల్లోను అన్న క్యాంటీన్లు

## మార్చి నెలాఖరు లోగా ప్రారంభం

**విజయవాడ డిసెంబరు 13 ప్రభాతవార్త ప్రతి నిధి:** గ్రామీణప్రాంతాల్లోనూ 63 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.తొలుత మేజర్ పంచాయతీల్లో వీటిని అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో ఆలోచనచేస్తోంది. 2025 మార్చి నెలాఖరులోగా వీటిని ప్రారం భించనున్నారు.ఇందుకు సంబంధించిన ప్రతి పాదనలను ఆర్థికశాఖ ఆమోదించింది. క్యాంటీన్లు ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలన్న విషయమై ప్రజాప్రతినిధులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్లకు ప్రభుత్వం సూచించింది. జనసాంద్రత ఎక్కు వగా ఉండే ప్రాంతాలతో పాటు 40 అడుగుల రోడ్డు సదుపాయం ఉన్న చోట్ల ప్రాధాన్యమివ్వాలని ఆదేశించింది.పుర,నగరపాలక సంస్థల పరిధిలో 203 క్యాంటీన్లు ఏర్పాటుచేయాలన్న లక్ష్యంలో ఇప్పటికే199ప్రారంభమయ్యాయి.మిగతావి నెలాఖరులోగా రానున్నాయి.

# అనుచిత పోస్టుల కేసు: శివశంకర్ రెడ్డికి ముందస్తు బెయిలు

**విజయవాడ డిసెంబర్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టుల పెట్టిన వ్యవహారంలో వైకాపా సానుభూతిపరుడు పెసలు శివశంకరరెడ్డికి హైకోర్టు ముందస్తు బెయిలు మంజూరు చేసింది. రూ.10 వేల వ్యక్తిగత బాండ్‌తో రెండు పూచీకత్తులు సమ ర్పించాలని, దర్యాప్తునకు సహకరించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ ఈ నెల 10నఉత్తర్వులిచ్చారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై సోషల్ మీడియాలో నెల్లూరు జిల్లావింజమూరుకు చెందిన పెసల శివధశంకరరెడ్డి అనుచిత పోస్టులు పెట్టారంటూ పులి శ్రీనివాసరావు కృష్ణా జిల్లా కంకిపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేయగా ముందస్తు బెయిలు కోసం శివశంకరరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.

# 10 సూత్రాలతో స్వర్ణాంధ్రవిజన్-2047

>> వివిధ వర్గాల ప్రజలు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఆక్వాఉత్పత్తుల రవాణాలో ఇబ్బందులు పరిష్కరించాలని ఆక్వా రైతులు కోరారు. మహిళా ఆర్థికాభివృద్ధికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటామని డ్వాక్రా మహిళ సుహాసిని అన్నారు. 2047 నాటికి ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజన్ స్వర్ణాంధ్ర 2047పై ప్రత్యేక వీడియో విడుదల చేశారు. పెద్దఎత్తున నిర్వ హించే ఈ కార్యక్రమానికి కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల నుంచి దాదాపు 25వేల ప్రభు త్వం, ప్రజలు, ప్రైవేటు భాగస్వామ్యంతో (పీ4 విధానంలో) పేదరిక నిర్మూలన చేయాలని సూచించారు. నాడు విజన్ 2020 సంకల్పంలో భాగంగా ప్రతి ఇంటి నుంచీ ఓఐటీ ఉద్యోగి తయారయ్యాడన్న సీఎం, విజన్ 2047లో భాగంగా ఇప్పుడు ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పనే రెండో సూత్రమని తెలిపారు.ఇందులో భాగంగా పరిశ్రమలు ఏర్పాటును ప్రోత్స హిస్తూ నాణ్యత కలిగిన ఉద్యోగాలిప్పించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. తాగడానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని అందిస్తూ, నీటిభద్రతకు ప్రాధాన్యమివ్వాలనే నాలుగో సూత్రంతో కరవు రహిత ఆంధ్రప్రదేశ్ కు శ్రీకారం చుడుతున్నామని వెల్లడించారు. రైతుకు వ్యవసాయ ఖర్చులు తగ్గించి సాంకేతికత పెంచి, గౌరవంగా జీవిం చేలా చేసేందుకు వ్యవసాయానికి సాంకేతికతను అనుసంధానిస్తూ ఆరో సూత్రంగా విజన్‌లో చేర్చామని చంద్రబాబు వివరించారు.స్వర్ణాంధ్ర విజన్ 2047 రాష్ట్ర దశ దిశను మారుస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో విధ్వంసం నాడు ఊహించిన దానికంటే ఎక్కువ జరిగిందని నేడు పని చేస్తుంటే తెలుస్తోందని అన్నారు. పరిపాలన ప్రారంభించిన 6 నెలల్లోనే విజన్ డాక్యుమెంట్ రూపొందించి దేశానికి అంకితం చేశామంటే, అది ప్రజల పట్ల తమకున్న బాధ్యతకు నిదర్శనమని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్1గా, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. నేడు 3 వేల డాలర్లకంటే తక్కువగా ఉన్న తలసరి ఆదాయం 2047 నాటికి 42 వేల డాలర్లకు పెర గాలన్నది లక్ష్యమని తెలిపారు. విజన్ డాక్యు మెంట్ కోసం 17 లక్షల మంది ప్రజలు తమ ఆలోచనలు పంచు కున్నారన్నారు. స్వర్ణాంధ్ర అంటే స్వచ్ఛమైన ఆలోచనలు ఉండాలంటూ స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ కార్యక్రమం స్టాల్స్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు ఛలోక్తులు విసిరారు. పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారంటూ విద్యార్థులతో సీఎం ముచ్చటించారు. మహిళా రైతులతో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడారు. మహిళా ఆర్థికాభివృద్ధికి అందుతున్న తోడ్పాటుపై నేతలు వివరాలు అడిగి తెలుసు కున్నారు. విజయవాడ మున్సిపల్ స్టేడియంలో స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఎస్పీలు, హెచ్‌ఓడీలు తదితరులు పాల్గొన్నారు.

# అర్జున్‌పై క్రిమినల్ కేసులు సరికాదు

>> బనాయించి, అరెస్టు చేయడం సమ్మతంకాదు. అల్లు అర్జున్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను " ఎక్స్ " సామాజిక వేదికలో అల్లు అర్జున్ అరెస్ట్‌పై జగన్ పోస్టు పెట్టారు,

# పిటిషన్ డిస్మిస్

>> పనివారితో మాట్లాడి వివరాలను సేకరించారు. మోహన్‌బాబు ఆయన పెద్ద కుమారుడు విష్ణుతో మాట్లాడేందుకు పోలీసులు ప్రయత్నించగా వారు అందుబాటులోకి రాలేదని తెలిసింది. మోహన్ బాబు కోసం పహాడిషరీఫ్ పోలీసులు జూబ్లీహిల్స్ నివాసం వద్దకు కూడా వెళ్లి వాకబు చేశారని, అక్కడ కూడా సమాచారం లేదని తెలిసింది. మరోవైపు దీనిపై పహాడిషరీఫ్ పోలీసులు మీడియాతో మాట్లాడుతూ మోహనబాబు ముందస్తు బెయిల్ డిస్మిస్ అయిన మాట వాస్తవమే అయనా ఆయన పరారీలో లేరని తెలిపారు. ఈ విషయమై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను వారు ఖండించారు. మోహన్‌బాబు తమతో మాట్లాడారని తుపాకిని రెండు మూడు రోజుల్లో తమకు అప్పగిస్తానని చెప్పారని పోలీసులు వెల్లడించారు.

# గౌతమ్‌రెడ్డి నివాసంలో పోలీసుల సోదాలు

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా నేత గౌతంరెడ్డి నివాసంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. విజయవాడకు చెందిన గండూరి ఉమామహేశ్వర శాస్త్రిపై హత్యాయత్నం కేసులో గౌతంరెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కోర్టు కొట్టేసిన నేపథ్యంలో పోలీసులు ఆయన నివాసంలో తనిఖీలు చేశారు.హైకోర్టులో ముందస్థు బెయిలు పిటీషన్‌ను కొట్టేయడంతో అరెస్ట్ చేస్తారనే ప్రచారంతో ఆయన ఇప్పటికే పరారీలో ఉన్నారు. తమ భూమిని కబ్జా చేసి భవనాన్ని నిర్మించారని గండూరి ఉమామహేశ్వర శాస్త్రి గతంలో గౌతంరెడ్డిపై కేసు పెట్టారు. కోట్ల విలువైన స్థలం కొల్లగొట్టేందుకు వైకాపా నేత మరికొందరితో కలిసి తనపై కిరామి హత్యకు ప్రణాళిక వేశారని ఆరోపిస్తూ విజయవాడ సత్యన్నారాయణపురం పోలీస్ స్టేషన్‌లో ఉమామహేశ్వర శాస్త్రి ఫిర్యాదు చేశారు. ఇప్పటికే పలుమార్లు పోలీసులు నోటీసులిచ్చి విచారణకు పిలువగా ఆయన కోర్టులో ముందస్థు బెయిలు పిటీషన్‌ను దాఖలు చేశారు. బెయిల్ పిటీషన్‌ను కోర్టు కొట్టేసింది.

# 'నీటి' యుద్ధాలు

>> స్టేషన్ వద్దకు వెళ్లి సంఘటన పై ఫిర్యాదు చేసిన అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి వెల్లడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి పులివెందులలోని వైసీపీ కార్యాలయానికి తరలించారు.అక్కడ హౌస్ అరెస్ట్ చేసి పోలీస్‌లు పహారా కాశారు.శుక్రవారం పులివెందుల నియోజకవర్గం వేముల మండలంలోని గొల్లల గూడూరు గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు ఈసీ మహేశ్వర్ రెడ్డి నీటి సంఘాల ఎన్నికలలో పోటీ చేసేందుకు వేముల తాహసిల్దార్ కార్యాలయంలో నీటి పన్ను కట్టేందుకు వెళ్లగా టీడీపీ నేతలు దౌర్జన్యంచేశారు. పన్ను కట్టేందుకు వెళ్లిన మహేశ్వర్ రెడ్డిని టీడీపీ మద్దతు దారులు అడ్డుకుని బయటకు పంపించారు. మహేశ్వర్ రెడ్డి చేతిలోని కాగితాల ను కూడా లాక్కొని చించేశారు. మీడియాపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఎంపీ అవినాష్ రెడ్డి వేముల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

**సంఘటనల పై వైసిపి జిల్లా నాయకులు ఆరా :** పులివెందుల నియోజకవర్గంలోని వేముల మండలంలో జరిగిన సంఘటనపై వైసిపి జిల్లా నాయకులు ఆరా తీశారు. కడప పార్లమెంటు సభ్యుడు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసిన విషయం తెలిసిన వెంటనే జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ మంత్రి అంజద్ భాష, కడప మేయర్ సురేష్ బాబు తదితర నాయకులతో పాటు పులివెందుల నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పులివెందులలోని వైసీపీ కార్యాలయానికి చేరుకుని కడప ఎంపీ అవినాష్ రెడ్డితో సుదీర్ఘ చర్చలు నిర్వహించారు. అలాగే వైసిపి రైతు ధర్నా పిలుపులో భాగంగా జిల్లా వ్యాప్తంగా పలువురి వైసిపి నాయకులను పోలీసులు హౌస్ అరెస్టు చేయడం జరిగింది. ఈ ఘటనపై న్యాయపోరాటం చేయడానికి సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది. **ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన అధినేత జగన్:** నీటి సంఘాలు ఎన్నికలలో రాష్ట్రవ్యా ప్తంగా టిడిపి వారు వైఎస్సార్సీని వారిని అడ్డుకొని ఘర్షణలకు పాల్పడుతుండంతో వైకాపా కార్యకర్తల సంక్షేమం కొరకు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగలేదని అటువంటి ఎన్నికలను వైకాపా ప్రోత్స హించదని అందుకే ఎన్నికల నుంచి బహిష్కరిస్తున్నట్లు అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఎన్నికల్లో ఎవరు కూడా వైకాపా వారు పాల్గొనవద్దని పార్టీ అధిష్టానం సందేశం పంపించింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 13/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 523201
2nd Prize Rs.7000/- 18114
3rd Prize Rs.3500/-
11685 13087 18264 28197 28956
36387 60439 69365 77164 99989
4th Prize Rs.200/-
0253 3232 3303 3529 7510
7558 7857 8341 9565 9616
5th Prize Rs.100/-
0594 1266 1465 1836 2694
3831 3934 5878 6402 9906
6th Prize Rs.50/-
0051 1648 3963 6055 7429 8769
0147 1967 4034 6182 7572 8944
0705 2074 4378 6212 7658 9006
0826 2221 4380 6322 7714 9027
0835 2818 4469 6362 7795 9029
0902 2882 4528 6384 7871 9085
0904 2933 4777 6432 7991 9711
0915 3130 4810 6610 8051 9721
0949 3353 4940 6624 8054 9784
1053 3374 5006 6884 8104 9822
1206 3457 5211 7037 8138 9844
1401 3614 5225 7048 8226 9869
1414 3663 5375 7096 8304 9901
1421 3688 5517 7275 8309 9969
1493 3775 5643 7375 8333 9995
1584 3843 5669 7390 8454
1636 3951 5956 7413 8734

KUIL SERIES Dr No:24
1st Prize Rs.100000/- 211379
2nd Prize Rs.7000/- 91097
3rd Prize Rs.3500/-
01991 20455 23923 34330 35439
55698 64736 86783 89522 98942
4th Prize Rs.200/-
0799 1533 5207 6385 6916
7582 8759 9277 9924 9946
5th Prize Rs.100/-
0563 0697 1352 1904 2463
3325 3992 7486 9637 9751
6th Prize Rs.50/-
0045 2268 3454 4772 6390 8324
0065 2277 3618 4912 6401 8553
0090 2391 3780 4925 6446 8749
0199 2460 3795 5177 6694 8862
0548 2595 3888 5199 6975 8869
0594 2601 3904 5304 7068 8906
0849 2603 4025 5319 7184 8940
0920 2791 4095 5328 7398 9119
1072 2803 4269 5412 7502 9260
1128 2876 4284 5764 7518 9337
1223 2957 4367 5912 7521 9393
1225 3008 4402 5997 7717 9414
1487 3242 4409 6072 7722 9738
1624 3269 4421 6098 7733 9749
1872 3331 4464 6148 8222 9945
1958 3390 4583 6279 8268
2174 3410 4627 6309 8294

DEAR SERIES Dr No:24
1st Prize Rs.100000/- 817229
2nd Prize Rs.7000/- 31712
3rd Prize Rs.3500/-
06370 16689 25693 29401 36607
47869 61288 66528 94111 98693
4th Prize Rs.200/-
1318 1412 2229 3363 5201
5767 8134 8375 8921 9797
5th Prize Rs.100/-
0520 0716 1307 1377 2253
2702 2757 4066 7076 7095
6th Prize Rs.50/-
0037 2520 4561 6009 7331 8759
0562 2725 4564 6088 7468 8953
0577 2780 4619 6108 7478 9093
0827 2786 4743 6136 7591 9133
0832 2876 4788 6182 7831 9165
1282 2924 4858 6318 7853 9316
1376 3194 5048 6544 7895 9349
1432 3198 5118 6577 8038 9353
1492 3272 5165 6734 8147 9538
1601 3362 5327 6889 8230 9599
1604 3448 5403 6940 8278 9744
1765 3564 5551 6942 8323 9755
1896 3584 5568 6998 8342 9764
2050 3591 5797 7025 8363 9891
2055 3637 5893 7133 8542 9979
2482 4196 5947 7287 8647
2497 4518 5964 7298 8703

SINGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 867989
2nd Prize Rs.7000/- 58114
3rd Prize Rs.3500/-
09649 15072 21290 29030 31323
43414 45021 48790 55730 71854
4th Prize Rs.200/-
0280 2083 2323 3575 6101
6478 6839 7379 9143 9362
5th Prize Rs.100/-
3143 3896 4365 4505 5633
6827 6834 8164 8616 9551
6th Prize Rs.50/-
0018 2050 3961 5724 6973 8450
0085 2142 4041 5748 7081 8460
0171 2182 4113 5834 7185 8735
0424 2383 4126 5853 7339 8765
0766 2425 4136 5967 7578 8778
0797 2707 4635 6058 7631 8817
0893 2849 4663 6260 7635 9169
0899 2851 4768 6266 7727 9260
0957 2964 4854 6504 7740 9342
1023 3126 4895 6530 7759 9531
1204 3131 5068 6644 7866 9622
1280 3133 5319 6718 7946 9623
1390 3153 5497 6753 8019 9634
1427 3579 5514 6761 8140 9708
1544 3664 5573 6783 8210 9714
1727 3849 5590 6854 8322
1801 3869 5641 6880 8437

ROSA SERIES Dr No:24
1st Prize Rs.100000/- 293453
2nd Prize Rs.7000/- 19653
3rd Prize Rs.3500/-
16209 21763 45019 46124 46239
66790 69878 78740 82359 88994
4th Prize Rs.200/-
1434 1936 2628 3017 3890
5256 6331 6893 8044 9615
5th Prize Rs.100/-
0031 1589 2058 2629 2674
3474 3756 4114 6606 9786
6th Prize Rs.50/-
0019 2042 3742 5007 7076 8393
0076 2289 3814 5187 7241 8396
0116 2325 3835 5224 7405 8510
0289 2507 4040 5242 7443 8684
0306 2679 4075 5295 7464 8693
0317 2841 4238 5488 7569 8855
0391 2954 4296 5507 7596 8965
0438 2968 4306 5529 7693 9031
0525 3093 4374 5568 7719 9141
0542 3095 4377 5610 7748 9550
0716 3205 4482 5829 7809 9597
0792 3334 4575 5856 7836 9708
1075 3571 4582 5988 7930 9731
1484 3601 4613 6017 8073 9768
1539 3628 4736 6413 8183 9899
1639 3641 4884 6944 8193
1714 3663 4914 7039 8333

THANGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 334337
2nd Prize Rs.7000/- 55988
3rd Prize Rs.3500/-
13000 17684 18299 22894 36031
43363 53500 56858 64237 73341
4th Prize Rs.200/-
1330 3586 3831 4365 5197
5404 6213 6414 6545 7628
5th Prize Rs.100/-
0340 3018 4215 7233 8129
8627 8683 8993 8999 9023
6th Prize Rs.50/-
0122 1978 3529 5289 6871 8522
0143 2036 3758 5326 6882 8534
0203 2231 3830 5335 6949 8572
0253 2370 3932 5341 7184 8589
0569 2402 4048 5827 7331 8878
0618 2444 4180 5861 7369 8937
0650 2659 4267 5944 7637 9130
0715 2726 4315 6145 7738 9204
1162 2758 4338 6364 8067 9226
1245 2772 4451 6381 8114 9238
1415 2823 4487 6442 8187 9286
1507 2939 4573 6463 8235 9407
1509 3007 4862 6556 8327 9586
1550 3129 4895 6565 8362 9758
1604 3311 5110 6653 8454 9892
1716 3354 5196 6740 8463
1848 3381 5264 6798 8517

THE GOVERNMENT OF BODOLAND
Results of 13/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 469398
2nd Prize Rs.7000/- 65410
3rd Prize Rs.3500/-
07702 28889 35453 36536 40878
51401 80776 87140 94046 99417
4th Prize Rs.200/-
0570 0580 1427 1527 2179
2363 2464 7373 7917 8177
5th Prize Rs.100/-
0011 1581 2259 3437 3455
3654 3988 4544 7846 8613
6th Prize Rs.50/-
0015 1778 2815 4603 6780 8782
0128 1860 2838 4725 6885 8784
0218 1908 2931 4975 7099 8944
0440 1925 2952 5071 7412 9090
0589 1964 3093 5082 7708 9144
0731 2193 3110 5171 7772 9229
0779 2201 3149 5360 7828 9232
0801 2257 3197 5427 7870 9400
1125 2277 3506 5578 7950 9487
1161 2286 3541 5779 7962 9511
1232 2387 3706 5839 8086 9609
1241 2486 3821 6097 8094 9711
1437 2499 3981 6163 8262 9719
1438 2593 4298 6458 8430 9801
1492 2643 4358 6501 8480 9814
1547 2650 4415 6537 8639
1719 2769 4486 6547 8722

KUMARAN SERIES Dr No:24
1st Prize Rs.100000/- 922222
2nd Prize Rs.7000/- 56138
3rd Prize Rs.3500/-
02394 06625 14662 40185 41573
43156 46942 78121 86319 96079
4th Prize Rs.200/-
2106 2112 3337 4879 5979
6149 6417 6432 6857 7480
5th Prize Rs.100/-
1589 1891 2441 2581 3485
4819 5683 8060 8338 9072
6th Prize Rs.50/-
0098 2770 4171 5720 6864 8208
1032 2780 4202 5768 6897 8315
1106 2786 4209 5778 6925 8463
1196 2798 4492 5780 6934 8534
1228 2853 4560 6014 7022 8916
1409 2875 4780 6071 7115 8918
1504 2985 4890 6104 7241 8994
1531 3192 4936 6145 7273 9146
1594 3227 5058 6164 7423 9197
1772 3427 5095 6223 7650 9218
2010 3708 5214 6299 7713 9241
2031 3764 5310 6388 7862 9410
2065 3774 5325 6511 7899 9520
2195 3947 5532 6518 7966 9532
2406 4052 5610 6767 8057 9712
2675 4149 5647 6788 8085
2733 4155 5699 6838 8104

SWARNALAXMI SERIES Dr No:24
1st Prize Rs.100000/- 697681
2nd Prize Rs.7000/- 86792
3rd Prize Rs.3500/-
18570 29549 31413 42128 53333
53652 64280 75214 86407 97540
4th Prize Rs.200/-
0979 1794 3478 4135 4637
4849 5468 8175 8346 9448
5th Prize Rs.100/-
1784 2616 3196 3691 5220
7495 7842 9051 9118 9854
6th Prize Rs.50/-
0034 1985 3234 4591 6578 8532
0091 1989 3320 4622 6600 8713
0106 2081 3439 4656 6673 8909
0161 2082 3623 4966 6682 8915
0166 2117 3648 5156 6919 9005
0342 2133 3694 5352 6940 9020
0472 2145 3779 5402 7201 9052
0532 2162 3804 5458 7310 9102
0687 2220 3887 5521 7500 9143
0735 2479 3909 5577 7567 9185
0774 2484 3937 5625 7590 9252
0780 2899 3952 5792 7625 9524
0864 2930 3997 5987 7848 9699
0894 3035 4058 6094 8043 9812
1363 3087 4240 6218 8286 9863
1585 3089 4385 6219 8418
1914 3217 4526 6489 8520

NALLANERAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 163349
2nd Prize Rs.7000/- 85892
3rd Prize Rs.3500/-
13855 51447 58410 60742 61632
66132 70381 75428 93629 98336
4th Prize Rs.200/-
0439 0865 2157 2402 2419
7040 7595 7809 8440 9597
5th Prize Rs.100/-
0599 3941 4984 7481 7803
8218 8747 8985 9274 9374
6th Prize Rs.50/-
0062 1250 2764 3726 5805 6771
0116 1418 2769 3907 6073 6878
0354 1425 2844 4053 6129 6972
0578 1476 2848 4271 6238 7044
0660 1554 2894 4327 6263 7140
0700 1617 2896 4377 6274 7258
0783 1636 2906 4461 6292 7494
0796 1691 3069 4476 6330 8174
0803 1703 3071 4569 6363 8310
0818 1853 3093 4588 6400 8377
0838 2349 3102 4646 6530 8522
0848 2399 3151 5164 6574 9368
1194 2460 3214 5489 6581 9428
1204 2493 3560 5661 6601 9843
1211 2528 3625 5677 6671 9943
1213 2577 3656 5745 6698
1215 2582 3657 5762 6739

VISHNU SERIES Dr No:24
1st Prize Rs.100000/- 536523
2nd Prize Rs.7000/- 62533
3rd Prize Rs.3500/-
12610 28453 43936 54122 56418
70522 72774 88453 90560 91825
4th Prize Rs.200/-
3060 3742 4374 4526 4625
5709 6278 6755 8188 9345
5th Prize Rs.100/-
1506 2816 2875 3124 4008
4235 6573 6667 7397 9286
6th Prize Rs.50/-
0152 2154 3328 4822 7234 8801
0271 2263 3484 4936 7242 8875
0326 2266 3750 5034 7370 9043
0345 2279 3765 5069 7417 9079
0389 2281 3888 5110 7426 9324
0523 2311 3966 5208 7431 9392
0680 2317 4023 5752 7501 9442
0861 2381 4072 5759 7521 9489
0862 2382 4094 5901 7529 9593
0998 2703 4372 6081 7860 9714
1349 2853 4460 6193 7863 9720
1519 2964 4468 6631 7992 9764
1633 3030 4609 6686 8003 9911
1647 3039 4695 6719 8177 9933
1682 3097 4698 6784 8320 9946
1700 3138 4799 7092 8467
2140 3238 4820 7222 8729


LION SERIES Dr No:24
1st Prize Rs.100000/- 139962
2nd Prize Rs.7000/- 96913
3rd Prize Rs.3500/-
17565 17910 28843 39170 41635
52444 63195 63852 74637 85547
4th Prize Rs.200/-
1439 2243 2401 3803 4440
4528 4965 5896 9239 9349
5th Prize Rs.100/-
1564 2408 4796 5170 6392
8381 8464 8792 8839 9438
6th Prize Rs.50/-
0146 2410 3705 5602 7586 8534
0153 2476 3737 5612 7736 8585
0308 2489 3822 6007 7750 8725
0524 2493 4012 6024 7789 8795
0610 2538 4163 6046 7856 9016
0625 2616 4290 6233 7879 9024
0679 2626 4496 6384 7885 9041
1262 2702 4524 6576 7940 9104
1379 2768 4565 6769 8113 9355
1552 2859 4750 7048 8131 9409
1721 2881 4932 7071 8168 9460
1746 2989 5013 7107 8182 9493
1790 2990 5105 7152 8399 9744
1940 3020 5144 7299 8452 9760
1952 3194 5280 7362 8479 9799
2201 3400 5300 7417 8499
2323 3487 5522 7468 8511



శుక్రవారం స్వర్ణాంధ్ర విజన్ 2047 -10 సూత్రాలు డాక్యుమెంట్‌పై సంతకం చేస్తున్న చంద్రబాబు

# పుష్ప అరెస్టు.. బెయిలు

>> సంబంధించి నమోదైన కేసులో అరెస్టు చేస్తున్నట్లు చెప్పి, ఇందుకు సహకరించాలని కోరారు. దీని తరువాత దస్తులు మార్చుకుని వస్తానని అల్లు అర్జున్ బెడ్ రూంకు వెళ్లగా పోలీసులు ఆయన వెంట వెళ్లడంతో ఇదేంటి మీరు ఇంట్లోకి వస్తున్నారని అర్జున్ అసహనం వ్యక్తం చేశారు. దీని తరువాత అల్లు అర్జున్‌ను మధ్యాహ్నం రెండు గంటల సమయంలో చిక్కడపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించి అరెస్టు ప్రక్రియను చేబట్టారు. అనంతరం 2.50 గంటల సమయంలో అల్లు అర్జున్‌ను వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి అక్కడ వైద్యుల చేత పరీక్షలు నిర్వహించి ఆ తరువాత నేరుగా మధ్యాహ్నం 3.20 గంటల సమయంలో నాంపల్లి కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా పలుచోట్ల అల్లు అర్జున్‌ను చూసేందుకు ప్రజలు భారీగా తరలిరావడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా నాంపల్లి కోర్టులో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై రెండు గంటలకు పైగా వాడిగా వాదనలు జరిగాయి. అల్లు అర్జున్‌పై నమోదు చేసిన 105, 118 (1) సెక్షన్లు అన్యాయమని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు. సంధ్య థియేటర్‌లో ప్రీమియర్ షో గురించి పోలీసులకు ముందుగానే సమాచారం ఇచ్చామని, ఇందుకు వారు సరేనని సమాచారం ఇచ్చారని అల్లు అర్జున్ తరపు న్యాయవాది తెలిపారు. అయితే దీనిని ప్రభుత్వ తరపు న్యాయవాది ఖండించారు. ప్రీమియర్ షోకు అనుమతి ఇచ్చినప్పటికీ అల్లు అర్జున్ సహా ప్రముఖులు వస్తున్న విషయమై సమాచారం ఇస్తే వారెవరూ రావద్దని పోలీసులు నిర్వాహకులను పోలీసులు ముందుగానే చెప్పారని ఆయన తెలిపారు. పోలీసుల సూచనలను నిర్వాహకులు పెడచెవిన పెట్టి ప్రీమియర్ షోకు అల్లు అర్జున్ సహా మరి కొందరు వచ్చారని ప్రభుత్వ తరపు న్యాయవాది తెలిపారు. ప్రీమియర్ షోకు అల్లు అర్జున్ రావడం వల్లే తొక్కిసలాట జరిగిందని, ఇందుకు నిర్వాహకులతో పాటు అల్లు అర్జున్ కూడా కారణమని పోలీసుల విచారణలో తేలిందని ఆయన వాదించారు. ఈ కేసులో ఇప్పటికే ఏడుగురు అరెస్టయ్యారని ఆయన తెలిపారు. ఇరువర్గాల వాదన లు వాడి వేడిగా రెండు గంటల పాటు సాగాయి. ఓవైపు అల్లు అర్జున్ క్వాష్ పిటిషన్‌తో పాటు బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో వాదనలు జరుగుతుండగానే నాంపల్లి కోర్టు అల్లు అర్జున్‌కు రెండు వారాల రిమాండు విధించింది. దీని తరువాత అల్లు అర్జున్‌ను పోలీసులు భారీ బందోబస్తు మధ్య చంచల్‌గూడ జైలుకు తరలించారు. సాయంత్రం ఐదు గంటల తరువాత అల్లు అర్జున్ చంచల్‌గూడ జైలులోపలికి వెళ్లిన తరువాత ఆయనకు నాలుగు వారాల మధ్యంతర బెయిల్‌ను హైకోర్టు మంజూరు చేసింది. ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అల్లు అర్జున్‌పై నమోదు చేసిన 105 118 (1) సెక్షన్లు ఎంతవరకు సబబని హైకోర్టు పోలీసులను ప్రశ్నించింది. ఈ సెక్షన్లు అల్లు అర్జున్‌కు వర్తించవని హైకోర్టు పేర్కొంది. అల్లు అర్జున్ సినిమా హీరో అయినప్పటికీ ఆయనకు కూడా జీవించే హక్కు వుందని, సంధ్య థియేటర్‌లో జరిగిన ఘటనలో ఆయన పాత్ర వుందని ఎలా అంటారు...? అని హైకోర్టు ప్రశ్నించింది. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా జరిగిన పలు ఘటనలకు సంబంధించిన కేసుల వివరాలను హైకోర్టు ఉదహరించింది. ఈ కేసులో ఆయన పోలీసుల విచారణకు సహకరించలేదా..? ఇంకేమైనా కారణాలు వున్నాయా.... అని హైకోర్టు ప్రశ్నిం చింది. ఈ కేసులో ఇదే సెక్షన్లపై అరెస్టయిన మిగతా ముగురిని కూడా విడుదల చేయాలని ఆదేశించింది. ఈ కేసులో మరణించి రేణుక విషయంలో అల్లు అర్జున్ సా నుభూతి వ్యక్తం చేశారని, అటువంటి సమయంలో మొత్తం కేసును అల్లు అర్జున్‌పై మోపడం సరైంది కాదని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఇదే సమయంలో ప్రభుత్వ త రపు న్యాయవాది తన వాదనలను వినిపించగా హైకోర్టు వాటిని పట్టించుకోలేదు. అల్లు అర్జున్‌కు నాలుగు వారాల మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. 50 వేల రూపాయల వ్యక్తిగత పూ చీకత్తుతో విడుదల చేయాలని చంచల్‌గూడ జైలు అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో రెగ్యులర్ బెయిల్ కోసం అల్లు అర్జున్ నా ంపల్లి కోర్టును ఆశ్రయించాలని హైకోర్టు పేర్కొంది. హైకోర్టు మధ్యంతర బెయిల్‌కు సంబంధించిన ఉత్తర్వులు అందిన వెంటనే అల్లు అర్జున్‌ను విడుదల



పోలీసులతో వెళ్లే ముందు భార్యను చుంబిస్తున్న అర్జున్

చేసేందుకు వీ లుగా చంచల్‌గూడ జైలు అధికారులు ఆయనను జైలు సూపరింటెండెంట్ కార్యాలయంలోనే కూర్చునేందుకు అవకాశం కల్పించారు. ఇదే సమయంలో అల్లు అర్జున్ జైలు నుంచి విడుదల అయితే ఇంటికి తీసుకువెళ్లేందుకు కుటుంబ సభ్యులు, ఫ్యాన్స్ బయట వేచిచూడసాగారు. అయితే రాత్రి పదిన్నర గంటల సమయంలో మధ్యంతర బెయిల్ ఉత్తర్వుల కాపీ జైలు అధికారులకు అందడంతో ఆలస్యం అయిన కారణంగా అల్లు అర్జున్‌ను జైలు అధికారులు విడుదల చేయలేదు. శనివారం ఉదయం ఆయన ను విడుదల చేయనున్నట్లు జైలు అధికారులు తెలిపారు. అనంతరం అల్లు అర్జున్ కోసం జైల్లో మంజీరా క్లాస్ 1 స్పెషల్ బ్యారక్‌లో ప్రత్యేకమైన గదిని సిద్ధం చేసి అందులో వస తి కల్పించారు. ఇదే సమయంలో ఆయనకు అండర్ ట్రయల్ ప్రిసినర్ నంబర్‌ను కే టాయించారు. రాత్రి బాగా ఆలస్యం కావడంతో జైలు అధికారులు అల్లు అర్జున్‌కు మొదట టీ, స్నాక్స్ అందించారు. రాత్రి భోజనంలో చపాతి, పప్పు అందించారని సమాచారం. మరోవైపు అల్లు అర్జున్ తండ్రి ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ రాత్రి 10 గంటల వరకు చంచల్‌గూడ జైలు బయట ఎదురుచూసి చివరకు క్యాబ్ బుక్ చేసుకుని ఇంటికి వెళ్లిపోయారు. ఆయనతో పాటు జైలు బయట వున్న మరికొందరు సినీ ప్రముఖులు కూడా 11 గంటల సమయంలో వెనుదిరిగారు.

# మరో అల్పపీడనం

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా శనివారం నాటికి ఉపరితల ఆవర్తనం విస్తరించే అవకాశం ఉందని బారత వాతావరణ విభాగం తెలియచేసింది. డిసెంబరు 15 నాటికి ఇది అల్పపీడనంగా మారే సూచనలు ఉన్నట్లు ఐఎండీ అంచనా వేస్తోంది. ఆ తదుపరి 48 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశం ఉందాని స్పష్టం చేసింది. దీని ప్రభావంతో సోమవారం ప్రకాశం, నెల్లూరు,రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లు తెలియచేసింది. మంగళవారం కోస్తా, రాయలసీమలో విస్తారంగా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

## వారం - వర్జ్యం

తేది : 14-12-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
చతుర్దశి సా. 4.59
రోహిణి రా. 3.54
వర్జ్యం : రా. 8.32-10.00
దు.ఉ. 6.37-8.09
శుభసమయం : ఉ. 8.05-8.40
సా. 5.40-6.15
రాహుకాలం - ఉ. 9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** సోదరుల నుండి ఆస్తి, ధన వస్తులాభాలు పొందుతారు. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**వృషభం :** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**మిథునం:** పారిశ్రామిక రంగాల వారికి సన్మానయోగం ఉంటుంది. షేర్లు, క్రయ విక్రయాలలో లాభాలు.

**కర్కాటకం :** గృహసంబంధమైన విషయాలు అనుకూలంగా, ప్రోత్సాహకరంగా ఉంటాయి.

**సింహం:** కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ఎంతగానో ఉప కరిస్తాయి. దీర్ఘాలోచనలు చేస్తారు.

**కన్య:** ప్రజా సంబంధాలను విస్తృత పరచుకోవడానికి అధిక ప్రాధాన్యత నిస్తారు. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల :** సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి, చిన్న తరహా పరిశ్రమల వారికి అనుకూలంగా ఉంటుంది.

**వృశ్చికం:** వివాదాస్పద అంశాలను సామరస్యంగా పరిష్కరించు కోగలుగుతారు. ధన లాభం పొందుతారు.

**ధనుస్సు:** కీలక విషయాలలో జీవిత భాగస్వామి సలహాలను పాటిస్తారు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**మకరం:** స్త్రీ సంతానపట్ల విశేష ప్రేమాభిమానాలు కనబరుస్తారు. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** వ్యవహారాలలో పురోగతిని సాధిస్తారు. పాత మిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు.

**మీనం:** చిరకాల కోరిక నెరవేరుతుంది. కార్యాలయంలో మీ శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్ల గ్రామపంచాయతీకి రాష్ట్రపతి అవార్డు

**విజయవాడ డిసెంబర్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లాలోని చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామ పంచాయతీకి రాష్ట్రపతి అవార్డు లభించింది. ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతలు మీదుగా ఉత్తమ పంచాయతీ అవార్డును అందుకుని ఇండిగో విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు గ్రామపెద్దలు. నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామ సర్పంచ్ కుసుమ రాజు వీరమ్మ, ఉప సర్పంచ్ నల్లాని రవి, పంచాయతీ కార్యదర్శి సాయిరాం ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. జాతీయ స్థాయిలో ముప్పాళ్ళ గ్రామాన్ని సామాజిక న్యాయం సోషల్ సెక్యూరిటీ పంచాయతీ విభాగంలో అవార్డుకు ఎంపిక చేశారు. అలాగే అనకాపల్లి జిల్లా న్యాయంపూడి, అనకాపల్లి జిల్లా తగరం పూడి పంచాయతీలు కూడా జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డులను అందుకున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ కుసుమరాజు వీరమ్మ మాట్లాడుతూ గ్రామానికి రాష్ట్రపతి చేతుల మీదుగా వార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే మా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృదిండ చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ముప్పాళ్ళ గ్రామపంచాయతీని ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ నెల 11 తారీకునే కోటి రూపాయలు పంచాయతీ అకౌంట్‌లో జమయ్యాయి. ఈ నగదుతో గ్రామ పంచాయతీకి అవసరమైన వసతులు సమకూర్చి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని సర్పంచ్ కుసుమరాజు వీరమ్మ అన్నారు.

## కానిస్టేబుల్ అభ్యర్థులకు ప్రభుత్వం శుభవార్త

### 30 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు ఫిజికల్ టెస్టులు

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** కానిస్టేబుల్ అభ్యర్థులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గత ప్రభుత్వంలో నిలిచిన పోలీసు కానిస్టేబుల్ భర్తీ ప్రక్రియ చేపడుతున్నట్లు పోలీసు రిక్రూట్ మెంట్ చైర్మన్ రవి ప్రకాశ్ తెలిపారు. గతంలో కానిస్టేబుల్ రాత పరీక్షలో 95,208 మంది అభ్యర్థులు అర్హత పొందారు. అయితే, వీరంతా ఫిజికల్ టెస్టుల కోసం ఎదురు చూస్తున్నారు. తాజాగా ఏపీ ప్రభుత్వం నిర్ణయంతో వారంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాత పరీక్షలో అర్హత పొందిన వారికి ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు ఫిజికల్ టెస్టులు నిర్వహించనున్నట్లు రవి ప్రకాశ్ పేర్కొన్నారు. అర్హత పొందిన అభ్యర్థుల్లో ఫిజికల్ టెస్టు కు హాజరయ్యే వారు ఈనెల 18వ తేదీ మధ్యాహ్నం 3గంటల నుంచి 29వ తేదీ మధ్యాహ్నం 3గంటల వరకు సంబంధిత వెబ్ సైట్ నుంచి కాల్ లెటర్లు డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. 2022లో వైసీపీ ప్రభుత్వం హయాంలో కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయింది. 2023 జనవరి 22న ప్రాథమిక పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షకు 4,59,182 మంది హాజరయ్యారు. వీరిలో 95,208 మంది అర్హత సాధించారు. వీరిలో 77,876 మంది పురుషులు కాగా.. 17,322 మంది మహిళలు ఉన్నారు. వీరందరికీ వెంటనే రెండో దశలో దేహదారుఢ్య, శారీరక సామర్థ్య (పీఎంటీ, పీఈటీ) పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. కానీ, గతేడాది మార్చి 13 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తామని మొదట షెడ్యూల్ విడుదల చేసి హాల్ టికెట్లు జారీ చేశారు.

## రాష్ట్రంలో రక్తహీనతను నియంత్రించడానికి పూర్తి స్థాయిలో చర్యలు

### - మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రక్తహీనతను నియంత్రించడానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకున్నట్లు ఏపీ వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆయన కార్యాలయం నుంచి మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో భారతదేశంలో 52.2 మంది గర్భిణీ స్త్రీలు రక్త హీనతతో బాధపడుతున్నారన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఈశాతం 33.4కు తగ్గింది. కేరళలో ఈ శాతం 31.4 గా ఉందన్నారు. క్షయ వ్యాధిని నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. భారతదేశంలో ప్రతి లక్ష జనాభాకు 210 మంది క్షయతో బాధపడు తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ రేటు 174కి తగ్గింది. కేరళలో ఈ రేటు 68కి తగ్గిందన్నారు...క్యాన్సర్ విషయంలోను పలు నివారణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏటా 70,000 కంటే ఎక్కువ కొత్త క్యాన్సర్ కేసులు నమోదవు తున్నాయి. 40,000 మంది మరణిస్తున్నారు. నివారణ చర్యలు ముమ్మరం చేసామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యాధుల నివారణ కోసం రూ. 45 000 విలువ చేసే టెనెక్టెప్లాస్ వంటి ప్రాణ రక్షకాలను ఉచితంగా అందుబాటులో వుంచడం వంటి నివారణ చర్యలపై దృష్టి సారిస్తోంది. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులను అభియాన్‌కు అనుసంధానించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది .డిజిటల్ ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసు కుంటున్నామన్నారు.

# ఆత్మస్థైర్యం.. విజయానికి చిహ్నం



## స్వర్ణాంధ్ర 2047 ఆవిష్కరణలో నున్న హైస్కూల్ విద్యార్థులతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మాటామంతి

**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** "ఏమ్మా బాగున్నారా.. ఏం చదువుతున్నారు.. ఎక్కడ నుంచి వచ్చారు.". అంటూ విజయవాడ రూరల్ మండలం నున్నలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ముచ్చటించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో స్వర్ణాంధ్ర2047 విజన్ డాక్యుమెంట్ విడుదల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్టేడియం ఆవరణలో ప్రత్యేకంగా పది సూత్రాలు ఒక విజన్ పేరుతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తదితరులు సందర్శించారు. విజన్ డాక్యుమెంట్ విడుదలకు ముందు స్టాళ్లను సందర్శించిన వారు అక్కడ పది సూత్రాలు ఒక విజన్ స్టాల్‌లో నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి స్టాళ్లలో నున్న హైస్కూల్ పదో తరగతి విద్యార్థినులు గాజుల సంధ్య, పానకాల భవ్యశ్రీతోపాటు పటమట జీడీఈటీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని జ్ఞానప్రసూనతో కొద్దిసేపు వారు మాట్లాడారు. ఎక్కడ నుంచి వచ్చారు, ఏం చదువుతున్నారని ప్రశ్నించగా, తాము నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నట్లు సంధ్య, భవ్యశ్రీ తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 17వ తేదీ నుంచి జరగనున్న పరీక్షలపై చంద్రబాబు వారిని ఆరా తీశారు. పరీక్షలకు బాగా ప్రిపేర్ అవుతున్నామని, పాఠశాలలో ఉపాధ్యాయులు తమకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారని వివరించారు. అందుకు ప్రతిగా ముఖ్యమంత్రి చంద్రబాబు పరీక్షలంటే భయం వేయడం లేదా అని ప్రశ్నించగా, ఏమాత్రం భయంలేదని విద్యార్థినులు సమాధానం ఇవ్వడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి పరీక్షల గురించి అక్కడే ఉన్న విద్యాశాఖ ఉన్నతాధికారులను కూడా చంద్రబాబు ఆరా తీశారు. అనంతరం ఆ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పి చంద్రబాబు, పవన్ కల్యాణ్ విజన్ డాక్యుమెంట్ విడుదల కార్యక్రమానికి వెళ్లారు. ఇదిలావుండగా, తొలిసారిగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ప్రత్యక్షంగా చూడటంపై నున్న హైస్కూల్ విద్యార్థినులు సంధ్య, భవ్యశ్రీ ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల నున్న జిల్లాపరిషత్ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విద్యార్థుల ప్రతిభను గుర్తించి కార్యక్రమంలో భాగస్వాములను చేశారు. ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సహకారం వల్లే తాము గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించిన విజన్ డాక్యుమెంట్ 2047 కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధిపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించడం భవిష్యత్‌లో తమకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు., ఫిజికల్ సైన్స్ అధ్యాపకులు భవ్యశ్రీ వెంట పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ సూరపనేని రవి ప్రసాద్, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు పి.నాగేశ్వర రావు, సుబ్బారావు ఉన్నారు.

## తిరుమలలో నిండుగా జలాశయాలు

### - గోగర్భం, పాపవినాశనం డ్యామ్ గేట్లు ఎత్తివేత

**తిరుమల, డిసెంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి :** శేషాచలంకొండల నడుమ వెలసిన సప్తగిరులపై నెలవైన ప్రధాన జలాశయాలకు జలకళ సంతరించుకుంది. వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు గోగర్భం, పాపవినాశనమ్, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార జలాశయాలు పూర్తిగా నీటితో నిండిపోయాయి. అన్నీ జలాశయాలు పొంగి పొర్లుతున్నాయి. ఇప్పటికే నీటిసామర్థ్యం పూర్తిగా నిండిపోయి ప్రవహిస్తుండటంతో అత్యవసరంగా గురువారం ఉదయం గోగర్భం,పాపవినాశనమ్ డ్యామ్ గేట్లు తెరిచారు. కొన్ని లక్షలగ్యాలన్లు నీటిని దిగువప్రాంతాలకు విడుదల చేశారు. ఇప్పటికే గత వారంక్రిందట ఫెంగల్ తుఫాన్‌తో కురిసిన భారీ వర్షాలకు



పూర్తిస్థాయిలో జలాశయాలకు నీరు చేరగా మళ్ళీ మూడురోజులు కురిసిన కుండపోత వానలకు అన్నీ డ్యామ్‌లు పొంగి పొర్లుతున్నాయి. ఇప్పటికే ఉన్న నీరు 365రోజులకు సరిపడేలా చేరింది. తిరుమలలోని ఐదు జలాశయాలైన గోగర్భమ్‌డ్యామ్ 2,894 అడుగులు కాగా నీటి నిల్వసామర్థ్యం 2,833లక్షల గ్యాలన్లు నీరు. ప్రస్తుతం పూర్తిస్థాయిలో నీరునిల్వఉంది. పొంగిపోర్లుతున్నాయి. పాపవినాశనమ్ డ్యామ్ పూర్తిస్థాయి 697మీటర్లు కాగా నీటినిల్వసామర్థ్యం 5,20లక్షల గ్యాలన్లు. శుక్రవారం సాయంత్రానికి నిండిపోయి పొంగిపొర్లుతోంది. ఆకాశగంగ డ్యామ్ పూర్తిస్థాయి 865మీటర్లు కాగా నీటినిల్వసామర్థ్యం 685లక్షల గ్యాలన్లు, కుమారధార ప్రాజెక్టు 898.15మీటర్లు పూర్తిస్థాయి లోతుకాగా నీటినిల్వసామర్థ్యం 4,258.98లక్షల గ్యాలన్లు ఇదీ కూడా పూర్తిగా నిండి పొంగిపోర్లుతోంది. పసుపుధార ప్రాజెక్టు 898.15మీటర్లు కాగా నీటినిల్వసామర్థ్యం 1,287.51లక్షల గ్యాలన్లు. శుక్రవారం సాయంత్రానికి 1,267.48లక్షల గ్యాలన్లు నీరు నిల్వఉంది.

## అవగాహనతో పరిశ్రమల్లో భద్రత

### -సిఐఐ సమావేశంలో పారిశ్రామికవేత్తలు

**తిరుపతి, డిసెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** పరిశుభ్రమైన వాతావరణంలో కొన్ని మెళకువలు పాటిస్తూ పరిశ్రమల్లో పనిచేస్తే భద్రత ఉంటుందని సిఐఐ ప్రతినిధులు తెలిపారు. ముఖ్యంగా రసాయనాల తయారీ, రసాయనాలతో కూడిన ఉత్పత్తులు తయారుచేసే ఫ్యాక్టరీల్లో ఉద్యోగులు, సిబ్బంది జాగ్రత్తలతో పనిచేసుకోవాలని సూచించారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సిఐఐ) ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కార్మికుల భద్రత, పనిచేసే విధానంపై మెళకువలను తిరుపతిలో రెండవవిడత అవగాహన సమావేశం నిర్వహించారు. శుక్రవారం తిరుపతిలో జరిగిన ఈ సమావేశంలో పుష్పిత్‌స్టీల్స్ లిమిటెడ్ అధ్యక్షుడు (ఆపరేషన్స్)హరీష్‌చంద్ర పట్నాయక్, చెన్నైకి చెందిన ఫ్లావర్ ప్రాగ్రన్స్ కార్పొరేట్ సంస్థ ఇహెచ్‌ఎస్ మేనేజర్ ఎం.ఓంకార్ విద్యుత్ పరికరాల వినియోగం సమయంలో, అగర బత్తీలు, సువాసనలు ఫర్‌ఫ్యూమ్స్ తయారీ ఫ్యాక్టరీల్లో కార్మికులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## కృష్ణా జిల్లాలో ఆరోగ్య సంస్థలు, నేషనల్ హెల్త్ మిషన్ కింద ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానం

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లాలోని వైద్య, ఆరోగ కార్యాలయంలో జిల్లా ఆరోగ్య సంస్థలు, నేషనల్ హెల్త్ మిషన్ కింద ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. దరఖాస్తు చేసేందుకు జిల్లా ఆరోగ్య సంస్థ పోస్టులకు డిసెంబర్ 16న, ఎన్‌హెచ్‌ఎం పోస్టులకు డిసెంబర్ 17న ఆఖరు తేదీగా నిర్ణయించారు. జిల్లా వైద్య, ఆరోగ, కుటుంబ సంక్షేమ కార్యాలయంలో ఖాళీగా ఉన్న 27 ఉద్యోగాలకు.. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ పోస్టులను కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేస్తున్నారు. మొత్తం 27 పోస్టులను భర్తీ చేస్తున్నారు. జిల్లా ఆరోగ్య సంస్థల్లో 18 పోస్టులు, ఎన్‌హెచ్‌ఎం 9 పోస్టులు భర్తీ చేస్తున్నారు. జిల్లా ఆరోగ్య సంస్థల్లోని 18 పోస్టుల్లో ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్॥ 4 పోస్టులు (కాంట్రాక్ట్), మహిళా నర్సింగ్ ఆర్డర్లీ 8 పోస్టులు (ఔట్ సోర్సింగ్), శానిటరీ అటెండెంట్ కమ్ వాచ్‌మెన్ 6 పోస్టులు (ఔట్ సోర్సింగ్) భర్తీ చేస్తున్నారు. ఎన్‌హెచ్‌ఎం కింద ఫిజిషియన్ అండ్ మెడికల్ ఆఫీసర్ 1 పోస్టు (ఫిజిషియన్ లేకపోతే మెడికల్ ఆఫీసర్‌ను భర్తీ చేస్తారు), స్టాఫ్ నర్స్ 5 పోస్టులు, డీఈఐసీ మేనేజర్ 2 పోస్టులు, ఆడియోలజీస్టు అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పెథాలజిస్టు 1 పోస్టును భర్తీ చేస్తున్నారు. ఈ పోస్టులన్నీ కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేస్తారు. జిల్లా ఆరోగ్య సంస్థల్లో పోస్టులకు ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్॥ రూ.32,670, మహిళా నర్సింగ్ ఆర్డర్లీ రూ.15,000, శానిటరీ అటెండెంట్ కమ్ వాచ్‌మెన్ రూ.15,000 ఉంటుంది.

ఎన్‌హెచ్‌ఎం పోస్టులకు ఫిజిషియన్ అండ్ మెడికల్ ఆఫీసర్ రూ.1,10,000 (ఫిజిషియన్), రూ.61,960 (మెడికల్ ఆఫీసర్), స్టాఫ్ నర్స్ రూ.27,675, డీఈఐసీ మేనేజర్ 36,465, ఆడియోలజీస్టు అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పెథాలజిస్టు రూ.30,000 ఉంటుంది.

## ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైఎస్సార్సీ నిరసన

### అనంతపురం, పుట్టపర్తిలో భారీగా తరలివచ్చిన వైసిపి శ్రేణులు



**అనంతపురం, డిసెంబర్ 13, (ప్రభాతవార్త బ్యూరో)** రైతు సమస్యలపై వైసిపి రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నిరసన కార్యక్రమాల పిలుపుమేరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అనంతపురం, పుట్టపర్తిలో గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. భారీ ఎత్తున వైసీపీ శ్రేణులు తరలివచ్చారు. పలు నియోజకవర్గాల నుంచి వైసిపి నాయకులు, క్రియాశీల కార్యకర్తలు, రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చారు. కార్యకర్తల్లో ఉత్సాహం చూసి నియోజకవర్గ నేతలు తబ్బిబ్బి అయిపోయారు. ధర్మవరం వైసీపీ సమన్వయకర్త కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, లాంటి ఒకరు ఇద్దరు మినహా రెండు జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు హాజరు కావడం విశేషం. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. పెట్టుబడి సాయం అందించాలి. రైతు భరోసా కేంద్రాల ద్వారానే రైతులు పంటను కొనాలి తదితర డిమాండ్లతో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఆ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాతలకు అండగా వైఎస్ఆర్‌సీపీ నినాదంతో శుక్రవారం అనంతపురం నగరంలో భారీ నిర్వహించారు. ముందుగా జెడ్పీ ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అక్కడి నుంచి ర్యాలీ ప్రారంభించి సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ రోడ్డు, సంగమేష్ సర్కిల్ మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగించారు. జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, నియోజకవర్గాల సమన్వయకర్తలు విశ్వేశ్వరరెడ్డి, తలారి రంగయ్య, మెట్టు గోవిందరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వీరాంజనేయులు, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, మేయర్ వసీం, గుంతకల్లు మున్సిపల్ ఛైర్మన్ నైబుతిరెడ్డి, ఇతర వైసీపీ నేతలు ఉమామహేశ్వర్ నాయుడు, చాకలి రంగన్న, వెన్నపూస రవీంద్రారెడ్డి, వీరాంజనేయులు, నార్పల సత్యనారాయణ రెడ్డి, కోవటం విజయభాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డిపల్లి పుల్లారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా వచ్చారు. కలెక్టరేట్ వద్ద నేతలు ప్రసంగించాక జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో శుక్రవారం వైసీపీ జిల్లా అధ్యక్షురాలు , మాజీమంత్రి ఉషశ్రీ చరన్ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై నిర్వహించిన ర్యాలీ లో వైసీపీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు. వరిగడ్డి, కంది చెట్లు, మిరప చెట్లు తదితర వాటిని చేతుల్లో పట్టుకొని గిట్టుబాటు ధర కలిగించాలని ఉషశ్రీ , తదితర నేతలు నినదించడం విశేషం. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో రైతుల కోసం వరినాట్లను చేటపట్టి కాడెద్దులపై కలెక్టరేట్ కు వైసీపీ నేతలు వెళ్లారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు కే.వి.ఉషాశ్రీచరణ్ , రాప్తాడు నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ,పుట్టపర్తి నియోజకవర్గం సమన్వయకర్త దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, హిందూపురం నియోజకవర్గం సమన్వ యకర్త దీపిక ,కదిరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రాభాస్కర్ రెడ్డి ,రాష్ట్ర మాజీ వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ వాల్మీకి సంఘం అధ్యక్షులు పొగాకు రామచంద్ర రాష్ట్ర దినిది సభ్యులు పూల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## రేపు కొండపై కార్తీకదీపం

### - పౌర్ణమి గరుడసేవ రద్దు



**తిరుమల,డిసెంబర్ 13ప్రభాత వార్తప్రతినిధి:** పవిత్రమైన పౌర్ణమి ఘడియల్లో కలియుగ వైకుంఠ వాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 15వతేదీ (రేపు)ఆదివారం సాయంత్రం కార్తీకదీపోత్సవాలు వెలిగిస్తారు. ప్రతి ఏటా కార్తీకదీపాలను శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా వేడుకగా జరిపిస్తారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయంలో నేతిదీపాల వత్తులతో ఆలయ అర్చకులు,అధికారులు శాస్త్రోక్తంగా ఛత్రచామర ,మంగళ వాయిద్యాల నడుమ ఈ నేతిదీపాలు వెలిగిస్తారు. తొలుత ఆలయంలోపల సన్నిధి నుండి బంగారువాకిలిలోపల కులశేఖరపడి, రాములవారిమేడ, ద్వారపాలకులు, బంగారువాకిలి, వెండివాకిలి, యోగనరసింహస్వామి ఆలయం, వరదరాజస్వామి సన్నిధి, ధ్వజస్తంభం, మహద్వారం, రంగనాయకుల మండపం, అఖిలాండం, బేడి ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి పరిసరాల్లో నేతి దీపాలు వెలిగిస్తారు. అనంతరం ఆలయంలోపల స్వామివారికి విశేష పూజలు, హారతి ఇస్తారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం సహస్రదీపాలంకార సేవ రద్దయ్యింది. గరుడసేవ కూడా రద్దుచేశారు.

## మొదటిఘాట్‌లో అక్కగార్లకు కార్తీకపూజలు



**తిరుమల,డిసెంబర్ 13ప్రభాత వార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమల కొండపై నుండి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో అవ్వాచారికోన ప్రాంతం లో కొలువైన అక్కగార్లకు శుక్రవారం ఉదయం కార్తీకమాస పూజలు నిర్వహించారు. కనుమరహదారిలో రోడ్డుకు ఆనుకునే ఉన్న ఏడుగురు అక్కగార్లకు టిటిడి రవాణా విభాగం ఆధ్వర్యంలో ప్రతి ఏటా కార్తీకమాస సారే సమర్పించడంత, విశేష అభిషేకాలు, పూజలు చేసి అలంకరించడం ఆనవాయితీ. టిటిడి రవాణా విభాగం డ్రైవర్లు, స్థానికులు కలసి ఈ పూజలు అక్కగార్లకు ఘనంగా జరిపిస్తారు. కనుమరోడ్డులో భక్తులు సురక్షితంగా ప్రయాణాలు సాగించాలని, భక్తులను కాపాడాలని వేడుకుంటారు. అక్కగార్లు అనుగ్రహం కలిగి భక్తులు ప్రశాంతంగా సాఫీగా ప్రయాణిస్తారు. ఈ వేడుకల్లో టిటిడి లా అధికారి వరప్రసాదరావు, డిప్యూటీ ఇఒలు రాజేంద్ర, ఆశాజ్యోతి,రవాణా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి సిఎం చంద్రబాబు అవిశ్రాంత కృషి : ఆర్థిక మంత్రి పయ్యావుల



**విజయవాడ డిసెంబర్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిఒక్కరి భవిష్యత్తు బాగుండాలనే లక్ష్యంతో ఎంతో మేధోమదనంతో స్వర్ణాంధ్ర డాక్యుమెంట్‌ను రూపొందించినట్లు ఏపీ ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. స్వర్ణాంధ్ర విజన్ -2047 డాక్యుమెంట్ రూపకల్పన వెనక సీఎం చంద్రబాబు అవిశ్రాంత కృషి ఉందన్నారు. దేశంలో విజన్ డాక్యుమెంట్‌కు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారని విజన్ 2020 ఫలాలు నేడు కళ్ల ముందు కనిపిస్తున్నాయన్నారు. పరిపాలన అంటే పారిశ్రామికవేత్తలను తరిమేసి ప్రజావేదికలు కూల్చటం కాదని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని హితవు పలికారు. విశ్వనగరంగా మారిన హైదరాబాద్ నాడు విజన్ 2020ఆలోచనల నుంచి పుట్టిందేనని పయ్యావుల గుర్తుచేశారు. అదేవిధంగా రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు సీఎం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు, ఏపీని మళ్లీ నంబర్‌వన్‌గా నిలబెట్టేందుకే ప్రయత్నాలు సాగుతున్నాయని చెప్పారు. ఐటీ , డ్రిప్ ఇరిగేషన్ గురించి 30 ఏళ్ల క్రితం చంద్రబాబు చేసిన ఆలోచనలు ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపాయని మంత్రి పయ్యావుల ఆనందం వ్యక్తం చేశారు. రేపటి ఎన్నికల గురించి ఆలోచించే రాజకీయ నాయకుడు కాదు, రేపటితరం గురించి ఆలోచించే రాజనీతిజ్ఞుడని చంద్రబాబు అని మంత్రి కొనియాడారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను పది సూత్రాలతో సీఎం ఆవిష్కరించారు. స్వర్ణాంధ్ర 2047 జాతికి, రాష్ట్ర ప్రజలకు అంకితం అంటూ ఉన్న విజన్ డాక్యుమెంట్‌పై సీఎం చంద్రబాబుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారాలోకేశ్ స్థానిక ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ , బోండా ఉమా, ఉన్నతాధికారులు సంతకాలు చేశారు.

## దొంగ నోట్ల వ్యవహారంలో ఆరుగురికి జైలుశిక్ష

### రూ.57.25 లక్షల నకిలీ నోట్లు తయారీలో దొరికిన ముద్దాయిలు

**మెళియాపుట్టి (శ్రీకాకుళం జిల్లా), డిసెంబర్ 13 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం మెళియాపుట్టిలో నకిలీ కరెన్సీ నోట్ల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం డీఎస్పీ డిఎస్ఆర్‌విఎస్ఎన్ మూర్తి శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పలాస మండలానికి చెందిన తమ్మిరెడ్డి రవి (36), కూసిరెడ్డి దుర్వాసులు (44), మెళియాపుట్టి మండలం సంతలక్ష్మీపురం గ్రామానికి చెందిన తమ్మిరెడ్డి ఢిల్లీరావు (39), దాసరి కుమారస్వామి (34), కరజాడ గ్రామానికి చెందిన దాసరి రవికుమార్ (28), వజ్రపుకొత్తూరు మండలానికి చెందిన దుమ్ము దామోదరరావు (28)లు ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్నట్లు తెలియజేశారు. గురువారం సాయంత్రం తమ్మిరెడ్డి రవి పట్టుపురం గ్రామ సమీపంలో నకిలీ నోట్లు వేరే వ్యక్తికి ఇవ్వడానికి సంచరిస్తున్న సమయంలో పోలీసులు అందుకున్న సమాచారం మేరకు మెళియాపుట్టి ఎస్సై రమేష్‌బాబు సిబ్బందితో కలిసి అతనిని అదుపులోకి తీసకుని నకిలీ నోట్లును స్వాధీనం చేసుకున్నారు. అతను ఇచ్చిన సమాచారం మేరకు మరికొంత మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అయితే వీరంతా ఓ వ్యక్తి దగ్గర 5లక్షల రూపాయలు నిజమైన కరెన్సీ నోట్లుకి బదులుగా 25 లక్షలు రూపాయలు నకిలీ కరెన్సీ ఇస్తామని ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో నోట్లు తయారీ చేశారు. తమ్మిరెడ్డి రవి, కుసిరెడ్డి దుర్వాసులు గతంలో కాయిన్ బిజినెస్, బ్లాక్ కరెన్సీ పేరుతో రాజమండ్రి, విజయనగరంలో పలువురిని మోసగించారు. ఇప్పుడు తమ్మిరెడ్డి ఢిల్లీరావు, దాసరి కుమారస్వామి, దాసరి రవికుమార్, దుమ్ము ధర్మారావులతో కలిసి ముఠాగా ఏర్పడి నకిలీ 500 రూపాయల నోట్లును పెద్ద ఎత్తున తయారు చేసి చలామణి చేద్దామని పథకం వేశారు. ఆ పథకంలో భాగంగా యూట్యూబ్ వీడియోస్ చూసి నకిలీ నోట్లును తయారు చేసే విధానం నేర్చుకుని నకిలీ నోట్లును పెద్దఎత్తున తయారు చేశారు. వీటిని పెద్ద మొత్తంలో చెలమణి చేయడానికి ప్రయత్నిస్తుండగా వారిని అరెస్ట్ చేయడం జరిగింది.

200 రూపాయల నకిలీ నోట్లును కూడా తయారు చేసి చెలామణిలోకి తేవాలని వీరు పథకం వేసుకున్నారు. జిలా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఉత్తర్వుల మేరకు టెక్కలి సబ్ డివిజనల్ డిఎస్పీ డిఎస్ఆర్‌విఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో సీఐ రామారావు, ఎస్సై పి.రమేష్‌బాబు,

సిబ్బంది వైకుంఠరావు, జగన్, బి.రమేష్, సఫయల్లా, బి.సూర్యనారాయణ, రమేష్‌లు ముద్దాయిలను పట్టుకోవడంలో క్రియాశీలకంగా వ్యవ హరించినందుకు గాను వారిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ప్రతి ఒక్కరికీ తనని గురించి బహుకొద్దిగా మాత్రమే తెలుస్తుంది. మనిషికి తనని తాను తెలుసుకోవడం చాలా కష్టమైన పని.

-సిసిరో

# 'జమిలి'కి మరో ముందడుగు

ఏమైతేనేం 'జమిలి' ఎన్నికల కోసం ఎన్డీఏ కూటమి సర్కారు ముందుకెళ్లేందుకు నిర్ణయించుకుంది. గత లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోలోనే బిజెపి 'జమిలి' ఎన్నికపై ప్రస్తావన తెచ్చింది. ఇప్పుడు సానుకూల పరిస్థితులొచ్చాక దూకుడు ప్రదర్శిస్తోంది. దేశంలో ఎన్నికల సమూల మార్పుల కోసం చేపట్టిన సంస్కరణలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అంశంపై నివేదికను సమర్పిస్తూ అన్న మాటలివి. ఐతే జమిలిని ఆమోదించే ప్రక్రియలో అసలు సిసలైన మరో అంకం ఇప్పుడు మొదలైంది. ఇటీవల కాలంలో ఓటమి చవిచూసిన రాజకీయ పార్టీల్లో చాలాపార్టీలు జమిలి ఎన్ని కలపై ఆశలు పెట్టుకున్నాయి. 'ఈసారి మేమే' అనే ధోరణి లో అంతర్గత సమావేశాల్లో బహిరంగంగానే చెప్పుకుం టున్నారు. 'జమిలి' ఎన్నికలు త్వరలోనే వచ్చే స్తాయన్న భావనలో వారున్నందున, అధికారం లేకుండా ఖాళీగా ఉన్నందున అలా అనుకోవడంసహజం. కాని ఇప్పుడు రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న ఏపార్టీ కూడా ఉన్న ట్టుండి మరో అగ్నిపరీక్షకు సిద్ధమవ్వాలని కోరుకోవడం లేదు. ఆ తంతంగంలో ఎన్ని ఆటంకాలు, మరెన్ని అవరోధాలు ఏర్పడతాయో అవన్నీ ఇప్పుడు చెప్పగలిగేవి కాదు. ఈ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు, బిల్లు ముసాయిదాను కేంద్ర కేబినెట్ ఆమోదించింది. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు వీలైన రాజ్యాంగ సవరణ బిల్లును శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు అన్ని అడ్డంకులు తొలిగాయి. ఎన్డీయే ప్రభుత్వం 'వన్ నేషన్-వన్ ఎలక్షన్' పార్లమెంటులో ప్రవేశపెట్టె ముందు జెపిసికి అప్పగించే సంప్రదాయాన్ని పాటించే అవకాశం కన్పడ్తోంది. ప్రస్తుతం పార్లమెంటులో ఎన్డీయేకు 545 స్థానాలుండగా 2/3 మెజారిటీ అంటే 364 సభ్యుల బలం. కానీ అంతలేవు అందుకే జెపిసి యోచన చేస్తున్నారు. ఇదంతా కాలయాపన ప్రక్రియల లాగానే కన్పిస్తోంది. 'జమిలి' బిల్లు తతంగంలో ఆరు రాజ్యాంగ సవరణలు తప్పని ప్రతి సవరణ ఆమోదించబడాలంటే మూడింట రెండువంతులు మెజారిటీ అవసరం. వాటి విషయంలో రాజకీయ పార్టీల ఆలోచనలు ఎటువైపు మొగ్గుతాయన్నది కాలగమనంలోనే తెలుస్తుంది. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలు ఎన్నికలు ఏక కాలంలో నిర్వహించాలంటే రాజ్యాంగంలోని 83,172 ఆర్టికల్స్‌ను సవరించాల్సి ఉంటుంది. ఆర్టికల్స్ 85, 174, 356 లలో కూలంకషంగా చర్చించాలంటే ప్రస్తుత చట్టసభల పదవీకాలాన్ని కుదించడం, వేరే విధంగా మార్పు చేయాలనుకోవడం వంటి అంశాలకు సంబంధించినవి. ఇన్నాళ్లూ రాజ్యసభలో బలం కోసమే ఎన్డీయే ప్రభుత్వ ఈ సవరణల జోలికి పోలేదు. ఇప్పుడు కూడా కొన్ని రాష్ట్రాలు ఈ బిల్లును ఆమోదించేందుకు ముందుకు రాకపోవచ్చు. నిన్నమొన్నటి జార్ఖండ్, మహారాష్ట్ర ఎన్నికల్లో చెరొకటి గెలుపొందాకనే 'జమిలి' కోసం ముంద డుగు వేసే ఆలోచన ఫలవంతమయ్యింది. దాదాపు ఈ అంశంపై లోతుగా అధ్యయనాలన్నీ పూర్తయినట్లే. తరచు ఎన్నికలు రావడం, ఆయా ప్రాంతాల అభివృద్ధి పనుల్లో కుంటుపడడం, ఆర్థికంగా ప్రభుత్వం మీద భారం పడడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతనే ఈ ఆలోచన చేసినట్లు బిజెపి ఏనాడో చెప్పింది. ఇక కోవింద కమిటీకి 47 రాజకీయ పార్టీలలో 32 రాజకీయ పార్టీలు మాత్రమే ఈ విధానాన్ని సమర్థించాయి. కాగా కొన్ని అంశాల్లో లోక్‌సభ, అసెంబ్లీ పదవీకాలం అయిదేళ్లు పూర్తిగా నిలబడలేనప్పుడు ఆయా ప్రభుత్వాలను రద్దు చేసినప్పుడు ఎలాంటి చర్యను తీసుకోవాలనే విషయంలో ఇంకా ఓ నిర్ధారణ లేదు. స్పష్టతకు రాలేదు. సభలో చర్చించినప్పుడే వాటిపై ఓ క్లారిటీ వస్తుంది. అన్ని న్యాయ సాంకేతిక అంశాలు ప్రభుత్వ సరళిలో యోచించినప్పటికీ, చర్చలో పాల్గొన్న సభ్యులు చెప్పిన సూచనలు ఎలా ఉంటాయో వేచి చూడాలి. ఏది ఏమైనా 'జమిలి' ఎన్నికల ప్రక్రియ మొదలయ్యేసరికి ఎంతకాలం పడ్తుందో ఇప్పటికిప్పుడు తేలుతుందని అధికారంలో ఉన్న పార్టీలు ఏవీ భావించడం లేదనే చెప్పాలి. 'జమిలి' ప్రతిపాదనను వ్యతిరేకించే పార్టీలలో కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ప్రధానంగా ఉన్నాయి. కాగా తాజాగా 'జెపిసి' ద్వారా ఏకాభిప్రాయ సాధన ద్వారా త్వరలో ఎన్నికల కోసం ఎదురుచూసే పార్టీల మద్దతును కూడకట్టే ప్రయత్నం చేయవచ్చునని కేంద్రం అభిలషిస్తోంది. 'జమిలి'కి ఒకడుగు ముందుకు పడినా రెండడుగులు వెనక్కి లాగే అవకాశాలు లేకపోలేదు. వీటన్నిటినీ అధిగమించడానికి పరిస్థితులు సానుకూలంగా ఉన్నా ఆమోదం ప్రక్రియకు ఎంతకాలం పడుతుందో చెప్పే పరిస్థితిలేదు. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ దీని విషయంలో పూర్తిస్థాయిలో వ్యతిరేకించేందుకు సర్వశక్తులు ఒడ్డేపరిస్థితి కనపడుతోంది. ఈలోగా జనాభా గణన కార్యక్రమం పూర్తవ్వాల్సి ఉంది. అది పూర్తయితే అసెంబ్లీ, లోక్‌సభ స్థానాల పరిధులు మార్చే ప్రక్రియ ఉంటుంది. ఇవన్నీ జరిగితే రాష్ట్రాల వారీ లోక్‌సభ సీట్లు ఖరారు, వాటి పరిధులుమార్పు. 'జమిలి' కి సగంకన్నా ఎక్కువ రాష్ట్రాల ఆమోదం లేకుండా ముందుకు సాగదు. అవసరముంటుంది. ఏకకాలపు ఎన్నికల వలన పారదర్శకత పెరుగుతుందని, సుపరి పాలన, ఆర్థిక వనరుల ఆదా తగ్గించుకోవచ్చునన్న ఏకైక లక్ష్యంతో కేంద్రం ముందుకు కదులుతున్నందున అదే జరిగితే ఈ విధానానికి పూర్తి ఆమోదం లభించినట్లే, ఇదిలా ఉండగా ఈ వ్యవస్థ అమల్లోకి వస్తే జిడిపికి 1 నుంచి 1.5 శాతం వృద్ధి కన్పిస్తుందని ఆర్థిక నిపుణులు అంచనా వేసారని కూడా నివేదికలో పేర్కొన్నారు. ఏదిఏమైనా జమిలి ఎన్నికలకు మరో ముందడుగు పడినట్లే.

దిగజారడం ప్రారంభించనేకూడదు. ఒక్కసారి దిగజారితే ఇక దానికంతే ఉండదు.



హెచ్. లాంగ్‌ఫెలో

పుస్తకం విలువ దాని ఖరీదుతో వెలకట్టకండి. ఆ పుస్తకం ఇచ్చే అపార విజ్ఞానంతో వెలకట్టండి.



ఆస్కార్ వైల్డ్

# పెరుగుతున్న వేగం తరుగుతున్న భద్రత

**మద్యం వల్ల జరుగుతున్న ఈ అనర్థాలను పాలకులు గుర్తించడం లేదు. గుర్తించినా మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ఈ ప్రాణాలు లెక్కలోకి రావడం లేదు. ఫలితంగా లక్షలాది కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి. కోట్ల సంఖ్యలో అంగవైకల్యంతో జీవనాధారం కోల్పోయి జీవచ్ఛవాలుగా బతుకు ఈడుస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణహోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించో, లేక అలక్ష్యంతో వాహనాలు నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. కొన్ని పాశ్చాత్య దేశాల్లోగా మరణాలకు కారణమైన వాహన చోదకుల జీవితకాలంలో మళ్లీ స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి.**

దామెర్ల సాయిబాబ

వేగం కన్నా ప్రాణం మిన్న రహదారి భద్రతలో ప్రధాన సూత్రమిది. వినడానికి, ప్రచారానికి బాగానే ఉంటుంది. కానీ పట్టించుకునేవారేరీ. ఉరుకుల, పరుగుల యుగంలో ప్రయాణం కాలహరణను తగ్గించేందుకు రహదారులను ఎప్పటికప్పుడు అభివృద్ధి చేస్తూనే ఉన్నారు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా రహదారుల అభివృద్ధికే లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తూనేఉన్నారు. మరొకపక్క అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత వేగంగా గంటకు నూటయాభై కిలోమీటర్ల నుంచి రెండువందల కిలోమీటర్లు దాటి స్పీడుతో దూసుకువెళ్లే వాహనాలను అందుబాటులోకి తెచ్చారు. వాహన చోదకులు రహదారి నిబంధనలను, భద్రతా చర్యలను గాలికివదిలేస్తున్నారు. మితిమీరిన వేగం రహదారిని దాటేందుకు సరైన మార్గాలు లేకపోవడం, ప్రభుత్వాల అలసత్వం తోడుకావడంతో నిండు ప్రాణాలు రోడ్లకు బలైపోతున్నాయి. వేగనియంత్రణ పర్యవేక్షణ లేకపోవడంతో పాటు మద్యం మత్తులో వాహనాలను నడపడంతో వేలాది మంది అమాయకులు బలైపోతున్నారు. ఒకరుకాదు, ఇద్దరు కాదు వందల వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో అసువులు బాస్తున్నారు. కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని పాలకులు ఎంతగా చెబుతున్నా ఎన్ని సమీక్షలు జరుపుతున్నా ప్రమాదాలు పెరుగుతున్నాయే తప్ప ఏమాత్రం తగ్గడంలేదు. గత రెండున్నర దశాబ్దాలుగా జరిగిన ప్రమాదాలు బాధితుల వివరాలను పరిశీలిస్తే ఆవేదన కాదు,ఆందోళన కలుగుతుంది. 2020 వరకు రెండు దశాబ్దాల్లో జరిగిన తొంభైఆరు లక్షల అరవైరెండువేల ప్రమాదాల్లో దాదాపు ఇరవైమూడు లక్షల ఇరవైఐదువేల మందికిపైగా మృత్యువాతపడినట్లు అధికారగణాంకాలే వెల్లడిస్తున్నాయి. క్షతగాత్రుల సంఖ్య కోట్లలో ఉండొచ్చు. రోడ్లపై గుంటలు ఏర్పడిన కారణంగా గత నాలుగేళ్లలో ఇరవై తొమ్మిది వేలకుపైగా ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ప్రమాదాలకు గురై ప్రాణాపాయస్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందించక మృత్యువుతో పోరాడి రోడ్లపైనే ప్రాణాలు వదిలినవారు వేల సంఖ్యలోనే ఉన్నారు. అమెరికాలో రోడ్డుప్రమాదాలకు గురైన ప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. ప్రమాదాల వల్ల ఆర్థికంగా భారీనష్టమే జరుగుతున్నది. దేశంలో 2019లో జరిగిన రోడ్డు ప్రమాదాల కారణంగా దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు ఒక అధ్యయనంలో వెల్లడయింది. ఇది దేశ జిడిపిలో 1.3శాతమని పేర్కొన్నారు. ఇక దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు ఈ ప్రమాదాల్లో అగ్రస్థానంలో ఉన్నట్టు చెప్పొచ్చు. మితిమీరిన వేగంతోపాటు మద్యంమత్తులోకూడా ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కొన్నిసార్లు వేగం 120కిలో మీటర్లకుపైగా ఉండి బెలూన్‌లు తెరుచుకున్నా ఫలితం లేకుండాపోతున్నది. ఇలా నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి. అసలు పోలీసు రికార్డులోకి రాని మరణాలు ఎన్ని ఉన్నాయోచెప్పలేం. ఈ చనిపోయిన వారిలో 60శాతం మంది పద్దెనిమిదేళ్ల నుంచి ముప్పైనాలుగేళ్లలోపు వయసు ఉన్నవారే. సంపాదన చేస్తున్న భర్తో, కుమార్తెనో, చేతికి అందివస్తున్న కుమారుడినో కోల్పోయిన కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనసుపెట్టి పెద్దలు ఆలోచించాలి. ఒకటికాదు, రెండు కాదు దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు బజారునపడుతున్నాయి. వారిపరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాద గాధలు వింటుంటే ద్రవించని హృదయం ఉండదు. ప్రకృతి బీభత్సాలతో వందో, రెండువందల మందో అసువులుబాస్తే, భూమి, ఆకాశం దద్దరిల్లేటట్లు కేకలు వేసే నాయకులు ఈ ప్రమాదంలోఇంత పెద్దఎత్తున మరణించినా, మరణిస్తున్నా

## ఒక్క మాట

వారి గురించి ఏ మాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ప్రకృతి బీభత్సానికి గురవుతున్నవారిని ఆదుకోవద్దని చెప్పడంలేదు. ఆపన్నహస్తం అందివ్వొద్దని అనడం లేదు. యేటా వేలాది మంది రోడ్డుప్రమాదాల్లో అసువులుబాస్తుంటే పట్టించుకోక పోవడం క్షంతవ్యంకాదు. ఈ ప్రమాదాల గూర్చి పాలకులకు తెలియంది కాదు. ప్రముఖులు ఎవరైనా చనిపోయినప్పుడో పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగినప్పుడో ప్రమాదాలను నివారిస్తామని బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో అవి జరగకుండా చూసుకుంటామని పెద్దపెద్ద ప్రకటనలు ఇవ్వడం, ఆతర్వాత మరచిపోవడం సంప్రదాయంగా మారింది. విజయవాడలో రోడ్డు ప్రమాదంలో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ముఖ్య కార్యదర్శి స్కూటర్‌పై వెళుతుండగా ప్రైవేట్ బస్సు ఢీకొనడంతో మరణించినప్పుడు దాదాపు రాష్ట్రయంత్రాంగం అంతా విజయవాడకు తరలివెళ్లింది. సమీక్షలు,సమావేశాలు చేశారు. అక్కడే నిర్ణయాలు తీసుకునేందుకు అంకురార్పణ జరిగింది. రోడ్డుభద్రతా సంస్థను ఏర్పాటు చేశారు. పోలీసు డైరెక్టర్ జనరల్ హోదా కలిగిన అధికారిని ఆ విభాగానికి అధిపతిగా నియమించారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా అదే రెండుగా ఏర్పడి ఇద్దరు అధికారులను నియమిస్తున్నా పనిచేయకుండా కేవలం సంతకం పెట్టివెళ్లే పరిస్థితి కల్పించారు. ఆ విభాగానికి నేటికీ వనరులు కానీ, సిబ్బందికానీ ఏమీలేవనే చెప్పొచ్చు. దశాబ్దాల తరబడి ఉన్నతాధికారి జీతభత్యాల రూపంలో లక్షలాది రూపాయలు ప్రజాధనం చెల్లిస్తూ మూలన కూర్చోబెడుతున్నారు. వ్యక్తుల మీద కోపంతో వ్యవస్థలను నిర్వీర్యం చేశారనేందుకు ఇదొక ప్రత్యక్ష ఉదాహరణ. తమకు నచ్చని, తమ మాట వినని, అధికారులకు పనిష్మెంట్‌గా ఈ పోస్టుల్లో కూర్చోబెడుతున్నారు. సమర్థులుగా పేరు తెచ్చుకున్న ఎందరో అధికారులు రాష్ట్రంలో అధికారంలో పార్టీ మార్పులు జరగగానే అలాంటి పోస్టులకు బదలీ అవుతున్నారు. సిబ్బంది ఉండరు, వాహనాలు లేవు. అసలు అలాంటి విభాగం ఉందని తెలియని పరిస్థితులు ఏర్పడ్డాయి. రోడ్‌సేఫ్టీ అథారిటీ ప్రమాదాల నివారణకు ఇప్పటివరకు ఒక్క టంటే ఒక్కచర్య తీసుకున్న దాఖలాలులేవు. అయితే ఒకటి,రెండుసార్లు ఈ రోడ్‌సేఫ్టీ అథారిటీని బలోపేతం చేయాలని ప్రయత్నాలు చేశారు. ప్రధానంగా కొణిజేటి రోశయ్య ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈవిషయంపై దృష్టిసారించారు. సచివాలయంలో ఇందుకు సంబంధించిన అన్ని శాఖలతో సమావేశం ఏర్పాటు చేశారు. కొన్నిప్రతిపాదనలు వచ్చాయి. కానీ ఎవరికివారు తమ అధికారాలకు, ప్రధానంగా ఆదాయాలకు గండి పడుతున్నదేమోనని ఎలాంటి నిర్ణయాలు తీసుకోకుండా వాయిదా వేయించగలిగారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఎన్నోసార్లు ప్రయత్నాలు చేసింది. ఎన్నోకమిటీలు, అధ్యయనాలు, చట్టాలు తీసుకు వచ్చారు. 2005లో కేంద్ర కేబినెట్ కమిటీ సూచన మేరకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిర్వహణ అంశంపై ఎస్. సుందరం నేతృత్వంలో ఒక కమిటీని నియమించింది. దేశ వ్యాప్తంగా ఆ కమిటీ పర్యటించి అధ్యయనం చేసి 2007లో ఒక నివేదిక సమర్పించింది. 80 శాతం ప్రమాదాలు డ్రైవర్ల నిర్లక్ష్యం, మద్యం సేవించడం ద్వారా జరుగుతున్నాయని పేర్కొంది. చాలా మంది డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు తెలియడం లేదని, కొన్ని రాష్ట్రాల్లో డ్రైవింగ్ లైసెన్సు జారీ ఒక పెద్ద ప్రహసనంగా మారిందని, కనీసం సంతకం చేయలేనివారు లైసెన్సులు పొందుతున్నారని ఆ నివేదిక వెల్లడించింది. ఆ తర్వాత కూడా ఎన్నో కమిటీలు వచ్చాయి. చట్టాల్లో కూడా కొన్ని మార్పులు చేశారు. నిబంధనలు రూపొందించారు. భారీగా జరిమానాలు విధిస్తున్నారు. అయినా ఇవేమీ ఈ ప్రమాదాలను ఆపలేకపోతున్నాయి. చట్టాల్లో ఉన్న లొసుగులను ఉపయోగించుకుంటున్నారు. వీటన్నింటి కంటే మించి మద్యం వాడకం ఈ ప్రమాదాల్లో కీలకపాత్ర వహిస్తున్నది. మద్య నిషేధాన్ని అమలు చేయలేని పాలకులు మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచుకునేందుకు ఎక్కడపడితే అక్కడ షాపులకు అనుమతిస్తున్నారు. రహదారుల వెంట ఉన్న మద్యం షాపులు, వాహన డ్రైవర్లను మత్తులో ఉంచుతున్నాయి. మద్యం వల్ల జరుగుతున్న ఈ అనర్థాలను పాలకులు గుర్తించడం లేదు. గుర్తించినా మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ఈ ప్రాణాలు లెక్కలోకి రావడం లేదు. ఫలితంగా లక్షలాది కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి. కోట్ల సంఖ్యలో అంగవైకల్యంతో జీవనాధారం కోల్పోయి జీవచ్ఛవాలుగా బతుకు ఈడుస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణహోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించో, లేక అలక్ష్యంతో వాహనాలు నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. కొన్ని పాశ్చాత్య దేశాల్లోగా మరణాలకు కారణమైన వాహన చోదకుల జీవితకాలంలో మళ్లీ స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి. ●

# ఆరోగ్య భద్రత అందని ద్రాక్షేనా!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

పౌర సమాజ శ్రేయస్సు, స్థిర జీవనం, ఉత్పాదకత, సంపాదన లాంటి అంశాలకు వ్యక్తిగత ఆరోగ్యాలు ఆధారపడి ఉన్నాయి. ఐరాస గుర్తించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు 2030 సాధనకు ఆరోగ్యకర ప్రపంచ జనాభా అత్యవసరం. గత రెండు దశాబ్దాలుగా కుటుంబాల వైద్య ఆరోగ్యఖర్చులు విపరీతంగా పెరగడం గమనించారు. ప్రపంచ జనాభాలో 2 బిలియన్ల ప్రజలు వైద్య ఖర్చులతో నలిగిపోతున్నారని, అనారోగ్య కారణాలతో 1.3 బిలియన్ల ప్రజలు ఆర్థికంగా చితికిపోయి నిరుపేదలుగా మారారని గణాంకాలు వివరిస్తున్నాయి. ముఖ్యంగా తల్లులు, పిల్లల ఆరోగ్య సమస్యలు కుటుంబాల ఆర్థిక స్థితిని దిగజార్చడం, రోగ నిర్ధారణతో పాటు వైద్య ఖర్చులు భరించలేక కొన్నిసందర్భాల్లో ప్రాణాలు సహితం కోల్పోవడం కనిపిస్తున్నది. వైద్య ఆరోగ్య అభద్రత కారణంగా ప్రపంచ మానవాళి ఆర్థిక స్థితులు తీవ్రంగా ప్రభావితం కావడాన్ని గమనించిన ఐరాసతో కూడిన అంతర్జాతీయ సమాజం ఈవిషయం పట్ల అవగాహన కల్పించాలి. ఆరోగ్య భద్రతలో భాగంగా నాణ్యమైన అత్యవసర వైద్య సదుపాయాల కల్పన, దీర్ఘకాలిక ఆరోగ్య భద్రత కల్పన, ఔషధాల అందుబాటు, సకాలంలో టీకాలను వేయించడం ప్రపంచ జనాభా ముంగిట ఉచితంగా అందించాలి. పేదరికం, పోషకాహార లోపాలతో ఆరోగ్య సమస్యలు నేరుగా సంబంధాలను కలిగి ఉంటాయని, ఈ ప్రాథమిక సమస్యలకు సమాధానాలను వెతకడం మన కనీస ధర్మమని ప్రభుత్వాలు తెలుసుకోవాలి. సార్వత్రిక ఆరోగ్య అభద్రతకు కారణాలుగా అరకొర వైద్య సిబ్బంది, వైద్య వసతుల లేమి, వైద్య ఆరోగ్య శాఖల్లో నిధుల కొరత,



విపరీతంగా పెరుగుతున్న ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రభుత్వ పని తీరు నిరాశాజనకంగా ఉండడం లాంటివి పేర్కొనబడ్డాయి. 2015లో ప్రపంచ ఆరోగ్యసంస్థ సర్వేవివరాలప్రకారం 38 శాతం ప్రపంచ జనాభాకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలతో పాటు సురక్షిత నీటి వనరులు అందుబాటులో లేవని, 35శాతం జనాభా తమ చేతులను శుభ్రంగా కడుక్కోవడానికి అవసర సబ్బు లాంటి పదార్థాలు లేదని తెలుస్తున్నది. ఇలాంటి దయనీయ దుస్థితిలో అంటువ్యాధులు కమ్ముకోవడం, అనారోగ్యాలు ముసురుకోవడం జరుగుతుంది. నేటి అభాగ్య పేదరిక ప్రపంచ జనాభాకు ఆరోగ్య భద్రత కల్పించడం ప్రభుత్వాల కనీస బాధ్యత. సార్వత్రిక ఆరోగ్య భద్రత కల్పనకు ప్రభుత్వాలు రోగనిర్ధారణ కేంద్రాలు, వైద్య ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పి నిరుపేదల వైద్య ఖర్చులను తగ్గించడం ద్వారా పేదరికం కూడా తగ్గిపోవడం, ఆర్థికంగా బలోపేతం కావడం, కుటుంబంలో సంతోషాల జల్లులు కురవడం, మొత్తంగా ప్రపంచ శాంతి నెలకొనడం ఫలిస్తుంది. అందరికీ సమానంగా వైద్య ఆరోగ్య వసతులు కల్పించిన సమాజంలో సార్వత్రిక ఆరోగ్య భద్రత కల్పించినట్లు అవుతుంది. వ్యక్తిగత, కుటుంబ వైద్య ఆరోగ్య ఖర్చులను తగ్గించినా సమాజంలో పేదరిక నిర్మూలన వేగం పుంజుకుంటుంది. ప్రపంచవ్యాప్తంగా నలుమూలల వైద్య సదుపాయాలు, అవసరమైన వైద్య సిబ్బంది నియామకాలు, ఔషధాల అందుబాటు, చవకైన ఆరోగ్య భీమా అవకాశాలు లాంటి సకారాత్మక చర్యలు తీసుకున్న సమాజంలో ప్రజారోగ్యభద్రత వర్ధిల్లుతుందని గమనించాలి. ఆరోగ్యకర కుటుంబాల నెలవుగా ప్రపంచం మారాలి. ఆసుపత్రులు అందుబాటులో ఉండాలి. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉండడానికి ప్రతి ఒక్కరు కనీస పరిశుభ్రతను పాటించాలి. ●

## ప్రజావాక్కు



### ఇలా అయితే జనం మెచ్చరు!

జనం మెచ్చేలా మనంనచ్చేలా పాలన అని ముఖ్యమంత్రి గారు అంటున్నారు! ప్రజలు కేవలం ఏవో కొన్ని సంక్షేమ పథకాల అమలుతో, రోడ్లపై గుంతలు పూడ్చటంతోనో మెచ్చుకుంటారనుకుంటే భంగపాటు తప్పదు. గత పాలకులు కూడాఅలాగే భ్రమల్లో ఉండి మట్టికరిచారు. పనికి మాలిన వాళ్లకి, క్రిమినల్ కేసులు ఉన్న వారికి, పక్క రాష్ట్రాలవారికి ఏనాడు ప్రజలకు పైసా సహాయం చేయని వారికికండువాలు కప్పిపదవులు కట్టబెడుతుంటే ప్రజలు, పార్టీ కార్యకర్తలు కూడా మెచ్చరు. ప్రజలు ఈ తప్పుడు విధానాలుపట్టించుకోరు అనుకోవడంఆత్మవంచన! 2019 ఎన్నికల్లో ఓటమితర్వాత కూడా ముఖ్యమంత్రి వ్యవహార శైలిలో ఏ మాత్రం మార్పు రాలేదని పార్టీ కార్యకర్తలు వాపోతున్న మాటనిజం. ముఖ్యమంత్రిలోమార్పు ఆశించడం అత్యాశే అన్న నిర్ణయానికి కార్యకర్తలు వచ్చేశారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా.

### మొబైల్స్‌పై పరిమితి విధించాలి

రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యాసంస్థల్లో మొబైల్ ఫోన్ల వినియోగం పరిమితిపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలి. కొంతమంది గంటలతరబడి మొబైల్స్ ఉపయోగిస్తున్నారు. వీటివల్ల విద్యాసంస్థల్లో విద్యార్థులకు ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల నిమిత్తం వచ్చే సాధారణ పౌరులకు పనులుకాకుండా అసౌకర్యంగాఉంటుంది. కావున మొబైల్స్ పై పూర్తి స్థాయిలో నిషేధంకానున్న పరిమితిసమయంపై ప్రభుత్వంనిర్ణయం తీసుకోవాలి. పరిమితి విధిస్తే ఉద్యోగులు వారి పనిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించే అవకాశం ఉంటుంది.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

### మంట గలుస్తున్న మానవత్వం

ఇటీవలికాలంలో సమాజంలో అనేకరకాలనేరాలు జరుగుతున్నాయి. వాటిల్లో హత్యలు ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయి. క్షణికావేశంలో కొందరు ఉన్మాదంతో అనుమానంతో అప్పులతో నేరాలకు పాల్పడుతున్నారు. అనవసర ఆడంబరాలు అత్యాశకుపోయి డబ్బు పోగొట్టుకున్నవారు. షేర్లు చిటీలలో వ్యాపారంలో నష్టాలు వచ్చి ఇంకొందరు, అసువులుతీసుకుంటున్నారు. చిన్నపిల్లలువృద్ధులను కూడా చూడకుండా హత్యలకు పాల్పడుతున్నారు. అలాగే అస్తుల కోసంతల్లిదండ్రులనుతోబుట్టువులను హతమరుస్తున్నారు.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### కఠిన చట్టాలు అవసరం

పేదదేశాల్లో కూడా ప్రస్తుతంఇంటర్నెట్ కారుచౌకగా లభిస్తుంది. ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న కొద్దీ సోషల్ మీడియా ప్రభావం మరింతగా పెరుగుతూ వస్తుంది. సామాజిక మాధ్యమాల బారినపడి మైనర్లు కూడా తీవ్ర ఆకృత్యాలకు పాల్పడుతుండడం మనం నిత్యం చూస్తూనే ఉన్నాం. 16 ఏళ్లలోపు మైనర్లకు సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లు అందుబాటులో లేకుండాఆస్ట్రేలియా తాజాగాచట్టం అమల్లోకితెస్తుంది. మన దేశంలో ఐటీ చట్టం అమలు అంత ప్రభావశీలంగాలేదు. మన ప్రభుత్వాలు ఈదిశగా కఠినమైన చట్టాలు చేయాల్సిన అవసరం ఉంది.

-ఎం.ముత్యంరెడ్డి, అందె, సిద్దిపేట జిల్లా

### అడుగంటుతున్న ప్రజాస్వామ్య విలువలు

అదానీపై వచ్చిన ఆరోపణల మీద విపక్షాలు మాట్లాడేందుకు అనుమతించని కారణంగా రాజ్యసభ ఛైర్మన్ ఉప రాష్ట్రపతి అయినజగదీప్ ధన్‌ఖడ్‌పై ఇండియాకూటమి తరపున కాంగ్రెస్ నేతలు జైరాంరమేష్, నసీర్ హుస్సేన్ లు నోటీసులు ఇచ్చారు. సంతకం కేవలం అరవైమంది మాత్రమే చేసారు. మరి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ,ఇంకా చాలామంది సంతకాలు చేయలేదెందుకో. ఈఅవిశ్వాసం ఎలాగూ వీగిపోతుందని తెలిసే చేయలేదా? మరెందుకీ తీర్మానం? ఏమయినా స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఇదొక చెరగని అధ్యాయంగా మిగిలిపోతుంది. ప్రజాస్వామ్య విలువలు నానాటికి అడుగంటి పోతున్నాయనటంలో సందేహం లేదు. భవిష్యత్ ఎలా ఉండబోతోందో.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ప్రభుత్వ పాఠశాలల తీరు మారాలి


ప్రభుత్వాలు విద్యారంగం అభివృద్ధి కోసం వందల కోట్లు ఏటా ఖర్చు చేస్తున్నాయి. అయినాప్రభుత్వ బడులలో ఎప్పటిలాగానే అనేకసమస్యలు తిష్టవేసుకొని కూర్చున్నాయి. ప్రభుత్వ పాఠశాలలలో సౌకర్యాలను మెరుగుపరిచి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతామన్న విద్యాశాఖ ప్రకటనలు కేవలం నీటి మీద రాతలుగా మారిపోయాయి. పాఠశాలలతీరు ముఖ్యంగా ప్రైవేటు బడుల పద్ధతి మారలేదు. పిల్లలపై పుస్తకాల బరువు తగ్గడం లేదు. తల్లిదండ్రులకు ఫీజుల మోత ఆగడం లేదు. ఈ విద్యా సంవత్సరం నుండిపిల్లల పుస్తకాల బ్యాగుల మోతను తగ్గించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పనిసరిగా అమలుచేస్తామని రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఘనంగా ప్రకటించాయి.

-సి.హెచ్.ప్రతాప్. కోటి వీధి, శ్రీకాకుళం

# ఇంధన పొదుపుపై అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగన భట

మండించినప్పుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధన వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నది. ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి ప్రతి సంవత్సరం డిసెం బరు 14న జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం జరుపు కుంటారు. 1991లో జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం ప్రారంభించబడింది. 2001వ సంవత్సరంలో భారత ప్రభుత్వ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ఇంధన పొదుపు చట్టాన్ని తీసుకురావడమే కాకుండా, ప్రతి సంవత్సరం జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం నిర్వహిస్తున్నది. మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. అను నిత్యం గృహోపకరణాలు అయిన లైటు, ఫ్యాను,టీవీ, సెల్‌ఫోన్, మిక్సీ, గ్రైండర్, పొయ్యి మొదలు రైలు, బస్సు, విమానం, రాకెట్ ఇలా ప్రతీది ఇంధనంపై ఆధారపడే నడుస్తోంది. ఇంధనం లేకుండా ఒక్కక్షణం కూడా జీవనయానం సాగదంటే అతిశయోక్తి కాదు. నీరు,పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నో రకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు నిత్య జీవితంతో పెన వేసుకుని పోయాయి. నిత్యజీవితంలో ఇంధనాలుగా ఉప యోగపడుతున్నాయి. వృథాను అరికట్టడంపై అవగాహన పెంపొందించడం ప్రపంచ ఇంధన రక్షణ దినోత్సవంలక్ష్యం. ఇష్టారాజ్యంగా, ఇబ్బడి ముబ్బడిగా ఇంధన వనరుల వినియోగం భవిష్యత్ అవసరాలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ అనివార్యంగా ప్రతి ఒక్కరి బాధ్యతగా మారింది. అవసరాలకు మించి వినియోగం చేస్తూ, పొదుపుపై అదుపు లేకుంటే భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగాచేసుకోవాల్సిన సమయం ఆసన్న మైంది. శక్తిరహితంగా ఏ పనీ సాధ్యం కాదు. అందుకు తగిన సాధనం ఇంధనమే. మనకు తెలియకుండానే మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. మనం ఇంట్లో వాడుకునే లైటు, ఫ్యాను, టీవీ, సెల్‌ఫోన్, మిక్సీ,గ్రైండర్, పొయ్యిమొదలు రైలు, బస్సు,బైక్, విమానం, రాకెట్ ఇలా ప్రతీది ఇంధనంపై ఆధారపడే నడుస్తుంది. ఇంధనంలేకుండా ఒక్క క్షణం కూడా గడవదంటే అతిశయోక్తి కాదు. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నోరకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన





ఇంధనాలు మనకు నిత్య జీవితంలో ఇంధనాలుగాఉపయోగపడుతున్నాయి. అలాంటి ఇంధనాలే లేకపోతే ముందు ముందు ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటాయి. ఇబ్బడి ముబ్బడి ఇంధన వనరుల వినియోగం భవిష్య అవసరాలను ప్రశ్నార్థకం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇంజధన వనరుల రక్షణ ప్రతిఒక్కరి బాధ్యతగా మారింది. జనాభా రోజు రోజుకూ భారీగా అడ్డూఅదుపూ లేకుండా పెరుగుతున్నది. జనాభా పెరుగుదలతో పాటే పెట్రోలు, డీజిల్, గ్యాసు, విద్యుత్ వంటి ఇంధన వనరుల వినియోగం విపరీతంగా పెరుగుతోంది. రానురాను ఇంధనాలు సరిపోని క్లిష్టతర పరిస్థితులు రాబోతున్నాయి. ఒక రకంగా దేశ ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేసే పారిశ్రామిక రంగ ప్రగతిని నిర్దేశించేవే ఇంధన వనరులు. అందుకే అభివృద్ధి చెందుతున్న దేశంగా మన దేశంలో ఇంధన వనరుల వినియోగం ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగింది. ఫలితంగా సంప్రదాయ ఇంధన వనరులు హరించుకుపోతున్నాయి. ఇలాంటి ఇంధన వనరులను రక్షించడమే నేడు ప్రధాన కర్తవ్యంగా మారింది. సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణు ఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయి. వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు. ప్రస్తుతం మనం చేస్తున్న వృధా, భవిష్యత్తు తరాలకు అంధకారాన్ని మిగులుస్తుంది. దీనికి మనమే బాధ్యత వహించాలి. అందుకోసం సాంప్రదాయేతర ఇంధన వనరులైన సౌర, పవన, టైడల్ (సముద్ర కెరటాలు) విద్యుత్ వనరులపై ఆధారపడాలి. పెట్రోల్ డీజిల్ గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను, బయోడీజిల్, బయోగ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు చేసిన వారం అవుతామని ఇకనైనా గ్రహించాలి. పునరుత్పాదక ఇంధన పథకాలకు నరేంద్రమోడీ ప్రభుత్వం ఇటీవలి కాలంలో విశేషకృషి చేస్తున్నది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి, అవి అందుబాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యం ఇస్తున్నది. దేశంలో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతోచేయూత అందిస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా, అన్ని మంత్రిత్వ శాఖల్లో ప్రాజెక్ట్ అభివృద్ధి విభాగాలను విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగాలను ఏర్పాటు చేసింది. ఇంధన పేదరికాన్ని అంతంచేసే దిశగా, స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గనిర్దేశం చేస్తున్నది. స్వచ్ఛందంగా శిలాజఇంధన వినియోగం, స్వదేశీ ఇంధనాలపై మరింత ఎక్కువగా ఆధారపడటం, విద్యుత్ సేవలను పెంచడం,తాజాగా ఆవిర్భవిస్తున్న హైడ్రోజన్ వంటి ఇంధనాలవైపు మరలడం,అన్ని ఇంధన వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రభుత్వ దృష్టి కేంద్రీకృతమై ఉంది. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 18వేల మంది భారతీయులకు డిపోర్టేషన్ ముప్పు?

## అక్రమ వలసదారుల జాబితా రూపొందిస్తున్న అధికారులు

**వాషింగ్టన్, డిసెంబరు 13:** అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికయిన డొనాల్డ్‌ట్రంప్ అధికారం చేపట్టిన వెంటనే అక్రమ వలసదారులపై చర్యలుచేపడ తానని ముందే ప్రకటించిన సంగతి తెలిసిందే. అందుకు అనుగుణంగానే అధికారిక ఆదేశాలు ఇచ్చేందుకు యంత్రాంగం సిద్ధం అవుతోంది. అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు కూడా అటువంటి వారి జాబితారూపొందించే పనిలో నిమగ్నం అయ్యారు. ఈక్రమంలో 18 వేల మంది ప్రవాస భారతీయులు అమెరికా డీపోర్టేషన్ ముప్పు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వారికి సంబంధించిన యుఎస్ ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఐటీవల గణాంకాలను విడుదల చేసింది. మొత్తంగా 14.45 లక్షలమంది ఈజాబితాలో ఉండగా 2,61,651 మందితో హోండురాస్ మొదటిస్థానంలో ఉంది. గ్వాటెమాలా నుంచి రెండున్నరలక్షలమంది మెక్సికో, ఎల్ సాల్వెడార్‌దేశాలకు చెందినవారు మరింత ఎక్కువ ఉన్నారు. ఈ జాబితాలో 17,940 మంది



భారతీయులు కూడా ఉన్నట్లు ఐసిఇ నివేదికలో వెల్లడించింది. సుమారు 37 వేలమంది చైనీయులు కూడా ఈ ముప్పుతో ఉన్నారు. అమెరికాలో లక్షలాదిమంది భారతీయులు అనధికారికంగా ఉంటున్నట్లు అంచనా. సరైన పత్రాలు లేని వీరంతా చట్టబద్ధతకోసం ప్రయత్నిస్తున్నారు. ఐసియునుంచి క్లియరెన్స్ వచ్చేందుకు ఏళ్ల సమయం పడుతున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో గత మూడేళ్లలో అక్రమ మార్గాల్లో అగ్రరాజ్యంలో అడుగుపెట్టేందుకు ప్రయత్నిస్తూ వేలమంది భారతీయులు పట్టుబడటం ఆందోళనకర విషయం. అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరించేందుకు సిద్ధమవుతున్న ట్రంప్ బాధ్యతలుచేపట్టిన వెంటనే భారీ స్థాయిలో డిపోర్టేషన్ ఆపరేషన్‌చేపడతానని స్పష్టంచేస్తున్నారు.

ఈక్రమంలో భారత్‌వైపు నుంచి సహకారం అందదలేదని అమెరికా అధికారులు చెబుతున్నారు. ఈప్రక్రియను పరిష్కరించేందుకు భారత్, అమెరికా రెండూ కూడా దౌత్యపరంగా కృషిచేస్తున్నాయి. చట్టబద్ధంగా వలసవచ్చేవారికి మార్గం సులభంచేస్తానని కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఐటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. అమెరికాకు అక్రమంగా వసల వచ్చిన తల్లిదండ్రుల సంతానం (డ్రీమర్స్)లో చాలామంది ఇక్కడే పుట్టిపెరిగారని వారిలో అనేకమంది గొప్ప ఉద్యోగాలు వృత్తుల్లో ఉన్నారని ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. వారి సమస్యను పట్టించుకుంటానని ట్రంప్ చెప్పడం భారతీయులకు కొంత ఉపశమనం కలిగిస్తోంది.



# రాజ్యాంగం అంటే సంఘ్ రూల్‌బుక్ కాదు..

## పార్లమెంట్‌లో ప్రియాంక గాంధీ ధ్వజం

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదని దేశప్రజలకు దిశానిర్దేశంచేసే పవిత్ర గ్రంథం అని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా పార్లమెంటులో జరిగిన చర్చలో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లపై విమర్శలుచేసారు. రాజ్యాంగం అంటే సంఘ్‌బుక్ కాదన్నారు. బిజెపి నిరంతరం గతం గురించే మాట్లాడుతుందని, దేశప్రగతికోసం ఇపుడేంచేస్తున్నారో మాట్లాడాలని దేశంలో జరిగే అన్నింటికీ నెహ్రూనే కారణమా, నెహ్రూపేరును, ఆయన ప్రసంగాలను మీరు పుస్తకాలనుంచి తొలగించగలరేమోకానీ స్వాతంత్ర్య పోరాటంలో జాతి నిర్మాణంలో ఆయన పాత్రను చెరిపేయలేరని ప్రియాంక గాంధీ అన్నారు. 2017లో జరిగిన ఉన్నవ్ అత్యాచార ఘటనను ఆమెప్రస్తావించారు. ఇలాంటి ఘటనల్లో బాధితులకు పోరాడే హక్కును రాజ్యాంగమే కల్పించిందన్నారు. ఆదాని వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపి పరోక్షంగా విమర్శలు చేసారు. ఒక్కరిని కాపాడటంకోసం 142 కోట్లమంది భారతీయుల ప్రయోజనాలను విస్మరిస్తున్నారని, సంపద, రోడ్లు, పోర్టులు, గనులు అన్నీ ఆయనకే కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ప్రజల తరపున పోరాడే ప్రతిపక్షాల గళాన్ని అణచివేసేందుకు తప్పుడు కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగంచేసి విపక్షనేతలపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రపంచంలోని మరే దేశంలోను లేనివిధంగా మన స్వాతంత్ర్య పోరాటానికి ఒక ప్రత్యేకత ఉందని సత్యం, అహింస అనే పునాదులపైనే మనం పోరాడామని మన స్వాతంత్ర్య ఉద్యమం ప్రజాస్వామ్యగళం అని దానినుంచి ఉద్భవించిందే రాజ్యాంగమని ఇది కేవలం డాక్యుమెంట్‌కాదని, అంబేడ్కర్; మౌలానా ఆజాద్, రాజగోపాలాచారి, నెహ్రూ వంటి ఎంతోమంది నేతలు ఎన్నో ఏళ్లపాటు తమ జీవితాలను అంకితంచేసి దీన్ని రూపొందించారని అన్నారు. ప్రజా హక్కులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తే శక్తిని రాజ్యాంగం మనకు కల్పించిందన్నారు.

ఇది దేశ ప్రజలను కాపాడే సురక్షా కవచంలా ఉందని అయితే దీన్ని బద్దలుకొట్టేందుకు అధికార ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసిందన్నారు. గడచిన పదేళ్లలో ఈరక్షణ కవచాన్ని బలహీనపరిచిందని, లేటరల్ ఎంట్రీ, ప్రైవేటీకరణ వంటి చరనయలతో రిజర్వేషన్లను బలహీనపరిచేందుకు కేంద్రం యత్నిస్తోందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ వచ్చి ఉరంటే రాజానయంగాన్ని మార్చాలని ఎన్డీయే భావించిందని, అది జరక్కపోవడంతో ఆ ప్రతిపాదనలపై వెనక్కి తగ్గిందన్నారు. ఇది సంవిధాన్, సంఘ్ రూల్‌బుక్ కాదని కాంగ్రెస్ ఎంపి దుయ్యబట్టారు. కులగణన జరగాలని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు.



మహిళా డాక్టర్‌పై హత్యాచార కేసు..

## ఆర్జీకర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్‌కు బెయిల్

**కోల్‌కతా, డిసెంబరు 13:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన లేడీ డాక్టర్ హత్యాచార కేసులో ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌కు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే మెడికల్ కాలేజీలో ఆర్థిక అవకతవకలకు సంబంధించిన మరో కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఆయన జైలులోనే ఉండనున్నారు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో ఆగస్టు 9న నైట్‌డ్యూటీలో ఉన్న ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య జరిగింది. కోల్‌కతా హైకోర్టు ఆదేశాలతో ఈ కేసు దర్యాప్తును సిబిఐ చేపట్టింది. మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌తోపాటు కేసు నమోదులో ఆలస్యం వహించిన పోలీసు అధికారి అభిజిత్ మోండల్‌ను సిబిఐ అరెస్టు చేసింది. కాగా, నాటి నుంచి రిమాండ్ నిమిత్తం జైలులో ఉన్న వీరిద్దరికి సీల్దా కోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. 90 రోజుల వ్యవధిలో తప్పనిసరిగా చార్జిషీట్ దాఖలు చేయనందుకు కోర్టు బెయిల్ మంజూరు చేసినట్లు వారి తరుపు న్యాయవాదులు తెలిపారు. మరోవైపు ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించిన మరో కేసులో సిబిఐ విచారణను మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులో బెయిల్ లభించినప్పటికీ ఆయన జైలులో ఉండనున్నారు.

# ఉక్రెయిన్‌పై భారీ వైమానిక డ్రోన్లతో రష్యా దాడి

**కీవ్, డిసెంబరు 13:** ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా పలు ప్రాంతాలపై రష్యా విరుచుకుపడింది. తాజాగా డజన్లకొద్దీ క్రూయిజ్ క్షిపణలు, వైమానిక డ్రోన్లతో కీవ్‌పై మాస్కో దాడులు కొనసాగిస్తోంది. శీతాకాలం కావడంతో ఉక్రెయిన్ వాసులను చలికి బలి చేయడానికే ఇక్కడి పవం గ్రిడ్‌ను లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు చేస్తున్నట్లు అధికారులు భావిస్తున్నారు. 'ఉక్రెయిన్‌పై శత్రువులు బీభత్సాన్ని కొనసాగిస్తున్నారు' అని ఆ దేశ ఇంధన మంత్రి హెర్మన్ హాలుష్చెంకో పేర్కొన్నారు. అర్ధరాత్రి దేశంలో పశ్చిమ ప్రాంతాలపై రష్యా వాయు ప్రయోగ బాలిస్టిక్ కింజాల్ క్షిపణులను కూడా ఉపయోగించిందని తెలిపారు. కాగా ఇటీవల వందలకొద్దీ గ్లైడ్ బాంబులను రష్యా తమ దేశంపై ప్రయోగించిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించిన సంగతి తెలిసిందే. 800 కెవిబి శ్రేణికి చెందిన 1500 కిలోల బరువు ఉన్న బాంబులతో దాడులు చేసినట్లు తెలిపారు.



ఈ క్రమంలోనే మరోసారి రష్యా భారీగా డ్రోన్లను ప్రయోగించింది. ఇదిలా ఉండగా ఉక్రెయిన్‌పై ఆక్రమణకు పాల్పడిన రోజే తమ వద్ద ఉన్న అణ్వాయుధాలను యుద్ధంలో వాడేందుకు రష్యా సిద్ధంగా ఉందని రష్యా నుంచి పారిపోయిన ఓ సైనికుడు వెల్లడించాడు.

# టైమ్స్ పర్సన్ ఆఫ్‌ది ఇయర్‌గా 'ట్రంప్'



**వాషింగ్టన్, డిసెంబరు 13:** అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌ను టైమ్ మ్యాగజైన్‌పర్సన్ ఆఫ్‌ది ఇయర్ అవార్డుకు ఎంపికచేసింది. 2024లో వార్తల్లో వ్యక్తిగా ఆయన నిలిచారని ఆ పత్రికి వివరించింది. 2016లో ఒకసారి ట్రంప్ పర్సన్ ఆఫ్‌ది ఇయర్‌గా నిలిచారు. ఆ తర్వాత 2019 అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన జోబైడెన్; ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌లకు ఆగౌరవం లభించింది. గత ఏడాది ఈ టైటిల్‌ను పాప్‌స్టార్ టేలర్ స్విఫ్ట్ అందుకున్నారు. ముందురోజు న్యూయార్క్ స్టాక్ ఎక్ఛేంజిలో ఓపెనింగ్ బెల్‌ను ట్రంప్‌మోగించారు. ఉదయం 9.30 గంటలకు ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యకలాపాలు ప్రారంభించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ జనవరిలో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ క్రమంలోనే ట్రంప్ ప్రమాణ స్వీకారనిధికి భారీగా విరాళాలు అందుతున్నాయి. తాజాగా ఫేస్‌బుక్ ఇన్‌స్టాగ్రామ్‌ల యాజమాన్య కంపెనీ మెటా ఈ నిధికి ఎనిమిది కోట్లు విరాళంగా అందించనున్నట్లు వెల్లడించింది.

# రాజ్యాంగ నిర్మాణ కృషిని ఉద్దేశపూర్వకంగానే విస్మరించారు

## రాజ్యాంగంపై చర్చను ప్రారంభిస్తూ రాజ్‌నాథ్‌సింగ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పార్లమెంటులో జరుగుతున్న ప్రత్యేక చర్చను కేంద్ర ప్రభుత్వం తరపున రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌షింగ్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. రాజ్యాంగ నిర్మాణానికి కృషిచేసిన కొంతమంది ప్రయత్నాలను ఉద్దేశపూర్వకంగానే విస్మరించారని మంత్రి వ్యాఖ్యలుచేసారు. రాజ్యాంగ రూపకల్పనలో కీలకపాత్రపోషించిన కొందరి పాత్ర విస్మరణకు గురయిందని, స్వాతంత్ర్య ఉద్యమ పోరాటస్ఫూర్తినుంచి ఈ రాజ్యాంగం ఉద్భవించిందని మంత్రి వెల్లడించారు. అపుడు రాజ్యాంగాన్ని రూపొందించేందుకు ఏర్పాటయిన కమిటీలో భాగం కాక పోయినా ఈప్రక్రియలో కీలకపాత్ర పోషించారంటూ మదన్‌మోహన్ మాలవీయ, లాలాలజ్‌పాత్‌రాయ్, భగత్‌సింగ్; వీర్ సావర్కర్ వంటి ప్రముఖుల పేర్లను ప్రస్తావించారు. ఒక పార్టీ రాజ్యాంగాన్ని హైజాక్ చేసేందుకు ప్రయత్నించిందని కాంగ్రెస్‌పై పరోక్ష విమర్శలు చేసారు. ఈ ప్రకటనతో దిగువసభలో తీవ్ర గం దరగోళం ఏర్పడింది. మంత్రి వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ విపక్ష సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. శనివారం వరకూ కొనసాగే ఈచర్చకు ముగింపుగా ప్రధానిమోడీ లోక్‌సభలో వివరణ ఇస్తారు.



# ఢిల్లీలో మరో నాలుగు స్కూళ్లకు బాంబు బెదరింపు




**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. పశ్చిమవిహార్‌లోని ఢిల్లీ పబ్లిక్‌స్కూలు, కేంబ్రిడ్జ్ పాఠశాల సహా పలు విద్యాసంస్థలకు శుక్రవారం తెల్లవారుజామున బెదరింపు ఈమెయిల్స్ వచ్చాయి. అప్రమత్తమైన యాజమాన్యం వెంటనే ఢిల్లీపోలీసులకు ఫిర్యాదులు చేసింది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, బాంబు నిర్వీర్య దళంతో అక్కడకు చేరుకుని తనిఖీలు చేపట్టారు. ఇప్పటివరకూ ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈమెయిల్ ఎక్కడినుంచి వచ్చిందన్న దానిపై పోలీసులు ఆరాతీస్తున్నారు. మెయిల్ ఐపి అడ్రస్ ఎక్కడిదనే కోణంలోదర్యాప్తుచేస్తున్నారు. ఢిల్లీలో పాఠశాలలకు బెదిరింపులు రావడం వారంలో ఇది రెండోసారి. నాలుగురోజుల క్రితమే 40కిపైగా స్కూళ్లకు ఈ తరహా బెదిరింపులే వచ్చాయి. వాటిని పేల్చకుండా ఉండాలంటే 30వేల డార్లు ఇవ్వాలని ఆగంతకులు బెదిరించారు. అయితే అది నకిలీదని తర్వాత ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ ఏడాది ఆరంభంనుంచి ఢిల్లీఇతరప్రాంతాల్లో పాఠశాలలకు పలుమార్లు బాంబు బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక అక్టోబరులో రోహిణి ప్రాంంలోని ఒక సిఆర్‌పీఎఫ్ స్కూలు బయట బాంబుపేలుడు చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపింది.

# గగన్‌యాన్ కోసం మరో కీలక ఘట్టం

## సాలిడ్ మోటార్ సెగ్మెంట్ రూపకల్పన

## శ్రీహరికోటలో వేగంగా మానవ రహిత గగన్‌యాన్ ఏర్పాట్లు

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 13 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ గగన్‌యాన్ పనుల్లో మరింత వేగం పెంచింది. ఇస్రో శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు గగన్‌యాన్ కోసం ఏదో ఒక కార్యక్రమాన్ని చేపడుతున్నారు. తాజాగా గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం రూపొందిస్తున్న భారీ రాకెట్ ప్రయాణానికి సంబంధించి మొదటి సాలిడ్ మోటారును లాంచ్ కాంప్లెక్స్‌కు



అనుసంధాన భవనానికి గగన్‌యాన్ సాలిడ్ మోటారును తరలించిన దృశ్యం

తరలించారు. గతంలో ఎల్‌వీఎం3గా నిర్మాణం జరుపుకున్న మన మార్క్3 రాకెట్లను గగన్‌యాన్ కోసం హెచ్‌ఎల్‌వీఎం3 జి1గా రూపొందిస్తున్నారు. హెచ్ అంటే హ్యూమన్ జి1లో గగన్‌యాన్1 చేర్చి ఈ రాకెట్‌ను చకచకా రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా జనవరిలోనే మనుషులు లేకుండా గగన్‌యాన్‌ను ప్రయోగించడానికి శ్రీహరికోటలో రాకెట్ నిర్మాణం పనులు వేగం పుంజుకున్నాయి. ఈ రాకెట్‌కు మొదటి దశ అనుబంధంగా ఉండే సాలిడ్ మోటార్ సెగ్మెంట్‌ను హెచ్‌ఎంపిసి ప్రొడక్షన్ ప్లాంట్ నుంచి ఎఫ్‌ఇఎబి అనుసంధాన భవనానికి తరలించినట్లు ఇస్రో శుక్రవారం ప్రకటించింది. శ్రీహరికోటలోని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ జెండా ఊపి ఈ సెగ్మెంట్‌ను అనుసంధాన భవనానికి వెళ్లేందుకు అధికారికంగా ప్రారంభించారు.



# లోక్‌సభలో ప్రియాంక గాంధీ తొలి ప్రసంగంపై రాహుల్ ప్రశంస

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** వయనాడ్ ఎంపిగా గెలిచి లోక్‌సభలో తొలిసారి అడుగుపెట్టారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా. తాజాగా రాజ్యాంగంపై జరిగిన చర్చ సందర్భంగా సభలో ఆమె తొలి ప్రసంగం చేశారు. దీనిపై ఆమె సోదరుడు, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ స్పందించారు. తన తొలి ప్రసంగం కంటే ప్రియాంక స్పీచ్ బాగుందంటూ ప్రశంసలు కురిపించారు. చాలా విషయాలపై ఆమె అద్భుతంగా మాట్లాడారని అన్నారు. ప్రతి విషయాన్ని సమగ్రంగా వివరించారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్‌సభలో ప్రత్యేకచర్చ జరుగుతోంది. ఇందులో విపక్షాల తరఫున కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె అధికార బిజెపి, ఆరెస్సెస్‌పై ఘాటు విమర్శలు గుప్పించారు. ఒక వ్యక్తి కోసం 142 కోట్ల మంది ప్రయోజనాలను విస్మరిస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రయత్నించిందని, కానీ లోక్‌సభ ఫలితాలతో ఆ నిర్ణయంపై వెనక్కి తగ్గారని ఎద్దేవా చేశారు. రాజ్యాంగం అంటే సంఘ్ రూల్ బుక్ కాదని మండిపడ్డారు.

# ముగ్గురు శక్తిమంతమైన భారతీయ మహిళలు

## ఫోర్బ్స్ జాబితాలో వెల్లడి

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన వంద మంది మహిళల జాబితాలో ముగ్గురు భారతీయ మహిళలు చేరారు. కేంద్ర ఆర్థికమంత్రి బిజెపి సీనియర్ నాయకురాలు నిర్మలా సీతారామన్ ఈజాబితాలో 28వ స్థానంలో నిలిచారు. వాణిజ్యం, వినోదరంగం, రాజకీయాలు, విధాన రూపకల్పన, భారీ విరాళాలపరంగా వీరిని ఎంపికచేసింది. ఈ ముగ్గురు మహిళలు వారివారి రంగాల్లో అనితర సాధ్యమైన సేవలందించినట్లు ఫోర్బ్స్ ప్రకటించింది. ఇక ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పరంగా కీలకమైన పోర్టుఫోలియోలను చేపట్టారు. నాలుగు లక్షలకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థ ఉన్న భారత్‌కు ఆర్థికమంత్రిగా ఆమె మళ్లీ సారథ్యం వహిస్తున్నారు. జపాన్, జర్మనీలను కూడా దాటేసేవిధంగా జిడిపిని తీర్చిదిద్దే కృషిలో ఆమె కీలకంగా పనిచేసారు. 2027నాటికి మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా భారత్ ఉంటుందని ఫోర్బ్స్ అంచనా వేసింది. మహిళా సాధికారతపరంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, రుణపరపతి, ఆర్థిక అక్షరాస్యతను మహిళల్లో పెంపొందించే దిశగా ఆమె కృషిచేసింది. రాజకీయాల్లోకి రాకముందు సీతారామన్ యుకె, బిబిసి ప్రపంచ సేవల విభాగంలోను, బ్రిటన్‌లోని వ్యవసాయ ఇంజనీర్ల సంఘంలో కూడా సేవలందించారు. జాతీయ మహిళా కమిషన్‌కు సభ్యురాలిగా కూడా పనిచేసారు. ఇక ఫోర్బ్స్ జాబితాలో 81వ స్థానంలో రోష్ని నాడార్ మల్హోత్ర నిలిచారు. ఆమె ప్రస్తుతం హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఐటి సేవల సంస్థకు హెచ్‌సిఎల్ కార్పొరేషన్‌కు సిఇఒగా వ్యవహరిస్తున్నారు. 12బిలియన్ డాలర్ల సంస్థను ఆమె తండ్రి శివ్‌నాడార్ స్థాపించారు. కార్పొరేట్ లక్ష్యాలతోపాటు మల్హోత్రా శివనాడార్ ఫౌండేషన్‌కు ట్రస్టీగా కూడా ఉన్నారు. హ్యాబిటాట్స్ ట్రస్ట్ స్థాపించారు. జర్నలిజంలో కూడా ఆమెకు ప్రవేశం ఉంది. కెల్లాగ్‌స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఎంబిఎ డిగ్రీ తీసుకున్నారు. ఇక కిరణ్ మజుందార్ షా జాబితాలో 82వ స్థానంలో నిలిచారు. బయోటెక్నాలజీ రంగంలో ఆమె తనదైన ముద్ర వేసుకున్నారు. బయోకాన్ వ్యవస్థాపకురాలుగాను, బయో ఫార్మాస్యూటికల్ కంపెనీని 1978లో స్థాపించారు. అంతర్జాతీయ మార్కెట్లకు విస్తరించారు. ఆసియాలోనే అతిపెద్ద ఇన్సులిన్ ఉత్పత్తి సంస్థగా ఎదిగిన బయోకాన్ మలేసియాలో కూడా ఉత్పత్తి కేంద్రాలున్నాయి. భారత్‌లో అత్యంత విజయవంతమైన మహిళా పారిశ్రామికవేత్తగా ఎదిగారు. ఆమె భర్త జాన్‌షా గ్లాస్కో యూనివర్సిటీకి 7.5 మిలియన్ డాలర్లను విరాళం ఇచ్చారు. కరోనా వైరస్‌కు యాంటీబాడీ థెరఫీలపైనా కృషి జరుగుతోంది.

# దక్షిణ మధ్య రైల్వేకు రెండు ప్రతిభా పురస్కారాలు

## రైల్వే 69వ వారోత్సవాలు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 13,ప్రభాతవార్త:** భారతీయ రైల్వే 69వ జాతీయస్థాయి వారోత్సవ వేడుకలను ఈ నెల 21న నిర్వహించనున్నట్లు రైల్వే బోర్డు సంయుక్త కార్యదర్శి ప్రకటించారు. రైల్వే శాఖలో 2023-24ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభా సామర్థ్యాలను కనబరిచిన విభాగాలను గుర్తించి,ఎంపికైన విభాగాలకు ఈ నెల 21న న్యూఢిల్లీలోని ప్రగతి మైదానం,భారత్ మండపంలో జరిగే 69వ రైల్వే వారోత్సవ వేడుకలలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ విజేతలకు ప్రతిభా పురస్కారాలను ప్రధానం చేస్తారన్నారు.

**జాతీయ స్థాయి పురస్కారాలకు ఎంపికైన రైల్వేజోన్ విభాగాలు :** ఆరోగ్య సంరక్షణ సమగ్ర పురస్కారాన్ని సదరన్,నార్త్ వె స్టన్ రైల్వే కైవసం చేసుకోగా సెక్యూరిటీ పురస్కారాన్ని సదరన్ రైల్వే,సివిల్ ఇంజనీరింగ్ షీల్డ్‌ను దక్షిణ మధ్య రైల్వే,పశ్చిమ,సదరన్ రైల్వే జోన్‌లు సంయుక్తంగా,రోలింగ్ స్టాక్ షీల్డ్‌ను సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే,విద్యుత్ ఇంజనీరింగ్ షీల్డ్‌ను సెంట్రల్,తూరు ్ప కోస్తా రైల్వే జోన్‌లు సంయుక్తంగా, సిగ్నల్,టెలికాం షీల్డ్‌ను నార్థన్,సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వేలు సంయుక్తంగా, స్టోర్స్,ట్రాఫిక్ ట్రాన్స్‌పోర్టేషన్ షీల్డ్‌లను సెంట్రల్ రైల్వేలు,అకౌంట్స్,ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ షీల్డ్‌ను వెస్ట్ సెంట్రల్ రైల్వే,కమర్షియల్ షీల్డ్‌ను ఈష్టన్ రైల్వే,సివిల్ ఇంజనీరింగ్ నిర్మాణాలు విభాగం షీల్డ్‌ను సెంట్రల్,దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ సెంట్రల్ రైల్వే జోన్‌లు సంయుక్తంగాను, పర్సనల్ మేనేజ్‌మెంట్ షీల్డ్‌ను పశ్చిమ మధ్య రైల్వే,ఉత్తమ ఉత్పత్తి పురస్కారాన్ని ఆర్‌సిఎఫ్, సిఎల్‌డబ్ల్యూలు సంయుక్తంగా,పర్యావరణ, పరిశు భ్రత పరిరక్షణ షీల్డ్‌ను సెంట్రల్ రైల్వే, ఉత్తమ వర్క్‌షాప్ షీల్డ్‌ను సదరన్ రైల్వేలోని గోల్డెన్ రాక్ వర్క్‌షాప్,ఉత్తమ రన్నింగ్ రూమ్ పురస్కారాన్ని నార్త్ సెంట్రల్ రైల్వేలోని అలహాబాద్ రన్నింగ్ రూమ్‌కు,విక్రయ మేనేజ్‌మెంట్ షీల్డ్‌ను ఈష్టన్ రైల్వే,భద్రతాకు సంబంధించి లెవెల్ క్రాసింగ్,ఆర్‌ఓబి,ఆర్‌యుబి షీల్డ్‌ను పశ్చిమ రైల్వే,భద్రతా షీల్డ్‌ను ఈశాన్య రైల్వే, గోవింద్ వల్లభ్ పంత్ పురస్కారాన్ని ఈశాన్య ,సెంట్రల్ రైల్వేలు సంయుక్తంగా రైల్ మదత్ పురస్కారాన్ని ఈశాన్య రైల్వే,ఎన్‌ఎఫ్‌ఆర్ పురస్కారాన్ని పశ్చిమ రైల్వే జోన్‌లు దక్కించుకున్నాయి. జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పురస్కారాలను ఈ నెల 21న న్యూఢిల్లీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆయా రైల్వే జనరల్ మేనేజర్లకు, ఆయా విభాగాల సంబంధిత ప్రిన్సిపల్ ప్రధానాధికారులకు ప్రధానం చేస్తారు.

# టేస్ట్ అట్లాస్ వంటకాల్లో బట్టర్ చికెన్‌కు 12వ ర్యాంక్, హైదరాబాద్ బిర్యానీకి 31వ స్థానం

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** ప్రపంచ వ్యాప్తంగా టేస్ట్ అట్లాస్ అనే ఆహార రుచులు సర్వేచేసే సంస్థ ఎంపికచేసిన టాప్ 100 వంటకాల జాబితాలో భారత్ వంటకానికి 12వ స్థానం దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా నోరూరించే హైదరాబాద్ బిర్యానీ ఈ జాబితాలో 31వ ర్యాంకును మాత్రమే సాధించింది. ప్రపంచంలో అత్యధికశాతం ఎక్కువగా బట్టర్ చికెన్ ఇష్టపడతారు. టేస్ట్ అట్లాస్ అనే ట్రావెల్‌గైడ్;ఫుడ్ టేస్టింగ్ సంస్థ 2024-25కుగాను టాప్ 100 వంటకాలను విడుదలచేసింది. ప్రపంచంలోని వంద వంటకాల్లో కొన్ని భారతీయ రుచులు కూడా ఈసారి చేరాయి. ముర్గ్ మఖాని 29వ ర్యాంకులోను, హైదరాబాద్ బిర్యాని 31వ ర్యాంకులోను, చికెన్ 65, కీమా వంటివి 97వ స్థానం, వందవ స్థానంలో నిలిచాయి. భారత్ వంటకాన్ని 12వ స్థానంలో ఉంచినా టేస్ట్ అట్లాస్ విభిన్న భారతీయ రుచులను కూడా ప్రస్తావించింది. అమృత్‌సర్ కుల్చా , బట్టర్ గార్లిక్ నాన్, ముర్గ్ మఖని, హైదరాబాద్ బిర్యానీలను ప్రత్యేకించి ప్రస్తావించింది. కొలంబియా డిష్ లెచోనాకు ఫస్ట్‌ర్యాంకు లభించింది. పందిమాంసంతోపాటు పచ్చిబీన్స్, ఆకుపచ్చ ఆనియన్లు, మసాలాలు వేసి ఇటుకలు అమర్చిన పొయ్యిలో ఈ వంటకం చేస్తారు. కొన్ని గంటలపాటుచేసే ఈ వంటకానికి మొదటిస్థానం వచ్చింది. ఇటలీ పిజ్జా నాపోలేతానా,బ్రెజిల్ ఫిచాన్హా, అల్జీరియా రెచ్తా, థాయిలాండ్ ఫానెంగ్ కూర, అర్జంటీనా అసాదో, టర్కీ కోకర్ట్‌మేకెబాబ్, ఇండోనేసియా రావాన్, టర్కీ కాగ్‌కెబాబ్, ఇథియోపియాకు చెందిన టిబ్స్ వంటివి టాప్ పది కూరల జాబితాల్లో చేరాయి.



# సాగునీటి సంఘాల ఎన్నికలను బహిష్కరించిన వైఎస్సార్సీ

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో సాగునీటి సంఘాలకు జరుగుతున్న ఎన్నికలను అప్రజాస్వామికంగా నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా, ఈ ఎన్నికలు బహిష్కరిస్తున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. పార్టీ అధినేత వైయస్ జగన్ ఆదేశాల మేరకు, పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్లు, పార్టీ అన్ని జిల్లాల అధ్యక్షులతో పార్టీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వ తీరు దారుణంగా ఉందన్నారుసాగునీటి సంఘాల ఎన్నికల్లో ఆయా జిల్లాల్లో ప్రభుత్వ సూచనలతో అధికార యంత్రాంగం వ్యవహరించిన తీరును టెలి కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లాల నేతల నుంచి వచ్చిన స్పందన, వారి అభిప్రాయాలను పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్లారు. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్, ఈ సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న అత్యంత దారుణ వైఖరికి నిరసనగా, ఎన్నికలు బహిష్కరించాలని నిర్ణయించారు. కాన్ఫరెన్స్‌లో నేతలు ఏం చెప్పారంటే సాగునీటి సంఘాల ఎన్నికల్లో వైయస్సార్‌సీపీ పోటీ చేస్తున్న చోట్ల రెవెన్యూ, పోలీస్ యంత్రాంగాన్ని ప్రయోగించి, కూటమి ప్రభుత్వం దారుణంగా అధికార దుర్వినియోగంకు పాల్పడుతోంది. ఎన్నికల నిబంధనల ప్రకారం సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. అలాగే అడిగిన చోట్ల సీక్రెట్ బ్యాలెట్ ప్రకారం ఎన్నికలు జరపాల్సి ఉంటుంది. ఆ బాధ్యత ప్రభుత్వ యంత్రాగానిది. కానీ దానికి పూర్తి భిన్నంగా కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారుల ఏకపక్షంగా నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తున్నారు. ఈ ఎన్నికల్లో పాల్గొనాలని నిర్ణయించిన వైయస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలపై దౌర్జన్యాలకు దిగుతున్నారు. పోలీసులను ప్రయోగించి తప్పుడు కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. జిల్లాల్లో రెవెన్యూ అధికారులు ఎన్‌ఓసీలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. దాన్ని ప్రశ్నించిన పార్టీ నాయకులను, ప్రజా ప్రతినిధులను హౌస్ అరెస్టులు చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. కూటమి పార్టీలకు చెందిన వారు, తమకు గెలిచే అవకాశం లేకపోయినా, దౌర్జన్యంతో అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎలాగైనా సరే గెలవాలనే ఉద్దేశంతో రౌడీయిజానికి కూడా దిగుతున్నారు. వాటిని వెలుగులోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నించిన మీడియాపైనా దాడులకు దిగడం ద్వారా కూటమి ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలకు తెగబడుతోంది.




# విధ్వంసం నుంచి వికాసం వైపు

## ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్త :** ఆరు నెలల్లో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం చేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. రెండు రోజుల పాటు జరిగిన జిల్లా కలెక్టర్లు సదస్సు ముగిసిన సందర్భంగా ఆయన "ఎక్స్" వేదికగా స్పందించారు. ప్రభుత్వ పరిపాలనా లక్ష్యాలకు అనుగుణంగా నడిపే దిశలో అధికారులు మరింత పట్టుదలతో వ్యవహరించాలని అధికారులకు సూచించినట్లు చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం పునర్నిర్మాణంలో ఉద్యోగుల పాత్ర చాలా ఎక్కువగా ఉంటుంది. స్పీడ్ అప్ డూయింగ్ గవర్నెన్స్ పెరగాలి. మార్పు అనేది స్పష్టంగా కనపడాలి. మొదటి నుంచి హంగు ఆర్బాటాలు లేవు. రెడ్, గ్రీన్ కార్పెట్లు లేవు. ఎంత సింపుల్ గా ఉంటే ప్రజలు అంత అభినందిస్తారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందన ఉండాలి. సమస్యల పరిష్కారమే ముఖ్యం. సవాళ్లను అవకాశాలుగా మార్చుకోవాలి. ప్రజలు సమస్యలతో మీ దగ్గరకు వస్తున్నారంటే ఎక్కడో మన పరిపాలనలో లోపాలు ఉన్నాయి. నాన్ ఫైనాన్షియల్ సమస్యల్ని పరిష్కారం అవ్వాలి. ఒక వేళ పరిష్కారం కాకపోతే ఎందుకు అవ్వలేదో రికార్డులో పెట్టాలి. నిజమైన అర్హులకు ఫైనాన్షియల్ సమస్యలు పరిష్కారం అవ్వాలి. అన్ని కార్యక్రమాలకు నిధలు అవసరం లేదు...సంకల్పం ముఖ్యంప్రభుత్వంలో ఇంకా గుక్క తిప్పుకోలేని ఇబ్బందులు ఉన్నాయి. కాని మనకు ఆత్మస్థైర్యం ఉంది. సూపర్ సిక్స్ లో కొన్ని అమలు చేశాం. ఇంకా కొన్ని అమలు చేయాల్సి ఉంది. విధుల్లో వినూత్నంగా ఆలోచన చెయ్యాలి...ఇన్నోవేషన్ కనిపించాలి. అన్న క్యాంటీన్, పెన్షన్లు, దీపం, డీఎస్సీలు అమలు చేశాం. పనులు చేయడం ఒక ఎత్తు అయితే దానిని ప్రజల్లోకి తీసుకోవాలి. మీ దగ్గరకు ఎవరు వచ్చినా కలిసిలే రిసెప్షన్ సెంటర్ పెట్టాలి. మనం ప్రజా సేవకులమే గాని పెత్తందారులు కాదు. ప్రతి నెల మొదటి తారీఖుకున ప్రజల సేవలో కార్యక్రమం పెట్టాం. మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని పెట్టుకున్నాం. 25 పాలసీలు ఇప్పటికే ఇచ్చాం. అవసరమైతే మరో 5 పాలసీలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. వాట్సప్ గవర్నెన్స్ పటిష్టంగా అమలు చేద్దాం. సాంకేతికతను ఉపయోగించుకొని మెరుగైన ఆలోచనలు చేయాలి. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. తప్పు చేసిన వాళ్లు మళ్లీ తప్పు చేయాలంటే భయపడేలా చేసి రెవిన్యూ సమస్యలన్నింటిని పరిష్కరించాలి. లా అండ్ ఆర్డర్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ఎవ్వరిని వదిలి పెట్టకూడదు. మద్యం, శాండ్ పాలసీలో చాలా స్పష్టత ఇచ్చాం. గంజాయిని అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. వైద్య రంగంలో రియల్ టైం మానిటరింగ్ చేస్తున్నాం. రేషన్ బియ్యం అక్రమ రవాణాకు ఎట్టిపరిస్థితుల్లో చెక్ పెట్టాలి. స్మగ్లర్లు ఎంత పెద్ద వాళ్లు ఉన్నా ప్రక్షాళన జరగాలి. అగ్రికల్చర్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. రైతులకు ఏ ఒక్క సమస్య రానివ్వకుండా చూడాలి. ఇరిగేషన్ ప్రాజెక్టుల్నింటిని పూర్తి చేస్తాం. వంశధార పోలవరానికి కనెక్టవిటీ ఇస్తే గేమ్ చేంజర్ అవుతుంది. గోదావరి నుంచి బనకచర్లకు నీళ్లు తీసుకువెళతామని తెలిపారన్నారు.

# నాకు అలాంటి మిత్రుడు ఉండటం సంతోషం : సిఎం చంద్రబాబు

## - పవన్ మాటలను జీవితంలో మర్చిపోలేను..



**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను జీవితంలో ఎన్నటికి మరిచిపోలేనన్నారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. అటువంటి మిత్రుడు తనకు ఉండటం అత్యంత సంతోషం కలిగించే విషయం అన్నారు. విజయవాడలో నిర్వహించిన స్వర్ణాంధ్ర–2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. విజన్ డాక్యుమెంట ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించిన సందర్బంలో ఆయన పవన్ గురించి ప్రత్యేకంగా ప్రసంశించారు. నాకేం వస్తుంది అని కాకుండా రాష్ట్రానికి ఏం మేలు జరుగుతుంది అని ఆలోచించి పవన్‌కళ్యాణ్ నాకు మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో పూర్తిగా సహకరించారు. ఇలాంటి ఒక మంచి మిత్రుడు ఉండటం చాలా సంతోషదాయకం. నేను చాలా ఎన్నికలు చూశాను కాని...2024 ఎన్నికలకు ఒక ప్రత్యేకత ఉంది. 1978 నుండి నేను ప్రత్యక్షంగా ఎన్నికల్లో భాగస్వామినయ్యాను. అనేక ఎన్నికల్లో పోటీ చేశాను. కాని 2024లో 93 శాతం సక్సెస్ రేటుతో, 57 శాతం ఓట్లు పడిన ఏకైక ఎన్నికలు నా జీవితంలో మొదటిసారి చూసాను. ప్రజల్లో ఆనాడు ఉన్న వాస్తవ పరిస్థితులను పవన్ కళ్యాణ్ అప్పుడే గమనించి ఒక మాటన్నారు. ఆ మాట నేనెప్పుడూ కూడ మర్చిపోలేను. ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యతిరేక ఓట్లు చీలడానికి వీల్లేదు. కలిసి ఉంటే బలముంటుంది. కలిసి పనిచేద్దాం అని స్పష్టమైన వైఖరి ప్రదర్శించి, ఆ మేరకు కలిసి నడిచిన వ్యక్తి పవన్ కళ్యాణ్. 2014 లోనూ, 2024 లోనూ చూశాను. రాజకీయాల్లో నాకు ఎంతో అనుభవం ఉంది. నాలుగోసారి ముఖ్యమంత్రిని. చేస్తున్నాను, అయినప్పటికి గత ప్రభుత్వ హయాంలో ఎందుకంత విధ్వంసం జరిగిందో నాకు అర్థం కాలేదు. అన్ని ఇబ్బందులు ఎదుర్కొని, ఒక్కొక్క అడుగు వేస్తూ రాష్ట్ర పునర్నిర్మాణం చేస్తున్నాం. కూటమి పాలనకు ఆర్నెల్లు పూర్తయిన వెంటనే...విజన్ 2047 డాక్యుమెంట్నుఉ తీసుకువచ్చి తెలుగుజాతిని భారతదేశానికి అంకితం చేశామంటే అది మా అకుంఠిత దీక్షకు నిదర్శనం. ఇవాళ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే ఒక శక్తివంతమైన దేశంగా తయారవుతోంది. 2047లో మనం 100 ఏళ్ళ స్వాతంత్ర్య దినోత్సవ వేడులకు జరుపుకుంటుంది. అప్పటికల్లా మన దేశం ప్రపంచంలో ఒక అగ్రదేశంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో వికసిత భారత్–2047 కార్యాచరణను ప్రధాని మోడీ రూపొందించారు. ఆ మేరకు లక్ష్యాలను నిర్ధేశించుకొని ముందుకు పోతున్నారు. అందులో భాగంగానే మనం ఈ రోజు స్వర్ణాంధ్ర–2047 విజన్ డాక్యుమెంట తీసుకువచ్చాం. మోడీ, మనందరి ఆలోచన భారత్ ప్రపంచంలోనే నెంబర్‌వన్‌గా ఉండాలి.

# కుమారుడి ఆత్మహత్యకు కారణమైన వైఎస్సార్సీనేతలపై చర్యలు తీసుకోవాలి

## - మంత్రి లోకేష్ ప్రజాదర్బార్‌లో ప్రజల విన్నపాలు

**మంగళగిరి,డిసెంబర్ 13,ప్రభాతవార్త :** పెన్షన్ మంజూరు చేయాలని, ఉదో ్యగ, ఉపాధి అవకాశం కల్పించాలని, వైద్య సాయం అందించాలని, కబ్జాదారుల నుండి తమ భూములను కాపాడాలంటూ విద్య, ఐటిశాఖల మంత్రి నారా లోకేష్‌ను కలసి ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఉండవల్లిలోని నివాసంలో 51వ రోజు మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్‌కు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. మంత్రి లోకేష్‌ను స్వయంగా కలసి తమ సమస్యలు విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. వేధింపులతో తన కుమారుడి ఆత్మహత్యకు కారణమైన వైసిపి నాయకులపై చర్యలు తీసుకొని, తనకు న్యాయం చేయాలని శ్రీసత్యసాయి జిల్లా బుక్కపట్నానికి చెందిన ఎం.ఓబులమ్మ మంత్రి నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తిచేశారు. వైసీపీ నాయకుడు ఈదరపల్లి రామ్మోహన్ వేదింపుల కారణంగా తన కుమారుడు మేకల గౌతమ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నిందితుడిపై బుక్కపట ్నం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం, అయితే కేసు ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో కుటుంబ సభ్యులను అంతమొందిస్తామంటూ రామ్మోహన్ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. పోలీసుల దృష్టికి తీస్కెళ్ళగా...నామమాత్రపు చర్యలతో సరిపెడుతున్నారు. వైసీపీ హాయాంలో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానంటూ రూ.5లక్షల వసూలు చేసి మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలంటూ ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరు మండలం గోపాలపురానికి చెందిన ఓర్సు జగదీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. కోవిడ్ సోకిన తన తండ్రికి వైద్యఖరు ్చలకోసం ఉన్న భూమిని విక్రయించి ఆయనను బతికించుకున్నామని, ఏ ఆధారంల లేని తనకు తిరువూరు మండలం చౌటుపల్లికి చెందిన కొంగల ప్రసాద్ అనే వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించడంతో అప్పుచేసి రూ.5లక్షల చెల్లించానని ఆవేదన వ్యక్తంచేశారు. మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరు పరిధిలోని జగనన్నకాలనీకి బైపాస్ కనెక్టివిటీ రోడ్డు నిర్మాణంతో పాటు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కాలనీవాసులు మంత్రి నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. కాలనీకి సరైన రహదారి లేక ప్రజలు ఇబ ్బందులు పడుతున్నారని, సకాలంలో వైద్యం కూడా అందక ఇటీవల ముగ్గురు వ్యక్తులు మరణించిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. తాగునీటి సరఫరాతో పాటు కాలనీలో అంతర్గత రహదారులు, డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశీలించి కాలనీలో తగిన మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

# రైతులను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం

## విధానమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ

**విశాఖపట్నం, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న నీటి సంఘాల ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు విధానమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ తెలియజేశారు. శుక్రవారం ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నీటి సంఘాల ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరగడంలేదని ఆరోపించారు. ఎన్నికల్లో పోటీ చేసేవారు విధిగా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందుపరచాలని, ఈ సర్టిఫికెట్లను వైసీపీ అభ్యర్థులకు ప్రభుత్వం ఇవ్వడం లేదని ఆయన అన్నారు . ఈ ఎన్నికలు ఏకపక్షంగా జరుగుతున్నాయని బొత్స ఆరోపించారు. ఈ ఎన్నికల్లో పోలీసులు ఎందుకు జోక్యం చేసుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికలను కూటమి ప్రభుత్వం అపహాస్యం చేస్తున్ననందు వలన ఈ ఎన్నికలను తాము బహిష్కరిస్తున్నామని బొత్స వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలల అయినప్పటికీ రైతుల సమస్యలను పట్టించుకోలేదని ఆయన అన్నారు. రైతులకు ఇప్పటివరకు గిట్టుబాటు ధర ప్రకటించలేదని, భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించలేదని, రైతులకు ఎటువంటి భరోసా కూడా ఇవ్వలేకపోయిందని ఆయన అన్నారు. ధాన్యం సేకరణలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని బొత్స విమర్శించారు. ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉందన్న సాకుతో మిల్లర్లు తక్కువ ధరకుకు కొంటున్నారని, దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చే విషయంలో ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. తమ ప్రభుత్వ హయాంలో రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వారికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించమని, ఈ ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసిందని ఆయన విమర్శించారు. తమ ప్రభుత్వంలో రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చెల్లించేదని, కూటమి ప్రభుత్వం మాత్రం క్రాప్ ఇన్సూరెన్స్ రైతులే భరించుకోవాలని చెప్పటం శోచనీయమని బొత్స అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం సేకరణకు పకడ్బందీ చర్యలు తీసుకుందని ఆయన చెప్పారు. రైతు సమస్యలపై శుక్రవారం తమ పార్టీ నిర్వహించిన ఆందోళన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం అయ్యాయని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులను ఆదుకోవాలని బొత్స డిమాండ్ చేశారు. ఖిఅవంతికిఖి ఏ అవసరం ఉందో పార్టీ మారారు!మాజీ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు పార్టీ మారిన అంశాన్ని విలేకరులు ఈ సందర్బంగా ప్రస్తావించగా ఆయన తన అవసరాల కోసం పార్టీ మారి ఉంటారని బొత్స సత్యనారాయణ అన్నారు.

వైసిపి పార్టీలో కార్యకర్తలకు స్వేచ్ఛ లేదని అవంతి చేసిన వ్యాఖ్యలపై బొత్స స్పందిస్తూ మూడు రోజుల కిందట వరకు పార్టీలో ఉన్న స్వేచ్ఛ, పార్టీ మారగానే స్వేచ్ఛ లేదని వ్యాఖ్యానించటం సరికాదని బొత్స సత్యనారాయణ హితవు పలికారు. అల్లు అర్జున్ అరెస్టు తొందరపాటు చ!యఅల్లు అర్జున్ అరెస్టుపై బొత్స సత్యనారాయణ స్పందించారు. ఆయన అరెస్టుపై తెలంగాణ ప్రభుత్వం తొందరపాటు చర్యలు తీసుకుందని, ఈ విషయంలో ప్రభుత్వం పెద్దలు సంయమనం పాటించాల్సిందని అన్నారు. ఏదైనాప్పటికీ అల్లు అర్జున్ అరెస్టును తాను తీవ్రంగా ఖండిస్తున్నామని బొత్స పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్యే ధర్మ శ్రీ పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతు వినోద్‌కుమార్ మృతి

**గుడ్లూరు, (నెల్లూరు)డిసెంబర్ 13, ప్రభాతవార్త** మండల పరిధిలోని చేవూరు గ్రామంలో పరిశ్రమల శాఖ డిప్యూటీ కలెక్టర్ టి.పద్మావతి నిర్లక్ష్యం కారణంగా తమ భర్త మృతి చెందారని మృతుని భార్య మౌనిక ఆరోపించారు. వివరాలు ప్రకారం రామాయపట్నం పోర్టు అనుసంధానంగా పరిశ్రమల అభివృద్ధి కోసం చేవూరు రైతుల వద్ద నుండి భూములు ప్రభుత్వం 3 సంవత్సరాల నుండి సేకరించింది. ఇందులో భాగంగా చేవూరు గ్రామానికి చెందిన నక్కల వినోద్ కుమార్(35) తన భూమిని 5.47 సెంట్లు



ప్రభుత్వానికి ఇవ్వడానికి ఒప్పుకున్నారు. 2.22 సెంట్లు భూమికి నష్టపరిహారం చెల్లించారు. ఈ పక్రియ జరిగేటప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు వచ్చారు. దీనిలో చేవూరు గ్రామంలోని లోకల్ నాయకుల వ్యతిరేకత వలన నక్కల వినోద్ కుమార్ ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం జెండా కప్పుకున్నారు. దీంతో అప్పుడు ప్రజాప్రతినిధులు తమ భూములుకి సంబంధించిన నష్టపరిహారం ఇవ్వకుండా డిప్యూటీ కలెక్టర్ టి.పద్మావతి మీ ఒత్తిడి తేవడంతో ఆమె వినోద్ కుమార్ భూములకు నష్టపరిహారం ఇవ్వలేదని వినోద్ కుమార్ వాట్సప్ గ్రుగూపుల్లో తన చావుకి జాయింట్ కలెక్టర్ పద్మావతి కారణమని వాట్సప్ గ్రూపుల్లో గత 15 రోజుల నుండి వైరల్ అవుతూనే ఉంది. అయితే ఏ అధికారి గానీ, ఏ ప్రజా ప్రతినిధులు కాని ఈ విషయంపై పట్టించుకోలేదు. దీంతో వినోద్ కుమార్ మనస్థాపానికి గురై తన పరిస్థితి ఇంతేనేమోనని శుక్రవారం తెల్లవారుజామున ఉరి వేసుకుని మృతి చెందారు. ఇతనికి భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ చేవూరు వినోద్ కుమార్ గృహానికి చేరుకుని వినోద్ కుమార్ మృతదేహానికి నివాళులర్పించారు. పరిశ్రమల కోసం భూములు ఇస్తే పరిహారం ఇవ్వలేదంటూ మనస్థాపంతో మృతి చెందిన నక్కల వినోద్ కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. వినోద్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కుమార్తె లాస్య, కుమారుడు మోహన్ కృష్ణలను ఎన్టీఆర్ స్కూల్లో చేర్పించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పరంగా రావాల్సిన నష్టపరిహారాన్ని అందజేస్తామన్నారు. అధికారులు తప్పిదం ఉంటే చర్యలు తీసుకుంటామని ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు లోకేష్ దృష్టికి తెలియజేశామని అంతే కాకుండా పార్టీ కూడా అండగా ఉంటుందన్నారు.

# స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ మహోత్సవాన్ని పురస్కరించుకుని సాంస్కృతిక ఉత్సవాలు

**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ మహోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్క ృతిక శాఖ ఆధ్వర్యంలో విజయవాడ నడిబొడ్డున ఉన్న ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర 2047 విజన్ శుక్రవారం అంగరంగవైభవంగా జరిగింది. రాష్ట్రంలోని నలుమూలల నుంచి వేల సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భాంగా సభా కార్యక్రమానికి ముందుగా వీక్షకులను ఉత్సాహపరచడానికి రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్క ృతి సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్క ృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళకారులు ప్రదర్శించిన ప్రదర్శనలు వీక్షకుల మనస్సులను దోచాయి. గణేష్ వందనం కూచిపూడి నృత్యంతో ప్రారంభమైన సాంస్క ృతిక ప్రదర్శనలు దాదాపు 2గంటలకు పైగా సాగాయి. రమణ, రాజేష్ ల బృందం రూపొందించి ఆలపించన విజన్ 2047పై పాటలు ఆకట్టుకున్నాయి. అలాగే వ్యవసాయం థీమ్ తో పది మంది కూచిపూడి నృత్య కళాకారులు చేసిన కూచిపూడి నృత్యం ప్రేక్షకులను అలరించింది. ఇక పేదరికంపై 12 మంది బృంద సభ్యులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం వీక్షకులను అలరించింది. ఇక మిమిక్రీ బాబూరావు చేసిన మిమిక్రీకి ఆహుతుల చప్పట్లతో ప్రాంగణం మార్మోగిపోయింది.

# శ్రీకాళహస్తిలో శాస్త్రోక్తంగా కృత్తికా నక్షత్ర పూజలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలోశుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా కృత్తికా నక్షత్ర పూజలను నిర్వహించారు. ఆలయ ఇఓ వి ఆదేశాలతో ఎఇఓ లోకేష్‌రెడ్డి హాజరు కాగా ఆలయ పారోహితులు అర్ధగిరి ప్రసాద్ పూజలు నిర్వహించారు. ప్రతిఏటా ఆలయంలో కృత్తిక నక్షత్రం సందర్భంగా జ్వాలా తోరణం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆలయంలో ఉదయం నుంచి నిరంతర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి ఆలయంలో శాస్త్రోక్తంగా, స్థానిక సంప్రదాయ ఆచారాల మేరకు అమ్మవారి గర్భగుడి ఎదురుగా బాల దీపాలు నిర్వహించారు. హోమాలు జరిపి ఆలయంలో ఊరేగింపు జరిపి దీపాలను అమ్మవారి ఆలయంలో భద్రపరచారు. ఆ దీపాలతో రాత్రి ఆలయంలో జ్వాలా తోరణాన్ని వెలిగించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే జ్వాలాతోరణానికి సంబందించిన పూజలు శుక్రవారం ఉదయం ఆలయంలోని నంది మండపం ఎదురుగా నిర్వహించారు. ఓ వైపు అధికారులు, అభిషేక గురుకుల్ వరదా గురుకుల్, ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, నిరంజన్ గురుకుల్ సారధ్యంలో పూజలు నిర్వహించారు. తమిళనాడుకు సరిహద్దుల్లో ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆ రాష్ట్రానికి సంబంధించిన కొన్ని సంప్రదాయాలు ఆచారాలు అమలు చేస్తుంటారు. శివయ్యను జ్వాలాతోరణంగా ఏర్పాటు చేసి అగ్గితో ఆరాధించే ఒక సంప్రదాయం ఉంది.

# బీజాపూర్‌లో ఎదురుకాల్పులు

## ఇద్దరు మావోయిస్టులు మృతి

**చర్ల, డిసెంబరు 13, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేడ్ర అటవి ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారని బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. నేంద్ర అడవుల్లో పెద్ద సంఖ్యలో నక్సల్స్ ఉన్నట్లు నిఘా వర్గాలు బీజాపూర్ జిల్లా పోలీ సులకు సమాచారం అందించారు. దీంతో పోలీ సు అధికారులు సిఆర్ పిఎఫ్ బస్తర్ ఫైటర్స్ ఉమ్మడి బృందాన్ని సెర్చ్ ఆపరేషన్ కోసం పంపారు. కూబింగ్ ఆపరే షన్ చేపట్టిన భద్రతా బలగాలకు మావో యిస్టులు తారస పడటంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ప్రాంతంలో



అడపదడపా కాల్పులు జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. ఎదురుకాల్పుల్లో మృతిచెందిన కవ్వాసి హంగా సొమద కల్ములపై బాసగూడ పోలీస్‌స్టేషన్‌లో మూడు కేసులు నమోదయ్యాయన్నారు. సొమదా కల్ముపై ఆవుపల్లి పోలీసుస్టేషన్‌లో శాశ్వత వారెంట్ పెండింగ్‌లో ఉండగా అతనిపై లక్ష రివా ర్డు ఉందని కాగా తిమ్మాపూర్ అంగన్‌వాడీ కార్య కర్త హత్య ఘటనలో ప్రవేయం ఉందన్నారు. ఎన్ కౌంటర్ అనంతర ఆ ప్రాంతంలో గాలించిన భద్రతా బలగాలకు 12 బోర్ సింగిల్ షాట్‌గన్ కంట్రీమేట్ గన్ 5 కిలోల టిఫిన్ బాంబ్ ప్రింటర్ పర్స్ మావోయిస్టు యూనిఫాం వైర్‌లెస్ సెట్ బ్యాటరీలు సాహిత్య పుస్తకాలు ఇతర వస్తువులు లభించినట్లు ఆయన తెలిపారు.

# వలస కార్మికుల ఆస్తిపై కేటుగాళ్ల కన్ను

## చనిపోయినట్టు నకిలీ ధ్రువపత్రం సృష్టి

## దర్జాగా ఫోర్జరీ డాక్యుమెంట్లు

## హైదరాబాద్ ముఠాను అరెస్టుచేసి

## రిమాండుకు తరలించిన పోలీసులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, డిసెంబరు 13 :** వలస కార్మికుల ఆస్తిపై కన్నేసిన ఆ కేటుగాళ్లు ఎలాగైనా దానిని స్వాధీనం చేసుకోవాలనుకున్నారు. ఆన్‌లైన్‌లో రికార్డులు చూసి ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కావడంతో వారిపని సులువుగా జరిగిపోతుందని భావించారు. ఇంకేముంది పథకం ప్రకారం తమ ప్లాన్‌ను అమలుచేసి ఆస్తిని కొల్లగొట్టే ప్రయత్నంలో సఫలీకృతమయ్యారు. ఇందుకు బ్రతికున్న వ్యక్తి చనిపోయినట్లు నకిలీ ధృవపత్రం తయారు చేశారు. అంతేకాదు వారసత్వపు ధృవపత్రాన్ని తయారుచేసి దర్జాగా రిజిష్టరు చేసుకున్నారు. ఏళ్ళ తరువాత అసలు యజమానికి విషయం తెలిసి పోలీసులను ఆశ్రయించడంతో నిందితులు కటకటాల పాలైన సంఘటన షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శుక్రవారం షాద్‌నగర్ పట్టణ సి.ఐ విజయ్ కుమార్ ఈ కేసుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. బిహార్ రాష్ట్రానికి చెందిన కిరణ్ తివారి అనే మహిళ తన భర్త, కుమారునితో కలసి ఫ్యాక్టరీలలో పనిచేస్తూ పట్టణంలోని ఆర్.టి.సి కాలనీలో నివాసం ఉంటుంది. కష్టపడి పనిచేసి సంపాదించిన సొమ్ముతో 2013 సంవత్సరంలో ఫరూఖ్‌నగర్ మండలంలోని కమ్మదనంలో గల బిల్డింగ్ బ్లాక్స్ వెంచర్‌లో 133 గజాల ప్లాట్ కొనుగోలు చేసింది. అయితే ఆన్‌లైన్‌లో రికార్డులు తనిఖీ చేసిన కాళీకమాన్, చార్మినార్ ప్రాంతానికి చెందిన నిరుడ గోపాల్ ఎలాగైనా ఆ ఆస్తిని కాజేయాలనుకున్నాడు. వెంటనే కిరణ్ తివారి మరణించినట్లు నకిలీ డెత్ సర్టిఫికెట్ తయారు చేయించాడు. అంతే కాకుండా కిరణ్ తివారి అనే మహిళకు వారసులు లేరని వారసత్వపు హక్కు తన భర్త దీపక్ కుమార్ తివారి చెందుతాయని లీగల్ హేర్ సర్టిఫికెట్‌ను సంపాదించాడు. ఇక ప్లాట్‌కు సంబంధించి ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయాయని మీసేవలో ధరఖాస్తు చేసిన రశీదును చూపిస్తూ 2021లో అశోక్ అలియాస్ టిల్లు అనేవ్యక్తిని దీపక్ కుమార్ తివారిగా చూపిస్తూ అతను అమ్మినట్లుగా నిరుధ గోపాల్ తన పేరు పై ప్లాట్‌ను సేల్‌డీడ్ చేసు కున్నారు. ఆ తరువాత 2022లో నిరుధ గోపాల్ తన అనుచరుడైన చార్మి నార్ ప్రాంతానికి చెందిన దర్గా గోపేశ్వర్ పేరుపై మరోసారి ప్లాటు రిజిష్టరు చేశాడు.

కుటుంబ అవసరాల నిమిత్తం ప్లాటు అమ్మకం చేయాలని బావించిన బాధితురాలు కిరణ్ తివారి విషయాన్ని ఆలస్యంగా తెలుకుని 2023 సెప్టెంబర్ నెలలో షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి పిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించారు. ఈ నెల 5వ తేదిన నిరుధ గోపాల్‌ను అరెస్టు చేయడం జరిగిందని, అతడు ఇచ్చిన సమాచారం మేరకు అతని అనుచరుడైన గోపేశ్వర్‌ను గురువారం అరెస్టు చేయగా టిల్లు ఆచూకీ లభించలేదన్నారు.



## సచివాలయ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

### పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త :** సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో శుక్రవారం సెక్రటేరియట్ చర్చిలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ అనిల్, క్రిస్టియన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, క్రిస్టియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రదర్ అనిల్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆశీర్వచనం ఇచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ లోక కల్యాణం కోసం అందరూ సుఖంగా ఉండాలనీ, ఏసు ప్రభువు కీర్తనలు ప్రవచనాలు, ఆలోచనలతో ముందుకు పోవాలని ఆకాంక్షించారు. త్యాగానికి మారుపేరుగా సమాజంలో క్షమాగుణం ఉండాలి అందరికీ మారుపేరుగా ఏసు ప్రభువు నిలిచారని పేర్కొన్నారు. ప్రార్థనా మందిరాల దేవాలయాలు వాళ్ల భావాలకు స్వేచ్ఛగా అందరినీ సమానంగా చూసుకునే సెక్యులర్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమనీ, పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. రైతులు పాడి పంటలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సస్యశ్యామలంగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ఆకాంక్షించారు.

## ప్రభుత్వం ఆధ్వర్యంలో 26న ఆంగ్లో ఇండియన్ క్రిస్మస్ వేడుకలు

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఆంగ్లో ఇండియన్ సంక్షేమ అసోసియేషన్ సంయుక్తంగా డిసెంబరు 26న క్రిస్మస్ వేడుకలు నిర్వహించబోతున్నట్లు అసోసియేషన్ నాయకులు ఐక్రిస్టీన్ లాజరెస్, కార్మెల్ తెలిపారు. గాంధీభవన్‌లో శుక్రవారం ఆ ప్రతినిధులు మాట్లాడుతూ వేడుకలు జరుపుకోవడానికి సహకరిస్తున్నం దుకు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క ఐఎసిసిసి మైనార్టీ సెల్‌వైస్ చైర్మన్ అనిల్ థామస్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్‌జాన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రామిక మహిళ అంటే అంత చులకనా?

### తెలంగాణతల్లి రూపాన్ని మార్చింది మీరే

### రాష్ట్ర మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** ఢిల్లీలో లిక్కర్ దందాచేసి తెలంగాణ మహిళల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టిన కల్వకుంట్ల కవిత తెలం గాణ తల్లి రూపం విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుచేటని రాష్ట్ర మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి అన్నారు. తెలంగాణ కోసం ఎంతోమంది ప్రాణాలు కోల్పోతే వచ్చిన తెలంగాణలో రాజబోగాలు అనుభవించినది కెసిఆర్ కుటుంబం కదా అని ఆమె ప్రశించారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. జాగృతి పేరుతో మీటింగ్‌పెట్టి ప్రభుత్వంపై కవిత చేస్తున్న విమర్శలు చూస్తే గురువింద సామెత గుర్తొస్తుందని విమర్శించారు. నీలాగా బతుక మ్మను రాజకీయ బతుకుదెరువు కోసం వాడుకోవటం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్న అమరుల కుటుంబాలను ఏనాడైనా పరామర్శించారా? అని శోభరాణి ప్రశ్నించారు. సగటు తెలంగాణ శ్రామిక మహిళ రూపంలో ఉన్న తెలంగాణ తల్లిని అవమానిస్తున్నారా? అని ధ్వజమెత్తారు. శ్రామికరూపం అంటే ఎందుకంత చులకనా అని ఆమె ప్రశ్నించారు. మొదట తెలంగాణ తల్లి రూపాన్ని మార్చింది బిఆర్‌ఎస్ నాయకులే అని ఆమె అన్నారు. తెలంగాణ గడీల ముందు బహుజనులను బతుకమ్మను ఆడించిన చరిత్ర మీది అని కవితపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయుడిపై ఫోక్సో కేసు నమోదు

### విద్యార్థినులపై అసభ్య ప్రవర్తన.. పోలీసులకు ఫిర్యాదు



కిష్టయ్య (ఫైల్)

**ధారూరు, డిసెంబరు 13, ప్రభాతవార్త:** విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు విషయం పాఠకులకు విదితమే. ఈ విషయమై విద్యార్థినుల తల్లిదండ్రులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. తల్లి దండ్రులు ఫిర్యాదులో తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని స్టేషన్ ధారూర్ గ్రామంలో మంగళవారం ప్రాథమిక ఉన్నత పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థినులను తయారుచేస్తుండగా తాము స్కూలుకు వెళ్లమని భీష్మించుకు కూర్చున్నారు.

ఎందుకు పాఠశాలకు వెళ్లరని తల్లిదండ్రులు ఆరా తీశారు. పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న గొల్ల కిష్టయ్య మద్యం సేవించి, స్కూల్‌కు వచ్చి విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తి స్తున్నాడని, విద్యార్థినులపై ఎక్కడపడితే అక్కడ చెయ్యి వేయడం, పలురకాలుగా ఇబ్బందులు పెట్టేవాడని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లగా, అక్కడి నుంచి కిష్టయ్య వెళ్లిపోయాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారు. తల్లి దండ్రుల ఫిర్యాదు మేరకు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై వేణుగోపాల్‌గౌడ్ తెలిపారు. ఉపాధ్యాయుడు ఇంకా ఎవరైనా విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించాడా..అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయుడు గురించి పోలీసులు గాలిస్తున్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య.

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 441

**హైదరాబాద్ (బేగంపేట) డిసెంబరు 13, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పులే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 441 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖకు సంబంధించి 110 దరఖాస్తులు, మైనార్టీ సంక్షేమ శాఖకు సంబంధించి 76, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 71, విద్యుత్ శాఖకు సంబంధించి 57, హోంశాఖకు సంబంధించి 23, ఇతర శాఖలకు సంబంధించి 104 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# గాలి నాణ్యత క్షీణిస్తే ఆరోగ్య సమస్యలు

### కాలుష్య నియంత్రణకు అన్ని శాఖలు సహకరించాలి

### మంత్రి కొండా సురేఖ పిలుపు

**హైదరాబాద్ డిసెంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణలో కాలుష్య నియంత్రణ మండలి చేపట్టే కార్యక్రమాలకు సంబంధిత అన్ని శాఖలు సహకరించాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలోని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌పై సుదీర్ఘ సమీక్ష సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, టిజి పిసిబి మెంబర్ సెక్రటరి రవి, సిఈఈ రఘు, జెసిఈఎస్ సత్యనారాయణతో పాటు పలు శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి వ్యక్తికి ఆరోగ్యంగా జీవించే హక్కు ఉన్నదనీ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అనేక కార్యక్రమాలను చేపడుతున్నదని చెప్పారు. దేశవ్యాప్తంగా 131 అత్యంత కాలుష్య నగరాలను గుర్తించగా, తెలంగాణ నుంచి హైదరాబాద్, నల్గొండ, సంగారెడ్డిలను గుర్తించారని అధికారులు మంత్రికి వివరించారు. పీఎమ్ 10 ప్రమాణాలను వరుసగా 5 సంవత్సరాల పాటు మించి పోయినందున తెలంగాణ నుంచి ఈ నగరాలను నాన్ అట్టెయిన్‌మెంట్ నగరాల జాబితాలో చేర్చినట్లు అధికారులు స్పష్టం చేశారు.

పిఎం 10 లెవల్స్‌ను 30 నుంచి 40 శాతానికి తగ్గించే లేదా జాతీయ ప్రమాణాల ప్రకారం 60 మైక్రోగ్రామ్ క్యూబిక్ మీటర్ సాధించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు మంత్రికి వివరించారు. ఎక్కడ పడితే అక్కడ చెత్తచెదారాన్ని ఇష్టం వచ్చినట్లు కాలుస్తుండటం వల్ల గాలి నాణ్యత దెబ్బతిని ఊపిరితిత్తులకు తీవ్రమైన హాని జరుగుతున్నదని మంత్రి సురేఖ ఆందోళన వ్యక్తం చేశారు. ఒపెన్ బర్నింగ్‌ను చూడటానికి చిన్న విషయంగా కనిపించినా ఇది కలుగజేసే కీడు తీవ్రమైందని పేర్కొన్నారు.

జీహెచ్‌ఎంసి పరిధిలో ఈ సమస్యను చాలా తీవ్రంగా పరిగణించాలనీ, చలికాలంలో జరిగే బర్నింగ్ సమస్య వల్ల కాలుష్య సమస్య మరింత తీవ్రమవుతుందన్నారు. ముఖ్యంగా గాలిలో నాణ్యత క్షీణిస్తున్న కారణంగా ఓపెన్ బర్నింగ్‌ను పూర్తి స్థాయిలో నివారించే దిశగా కార్యాచరణను అమలు చేయాలని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# నామినేటెడ్ పదవుల్లో బిసిలకు 50 శాతం ఇవ్వాలి

### దీనిపై అసెంబ్లీలో చట్టం చేయాలి

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు బిసి సంక్షేమ సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం నియమిస్తున్న నామినేటెడ్ పదవులు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, పాలన విభాగాలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 50 శాతం వాటా కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఇందుకోసం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రత్యేకంగా చట్టం తీసుకురావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం హైదరాబాదులోని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కి విజ్ఞప్తి చేశారు. ఆయన క్యాంప్ కార్యాలయంలో బీసీ ప్రతినిధుల బృందం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ బాలగోని బాలరాజు నాయకులు తాటికొండ విక్రమ్, ఐలి వెంకన్న, ఎలికట్టే విజయ్ కుమార్, ఇంద్రరజక, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. మంత్రివర్గంలో, నామినేటెడ్ పోస్టులు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, ఇతర పరిపాలన విభాగాలలో అధికారిక పోస్టుల్లో బీసీలకు జనాభా ప్రకారం వాట కల్పించడం లేదని, ఒకటి, రెండు సామాజిక వర్గాలకు పెద్ద పీట వేస్తూ మెజార్టీగా ఉన్న బీసీలను విస్మరిస్తున్నారని జాజుల టీపీసీసీ అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం నియమించే నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం తప్పని సరిగా ఉండేలా.. ప్రస్తుతం జరిగే అసెంబ్లీలో చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే సమగ్ర కులగణనలో నేటి వరకు పాల్గొనలేకపోయిన వారికి మళ్లీ అవకాశం కల్పించడానికి ప్రత్యేకంగా వారం రోజులపాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కోరారు.. హైదరాబాదు లాంటి మహానగరంలో ఇప్పటికీ సంపూర్ణంగా సమగ్ర కులగణన సర్వే జరగలేదని .. ఇలాంటి సమయంలో వందకు 100 శాతం సమగ్ర కులగణన జరగాలంటే తక్షణమే స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సంపూర్ణంగా సమగ్ర కుటుంబ సర్వే విజయవంతం చేసేలా ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు.

# ధాన్యం దారిమళ్లితే ఉపేక్షించం.. కఠినంగా వ్యవహరిస్తాం

### రైసుమిల్లుల్లో నిల్వలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ స్పెషల్‌డ్రైవ్

### 4 రోజుల్లో 11 మందిపై క్రిమినల్ కేసులు నమోదు

### పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చవాన్

**హైదరాబాద్ డిసెంబరు 13, ప్రభాతవార్త:** సిఎంఆర్ కోసం ఇచ్చిన ధాన్యంను దారిమళ్ళిస్తే ఎంత మాత్రం ఉపేక్షించబోమని రాష్ట్ర పౌర సరఫ రాల శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్ డి.ఎస్.చౌహాన్ హెచ్చరించారు. అటువంటి సంఘటనలు ఉత్పన్నమయితే చర్యలు కఠినాతి కఠినంగా ఉంటాయని అన్నారు. .శుక్రవారం ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లర్ల వద్దకు చేరిన ధాన్యం నిలువలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.నాలుగు రోజుల వ్యవధిలోనే 11 మంది పై క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయని ఆయన తెలిపారు.అంతే గాకుండా పలువురిని అరెస్ట్ చేసినట్లు చౌహాన్ పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం పారదర్శకంగా వ్యహరిస్తూన్నామన్నారు. ముందు ముందు గానే డిఫాల్టర్ లుగా ముద్ర పడిన వారిని దూరం పెట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. పైగా ధాన్యం దారి మళ్లింపుకు అవకాశం ఉండదని రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తో పాటు ఆయా జిల్లాల అసోసియేషన్లు ప్రభుత్వానికి మాట ఇచ్చామన్నారు.ధాన్యం మిల్లింగ్ తో పాటు సి.యం.ఆర్ బియ్యం డెలివరీ లతో ఇటు కార్పొరేషన్ అటు మిల్లర్లు పరస్పరం లబ్ది పొందవచ్చన్నారు.అయితే అందుకు భిన్నంగా కొందరు రైస్ మిల్లర్లు మాత్రం ఈ తరహా అవకతవకలకు పాల్పడుతూ దారి మళ్లిస్తున్నారన్నారు.అటువంటి వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు.

# ఎక్సైజ్ శాఖ అభివృద్ధికి నిబద్ధతతో కృషి చేయాలి

### సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త :** ఎక్సైజ్ శాఖ అభివృద్ధికి అధికారులు సమిష్టిగా పని చేసి మంచి ఫలితాలు సాధించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆబ్కారీ భవన్‌లోని సమావేశ మందిరంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ఏఎం రిజ్వీ, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ చెవ్వూరు హరికిరణ్, ఓఎస్‌డి రాజేందర్ ఉన్నారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలన్నింటిలో ఎక్సైజ్ శాఖ కీలకమనీ, ముఖ్యంగా ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే దిశగా ఎంతో ముఖ్యమైందని పేర్కొన్నారు . ఉద్యోగులు ఎంత నిబద్ధతతో పనిచేస్తే అంత వేగంగా ఎక్సైజ్ శాఖ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

ఉద్యోగుల ప్రమోషన్లు బదిలీలు ఇతర అంశాలపై ఎక్సైజ్ అడిషనల్ కమిషనర్ అజయ్ రావు, ఐఎంఎల్ సెల్స్ వ్యవహారాలపై జాయింట్ కమిషనర్ హెడ్‌క్వార్టర్స్ కెవిబి శాస్త్రి,తో మద్యం తయారీ కంపెనీల వ్యవహారంపై జాయింట్ కమిషనర్ డిస్టిలరీస్ మద్యం అమ్మకాలు మద్యం నిల్వలపై బేవరీస్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ అబ్రహం, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పురోగతిపై జాయింట్ కమిషనర్ ప్రణవిలతో విడివిడిగా సమావేశమయ్యారు.

# ప్రైవేటు స్కూళ్లు రెండో శనివారం సెలవు ఇవ్వాలి

### పాఠశాల విద్య డైరెక్టర్‌కు ఎస్‌ఎఫ్‌ఐ, టిపిటిఎల్‌ఎఫ్, డివైఎఫ్‌ఐ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ రెండవ శనివారం తప్పక సెలవు ఇవ్వాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ (టీపీటీ ఎల్‌ఎఫ్), స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌ఎఫ్‌ఐ), డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ( డీవైఎఫ్‌ఐ) సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు సంఘాల నేతలు శుక్రవారం పాఠశాల విద్య డైరక్టర్ ఈవీ నర్సింహారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. టీపీటీఎల్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ విజయ్ కుమార్, ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, డీవైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్‌లు మాట్లాడుతూ తెలంగాణలో చాలా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రతి నెల రెండవ శనివారం సెలవు ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయని.. అయినప్పటికీ ప్రైవేట్ స్కూల్స్ సెలవు ఇవ్వడం లేదని మండిపడ్డారు. సీబీఎస్‌ఈ, ఐసీఎస్‌ఈ, స్టేట్ సిలబస్ పేరుతో నడుస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ రెండవ శనివారం సెలవు ఇవ్వకుండా.. అటు విద్యార్థులను, ఇటు టీచర్లను వేధిస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఆ ఒక్కరోజే ఏదో సమయం సరిపోనట్లు యాజమాన్యాలు నటిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రైవేట్ స్కూల్స్ ప్రభుత్వ ఉత్తర్వులు పాటించవా? తెలంగాణ విద్యాశాఖ ఆదేశాలను అమలు చేయవా? అవి తెలంగాణ ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్ కింద పని చేయడం లేదా? వారికీ సెపరేట్ బోర్డు ఉందా?అంటూ నాయకులు మండిపడ్డారు. వారికి ప్రత్యేక రూల్స్ ఏమైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వ పరిధిలో ఉండి.. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, లేకపోతే తెలంగాణలోనీ విద్యార్థులను చేర్చుకోవద్దని వారు ప్రైవేట్ స్కూల్స్‌నీ డిమాండ్ చేశారు. ప్రైవేట్ స్కూల్స్ లో పని చేసే టీచర్స్ ప్రతీ రోజు 8 గంటల నుండి 9, 10 గంటలు విరామం లేకుండా పనిచేస్తున్నారని.. అంతే కాక పరీక్ష పేపర్స్, ఇతర వర్క్ కోసం ఇంటి వద్ద కొంత పని చేస్తూనే ఉంటున్నారని.. ఎంతో పని వత్తిడితో ప్రతీ టీచర్ పనిచేస్తుండగా వారికి దొరికిన ఒక్క రెండు సెలవులు కూడా ఇవ్వకుండా పిండి పిప్పి చేయడం అన్యాయమన్నారు. కాబట్టి ప్రైవేట్ పాఠశాలలు రెండవ శనివారం తప్పకుండా సెలవులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. డైరెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే ఆర్డర్స్ ఇస్తామని నాయకులకు తెలిపారు.

# భార్యపై అనుమానమే ముగ్గురి ఉసురు తీసింది!

### ఆమెను, చిన్నకుమారుడిని హతమార్చి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన భర్త!

### నాలుగేళ్ల కుమారుడు సురక్షితం



**హైదరాబాద్ (బేగంబజార్), డిసెంబరు 13, ప్రభాతవార్త:** భార్యపై అనుమానంతో భర్త ఏకంగా కట్టుకున్న భార్యతోపాటు కుమారుడ్ని హత్య చేసి భర్త కూడా ఆత్మహత్యకు పాల్పడిన దారుణ సంఘటన శుక్రవారం తెల్లవారుజామున బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఎండి.సిరాజ్ (38), కొన్నేళ్లుగా క్రితమే ఉపాధి నిమిత్తం నగరానికి వలసవచ్చాడు. బేగం బజార్ తోఫ్‌ఖానాలో అద్దె ఇంట్లో ఉంటూ గాజుల దుకాణంలో పని చేస్తున్నాడు.

రెండు రోజుల క్రితమే ఇంటి ఖాళీ చేసి సమీపంలోనే గదిని అద్దెకు తీసుకుని నివాసం ఉంటున్నారు. గురువారం రాత్రి నుంచి భార్యపై అనుమానంతో భర్త, భార్యలు గొడవ పడుతున్నారు. కోపోద్రిక్తుడైన సిరాజ్ కత్తితో భార్య హెలియా (35), గొంతు కోసి హత్య చేశాడు. అక్కడే ఉన్న చిన్న కుమారుడు హైజాన్(3)ను గొంతు నులిమి హత్య చేశాడు. తండ్రి, తమ్ముడిని చంపుతున్న సమ యంలో భయంతో అరుస్తూ నాలుగేళ్ల వయస్సు ఉన్న పెద్ద కుమారుడు ఆమెజాన్ వదిలి వేశాడు. నిద్రనుంచి లేచి చూసేసరికి బయటకు వెళ్లిపోయాడు.

స్థానికులు చూసేసరికి సిరాజ్ ఉరివేసుకున్న సమయంలో భయంతో అరుపులు వేస్తూ, నాలుగేళ్ల వయస్సు ఉన్న పెద్ద కుమారుడు బయటకు వెళ్లిపోయారు. స్థానికులు వచ్చి చూసేసరికి సిరాజ్ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతని భార్య కుమారుడు చనిపోయి విగత జీవులుగా పడి ఉన్నారు. స్థానికులు 100 దయల్ ఫోన్‌చేసి సమాచారం అందిం చారు. బేగంబజార్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్‌టీం ఘటనాస్థలానికి చేరు కున్నారు. మృతదేహాలను పోలీసులు ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వ హించారు. అనంతం మృతదేహాలను ఉత్తర ప్రదేశ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. సూసైడ్ నోటిసును స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనా స్థలానికి అబిడ్స్ ఎసిపి చంద్రశేఖర్ కూడా పరిశీలించారు. ఈ కేసును బేగంబజార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కాంట్రాక్ట్ ఎఎన్‌ఎంలకు ఉద్యోగ భరోసా

### అదనంగా మరో 323 పోస్టులు పెంపు

### వెయిటేజీ కింద 30 మార్కులు కొనసాగింపు

### మంత్రి దామోదర రాజనర్సింహ హామీ



**హైదరాబాద్ డిసెంబరు 13, ప్రభాతవార్త:** కాంట్రాక్ట్ ఏఎన్ఎంల ఉద్యోగాలకు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ భరోసా ఇచ్చారు. రెగ్యులర్ ఎంప్లాయిస్ వచ్చినప్పటికీ కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను ఉద్యోగం నుంచి తొలగించబేమని స్పష్టం చేశారు. ఈమేరకు శుక్రవారం మినిస్టర్స్ క్వార్టర్స్ లో తనను కలిసిన ఏఎన్‌ఎంలతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలు కోరగా, ఆ అంశం కోర్టు పరిధిలో ఉందని వివరించారు. ఏఎన్ఎం రెగ్యులర్ పోస్టుల భర్తీకి ఈనెల 29న జరుగుతున్న పరీక్ష యథావిధిగా నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు. కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలకు 30 మార్కులు వెయిటేజీ ఇస్తున్నామనీ, ఎగ్జామ్‌కు ప్రిపేర్ కావాలని సూచించారు. పోస్టుల సంఖ్యను పెంచాలని ఏఎన్ఎంలు కోరగా, సానుకూలంగా స్పందించిన మంత్రి ప్రస్తుతం నోటిఫికేషన్ ఇచ్చిన 1931 పోస్టులకు అదనంగా మరో 323 పోస్టులను కూడా ఇదే నోటిఫికేషన్‌లో భర్తీ చేస్తామన్నారు. రెగ్యులర్ ఉద్యోగం రాని వారిని చివరి వరకూ కాంట్రాక్ట్ ఉద్యోగంలో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అలాగే, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఏఎన్‌ఎంలు కోరగా సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు.

## సుగంధ ద్రవ్యాల సాగులో వెనుకబడిన రాష్ట్రం

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త :** సుగంధ ద్రవ్యాల సాగులో తెలంగాణ వెనుకబడిపోయింది. చింతపండు, అల్లం, వెల్లుల్లి, ధనియాలు, జీలకర్ర తదితర 11 రకాల మసాలా దినుసులకు తెలంగాణలో కొరత ఏర్పడింది. రాష్ట్రంలో లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క, జాపత్రి, జీలకర్ర వంటి విలువైన సుగంధ ద్రవ్యా లను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుటున్నారు. అయితే చింతపండు, అల్లం, వెల్లుల్లి కూడా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలోని నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్, వరంగల్ రూరల్, మహబూబాబాద్ జిల్లాల్లో పసుపు ఎక్కువగా సాగవుతోంది. మొత్తంగా రాష్ట్రంలో 56 వేల ఎకరాల్లో 1.74 లక్షల టన్నుల పసుపు ఉత్పత్తి అవుతున్నట్లు ఉద్యానవన శాఖ లెక్కలను వెల్లడిస్తున్నాయి. ఇక రాష్ట్రం లో రోజు వారీగా పసుపు వినియోగం 56.25 టన్నులు కాగా, ఏటా రాష్ట్ర అవసరాలకు 23 వేల టన్నులు సరిపోతుందని అంచనా. మిగిలిన పసుపు ఎగుమతి అవుతోంది. అలాగే రాష్ట్రంలో సుమారు 2.78 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు చేస్తున్నారు. తద్వారా ఏటా 5.73 టన్నుల ఎండు మిరప ఉత్పత్తి అవుతోంది. మిరప ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ తర్వాత తెలంగాణ రెండో స్థానంలో ఉంది. రాష్ట్రంలో రోజు వారీగా కారం వినియోగం 93 టన్నులు కాగా, ఏటా రాష్ట్ర అవసరాలకు వాడేది 39 వేల టన్నులు పోను మిగిలిన 5.34 లక్షల టన్నులు ఎగుమతి చేస్తున్నారు. మరోపక్క ఏటా 61,564 టన్నుల చింతపండు, 47,930 టన్నుల అల్లం, 39,417 టన్నుల వెల్లుల్లి, 10 వేల టన్నుల ధనియాలను దిగుమతి చేసుకుంటున్నారు.

# 40 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి అమలుచేయాలి

### పాత పెన్షన్ స్కీమ్‌ను కొనసాగించాలి

### తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగులకి 40 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీని అమలు చేయాలని.. అలాగే పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసి యేషన్(టీఈఏ) డిమాండ్ చేసింది. అసోసియేషన్ అత్యవసర రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం రాష్ట్ర అధ్యక్షురాలు జి నిర్మల అధ్యక్షతన హైదరాబాద్‌లో జరిగింది. అత్యవసర కార్యవర్గ సమావేశంలో అసోసియేషన్ చైర్మన్ చిలగాని సంపత్ కుమార స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏజే సుగంధిని, వాస సత్యనారాయణ, కొంకటి మల్లేష్, వెంకటయ్య లోకాయుక్త, గౌతమ్ తత్వనంద చారి, శ్రీనివాస్, మురళీ తదితరులు పాల్గొన్నారు. పాత పెన్షన్ పథకం అమలు చేయాలని సమావేశం తీర్మానం చేసినట్టు తెలిపారు. జీ ఓ 317 బాధితులకు ముచువల్ మరియు స్పౌస్ కేసెస్‌కి అనుమతి ఇచ్చినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానికత నష్ట పోకుండా చూడాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డిఎలు విడుదల చేయాలని.. ఎంప్లాయిస్‌కు అన్నీ హాస్పిటల్స్‌లో నగదు రహితంగా పనిచేసే విధంగా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. జలమండలి చీఫ్ జనరల్ మేనేజర్ రవీందర్‌రెడ్డిని అసోసియేషన్ రాష్ట్ర క్రీడాకార్యదర్శిగా నియమించినట్టు తెలిపారు.



శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న రంగసాయి, జంపాల రాజేష్, రఘురామ్ తదితరులు

## అధికారుల అలసత్వం.. రాష్ట్ర శకటం ప్రదర్శనకు దూరం

### విశ్రాంత ఐఅండ్‌పిఆర్ డిప్యూటీ డైరెక్టర్ రంగసాయి బట్

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** అధికారుల అలసత్వంతో గణతంత్ర వేడుకల సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో రాష్ట్ర శకటం ప్రదర్శ నకు అవకాశం లేకుండా పోయిందని విశ్రాంత ఐఅండ్‌పిఆర్ డిప్యూటీ డైరెక్టర్ రంగసాయి బట్ అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంగ సాయి బట్ రాష్ట్ర అధికారుల తీరుపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మక గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర తరపున ఒక్క శకటం కూడా పాల్గొనకపోవడం తమను తీవ్రంగా కలిచి వేస్తుందని అన్నారు. 2025 గణతంత్ర వేడుకల కోసం ఆరు నమూనాలను తయారు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసినట్లు చెప్పారు. తాను రూపొందించిన రామప్ప దేవాలయ నమూనా మొదట అనుమతి లభించిందని ప్రస్తుత సమాచార పౌర సంబందాల శాఖ డైరెక్టర్ నిర్లక్ష్యం కారణంగా ఆ ఫైల్ సీఎం వద్దకు చేరలేదని అనంతరం దాన్ని కూడా నిరాకరించినట్లు తెలిసి ఆశ్చర్యపోయినట్లు చెప్పారు. సమాచార శాఖ అధికారులు ఏ స్థాయిలో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నదానికి ఇది నిదర్శనం అని అన్నారు.కావున నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు ఈసారి అవకాశం వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రి చర్చలు జరపాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ జంపాల రాజేష్, జర్నలిస్ట్ రఘురామ్ పాల్గొన్నారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' స్పెషల్ పోస్టర్ రిలీజ్



విక్టరీ వెంకటేష్, అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ సంక్రాంతికి వస్తున్నాంతో అలరించబోతున్నారు. ఇది వారి సక్సెస్ ఫుల్ కొలాబరేషన్ లో హ్యాట్రిక్ మూవీ. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. విక్టరీ వెంకటేష్ బర్త్ డే సందర్భంగా ఆయనకు బర్త్ డే విషెస్ తెలియజేస్తూ మేకర్స్ మూవీ నుంచి స్పెషల్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. వెంకటేష్ డైనమిక్ అండ్ స్టైలిష్ అవతార్‌లో కనిపించిన ఈ బ్రాండ్ న్యూ పోస్టర్ అదిరిపోయింది. వెంకటేష్ బర్త్ డే సందర్భంగా రేపు సంక్రాంతికి వస్తున్నాం సెకండ్ సింగిల్ ప్రోమోని అభిమానులకు కానుకగా ఇవ్వబోతోంది టీం. ఈ చిత్రం ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇటివలే రిలీజ్ చేసిన ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ ట్రైయాంగిల్ క్రైమ్ కథలో వెంకటేష్ సరసన మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ కాగా, తమ్మిరాజు ఎడిటర్. ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ అందించగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదలకానుంది. తారాగణం: వెంకటేష్, మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, విటి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్ రాజు, బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, నిర్మాత: శిరీష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో డీవోపీ: సమీర్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: ఎఎస్ ప్రకాష్ ఎడిటర్: తమ్మి రాజు, కోరైటర్స్: ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ, యాక్షన్ డైరెక్టర్: వి వెంకట్, విఎఫ్ఎక్స్: నరేంద్ర లోగిసా, పీఆర్వో: వంశీ శేఖర్, డిజిటల్: హాష్‌ట్యాగ్ మీడియా మార్కెటింగ్: నాని.

# 'సంబరాల ఏటిగట్టు' కార్నేజ్ లాంచ్ ఈవెంట్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ విరూపాక్ష, బ్రో బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత, తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్‌డిటి18లో కంప్లీట్ న్యూ, యాక్షన్‌ప్యాక్డ్ ఇంటెన్స్ రోల్‌లో కనిపించనున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కార్నేజ్ టీజర్‌ను లాంచ్ చేశారు. కార్నేజ్ వీడియో సాయి దుర్గ తేజ్ విధ్వంసక, ఇంటెన్స్ క్యారెక్టర్‌కు స్నీక్ పీక్ అందిస్తోంది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్నేజ్ లాంచ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ఈ చిత్రానికి ఎస్‌వైజి (సంబరాల ఏటిగట్టు) అనే పవర్ ఫుల్ టైటిల్‌ని ఖరారు చేశారు. టైటిల్‌ని కార్నేజ్ వీడియో ద్వారా రివిల్ చేశారు. ఇది శక్తివంతమైన, విభిన్నమైన వాయిస్ ఓవర్స్‌తో ఓపెన్ అయ్యింది. పవర్ ఫుల్ వాయిస్ సాయిదుర్గ తేజ్ మ్యాసీవ్ ఇంట్రడక్షన్‌కి స్టేజ్‌ని సెట్ చేసింది. ఒక అద్భుతమైన సీక్వెన్స్‌లో అతను రక్తం కారుతున్న తన వీపులో ఉన్న కత్తిని తీసి శత్రువులని ఊచకోత కోశారు. టీజర్ ఎస్‌డిటి పవర్ ఫుల్ డైలాగ్‌తో ముగుస్తుంది, అతని ఫెరోషియస్, లార్జర్ దెన్ లైఫ్ క్యారెక్టర్ పై మరింత ఎక్సయిట్మెంట్‌ని పెంచింది. ఈ పాత్ర కోసం ఎస్‌డిటి ఫిజికల్ ట్రాన్స్ ఫర్మేషన్ అద్భుతంగా వుంది. ఇది ఒక వారియర్ లాంటి ఫిజిక్‌ని సాధించడానికి అతని అంకితభావం, కృషిని సూచిస్తోంది. రాయలసీమ యాసలో డైలాగ్స్ క్యారెక్టర్ కి మరింత కంప్లీట్ నెస్‌ని తీసుకొచ్చాయి. డెబ్యూ డైరెక్టర్ రోహిత్ కెపి గ్రిప్పింగ్ విజన్‌తో ఎస్‌డిటి పాత్రను లార్జర్ దెన్ లైఫ్ మేనర్‌లో ప్రజెంట్ చేశారు. డైలాగ్‌లు పవర్ ఫుల్‌గా వున్నాయి. ప్రతి ఫ్రేమ్ ప్రొడక్షన్ గ్రేట్ స్కేల్‌ని ప్రజెంట్ చేస్తున్నాయి. సినిమాటోగ్రాఫర్ వెట్రివేల్ పళనిసామి బ్రెత్ టేకింగ్ విజువల్స్ నెక్స్ట్ లెవల్‌లో వున్నాయి. సంగీత దర్శకుడు బి అజ నీష్ లోక్‌నాథ్ పల్సటింగ్ స్కోర్ కథనాన్ని సరికొత్త స్థాయికి తీసుకువెళు తుంది. నవీన్ కట్స్ ఎడిటింగ్ క్రిస్ప్‌గా ఉంది. కార్నేజ్ వీడియో ఎస్‌వైజి గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తూ సినిమా పైభారీ అంచనాలని పెంచింది. ఈ చిత్రం పాన్ ఇండియా సెప్టెంబర్ 25, 2025న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళంలో విడుదల కానుంది.



కార్నేజ్ లాంచ్ ఈవెంట్‌లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. వేదికపై ఉన్న డైరెక్టర్స్, యాక్టర్స్, ప్రొడ్యూసర్స్‌కి, అలాగే మేము ఎంతగానో గుండెల్లో పెట్టుకొని ప్రేమించే మా అభిమానులందరికీ పేరుపేరునా నమస్కారం. ముందుగా తేజ్‌కి కంగ్రాచ్యు లేషన్స్. ఒక ఫైటర్ లా ఈ టెన్ ఇయర్స్‌ని పూర్తి చేశాడు. ఇది బ్యూటిఫుల్ జర్నీ. తను ప్రతి క్యారెక్టర్‌కి తపన పడతాడు. కష్టపడతాడు. మీ అందరి సపోర్ట్ వల్లే తను ఇక్కడ ఉన్నాడు. తేజు ఈరోజు ఇక్కడ ఎలా నిలిచి ఉండటానికి కారణం అభిమానుల బ్లెస్సింగ్స్. ఇది తనకి పునర్జన్మ. ఈ జన్మ అభిమానులే ఇచ్చారు. ఆ సమయాన్ని మళ్లీ గుర్తు చేసుకోవాలని నాకు లేదు. కానీ ఆ మూడు నెలలు మాకు చాలా కష్టమైన సమయం. అంత పెద్ద యాక్సిడెంట్ తర్వాత తేజు మళ్లీ ఇక్కడ నిల్చున్నాడు అంటే తిను మా తేజ్ కాదు మీ తేజు. మీ అందరికీ తేజ్ తరఫున, మా విజయ అక్క తరపున పేరుపేరునా ధన్యవాదాలు. ఇది తేజుకి 18 ఫిల్మ్. సంబరాల ఏటిగట్టు. అందరికీ ఒకటే మాట చెబుతున్నా. తేజు ఊచకోత ఎలా ఉంటుందో ఈ సినిమాతో చూడబోతున్నారు. ఔట్ స్టాండింగ్ విజువల్స్. రోహిత్ గారికి ప్రత్యేకంగా థాంక్స్ చెప్తున్నాను. తను ఫస్ట్ సినిమా చేస్తున్నట్టుగా లేదు. చాలా అద్భుతంగా ఉంది. తేజ్ మీద ఇంత పెద్ద బడ్జెట్ పెడుతున్నందుకు నిర్మాతలు నిరంజన్, చైతన్యకి ఆల్ ది వెరీ బెస్ట్. ఇది సినిమా పట్ల వారికి ఉన్న ఫ్యాషన్‌ని తెలియజేస్తుంది. ఐశ్వర్యకి, ఈ సినిమాలో పని చేస్తున్న టెక్నీషియన్స్‌కి ఆల్ ది వెరీ బెస్ట్. ఇది ఇది బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. తేజు ప్రేమ చాలా బండ ప్రేమ. ఒక్కసారి పట్టుకుంటే ఊపిరి కూడా ఆడదు. అంత గట్టిగా ప్రేమిస్తాడు. ఈ సినిమాతో చాలా పెద్ద బ్లాక్ బస్టర్ కొట్టి మంచి న్యూస్ కూడా వినిపించాలని కోరుకుంటున్నాను.

# 'పుష్ప-2' ప్రెస్‌మీట్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్‌ల పుష్ప 2 ది రూల్.. చిత్రం ఇండియన్ బాక్సాఫీస్‌పై సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తోంది. ఈ సన్సేషన్ కాంబినేషన్‌లో అత్యున్నత నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సుకుమార్ రైటింగ్ సంస్థతో కలిసి ఈ ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ సినిమాను నిర్మించింది. విడుదలకు ముందే ప్రీరిలీజ్ బిజినెస్‌లో ఇండియాలో సరికొత్త రికార్డును నెలకొల్పిన ఈ చిత్రం సినిమా విడుదల రోజు ప్రీమియర్స్ నుంచే సన్సేషనల్ బ్లాక్ బస్టర్ అందుకుంది. అల్లు అర్జున్ నట విశ్వరూపంకు, సుకుమార్ వరల్డ్ క్లాస్ టేకింగ్.. ప్రపంచ సినీ ప్రేమికులు ఫిదా అయిపోయారు. ముఖ్యంగా ఇండియాలో ఈ చిత్రం సృష్టించిన రికార్డుల పరంపరకు ఆకాశమే హద్దుగా ఉంది. సినిమా తొలి రోజు నుంచే మొదటి రోజు, రెండవ రోజు, మూడవ రోజు.. నాలుగవ రోజు.. ఐదవ రోజు.. ఆరవ రోజు, ఏడవ రోజు వసూళ్లలో వరుసగా ఇండియా ఆల్‌టైమ్ రికార్డులు సృష్టించిన ఈ చిత్రం తాజాగా ఆరు రోజుల్లో రూ.1000 కోట్లు వసూలు ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యంత వేగవంతగా రూ.1000 కోట్లు కలెక్ట్ చేసిన తొలి చిత్రంగా సరికొత్త రికార్డును నెలకొల్పింది. తాజాగా ఈ చిత్రం థాంక్యూ ఇండియా ప్రెస్‌మీట్ ఢీల్లీలో జరిగింది. ఈ సందర్భంగా కథానాయకుడు అల్లు అర్జున్ మాట్లాడుతూ నాపై ఇంత ప్రేమ చూపిస్తున్న భారతీయులందరికి నా కృతజ్ఞతలు. ముఖ్యంగా అన్ని రాష్ట్రాల ప్రజలకు నా థాంక్స్. భారతీయులందరూ ఈ సినిమాను ఆదరిస్తున్నారు. గ్లోబల్‌గా ఉన్న సినీ ప్రేమికులందరూ ఇండియా సినిమాను ఇంతగా ఆదరిస్తున్నందుకు వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. ఇది నా విక్టరీ కాదు. ఇండియా విక్టరీ. ఒక సినిమాను అన్ని రాష్ట్రాల ప్రజలు సెలబ్రేట్ చేశాయి. ఇదనే నా దేశం గొప్పతనం. ఇక ఈ సినిమాను ఆదరిస్తున్న అన్నిరాష్ట్రాల సినీ పరిశ్రమలకు, అక్కడికి సినీ ప్రముఖులకు, ప్రభుత్వాలకు, పోలీసులకు, మీడియా వాళ్లకు నా థాంక్స్. ముఖ్యంగా పుష్ప 2 సినిమాను మరింత ప్రేమతో, అత్యధిక వసూళ్లతో ఆదరిస్తున్న హిందీ సినీ ప్రేక్షకులకు నా మనస్ఫూర్తిగా థాంక్స్, ఇక ఈ సినిమా సక్సెస్‌కు ప్రధాన కారణం.. ఇండియన్ బాక్సాఫీస్‌ను రూల్ చేస్తున్న దర్శకుడు బండ్రెడ్డి సుకుమార్‌దే. ఆయన విజన్, ఆయన కష్టానికి ప్రతిఫలం ఈ చిత్రం. ఇక ఈ చిత్రం రూ.1000 కోట్లు కలెక్ట్ చేయడం, భవిష్యత్‌లో మరింత వసూళ్లు సాధించడం ఒకెత్తు అయితే నంబర్స్ అనేవి వాళ్ల ప్రేమకు నిదర్శనం.




# యష్ ఫిల్మ్స్ బ్యానర్‌పై 'మర్దానీ3'

రాణి ముఖర్జీ ప్రధాన పాత్రలో యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందిన బ్లాక్ బస్టర్ చిత్రం మర్దానీ. ఈ సినిమా విడుదలై 10 ఏళ్లు అవుతుంది. 2014లో ఈ చిత్రం విడుదలైంది. 2019లో దీనికి సీక్వెల్‌ను రూపొందించారు. ఈ రెండు చిత్రాలు సూపర్ హిట్ చిత్రాలుగా బాక్సాఫీస్ దగ్గర రాణించాయి. అలాగే ఈ సినిమాలకంటూ ఓ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ కూడా క్రియేట్ అయ్యింది. నేటికి మర్దానీ2 రిలీజ్ యానివర్సరీ సందర్భంగా మర్దానీ3కి సంబంధించిన మేకింగ్ వీడియోను యష్‌రాజ్‌ఫిల్మ్స్ విడుదల చేసింది. ఇందులో రాణి ముఖర్జీ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ శివానీ శివాజీ రాయ్ పాత్రలో నటించారు. రాణి ముఖర్జీ గురించి మన ప్రేక్షకులకు ప్రత్యేకమైన పరిచయం అక్కర్లేదు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తోన్న మర్దానీ ఫ్రాంచైజీలను ప్రేక్షకులకు ఎంతో గొప్పగా ఆదరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రాణి ముఖర్జీ మాట్లాడుతూ 2025 ఏప్రిల్ నుంచి మర్దానీ3 చిత్రానికి సంబంధించిన షూటింగ్‌ను ప్రారంభించబోతున్నామని తెలియజేయటానికి ఎంతో సంతోషంగాఉంది. పోలీస్ డ్రెస్ వేసుకుని ఓ అద్భుతమైన పాత్రను చేయటం నాకెప్పుడూ ప్రత్యేకమనే చెప్పాలి. ఈ పాత్రను చేయటం ద్వారా మీ నుంచి నాకు అపరిమితమైన ప్రేమాభిమానాలు లభించాయి. మర్దానీ3 సినిమాలో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తుండటం ఎంతో గర్వంగా ఉంది. మనల్ని కంటికి రెప్పలా కాపాడుతూ, డ్యూటీలో ప్రాణ త్యాగానికి సైతం వెనుకాడని ధైర్యవంతులైన పోలీస్ ఆఫీసర్స్‌కి ఈ సినిమా అంకితం. గత ఫ్రాంచైజీలను మించేలా మర్దానీ3లో గూజ్ బమ్స్ తెప్పించే గొప్ప సన్నివేశాలున్నాయి అన్నారు. మర్దానీ గత ఫ్రాంచైజీలు ఎంతో పెద్దహిట్స్‌గా నిలిచాయో అందరికీ తెలిసిందే. వాటిని మించేలా స్క్రిప్ట్ ఉండాలని వెయిట్ చేసి మర్దానీ3ని స్టార్ట్ చేస్తున్నాం. అది మా బాధ్యత. ఈ ఫ్రాంచైజీపై అంచనాలుంటాయి. వాటిని అందుకునేలా సినిమా ఉండాలి. అలాగే డార్క్, ప్రేక్షకులు ఆశ్చర్యపోయే అంశాలతో మర్దానీ ఉంటుంది. నాకు ఎంతో ఎగ్జయిటింగ్‌గా ఉంది. ఆడియెన్స్ కూడా సినిమాను థియేటర్స్‌లో చూసి అంతే ఎగ్జయిట్‌మెంట్ ఫీల్ అవుతారని భావిస్తున్నాను. మర్దానీ3 కోసం ఆదిత్య చోప్రా రెండు ప్రతిభావంతులైన టీమ్స్‌ను ఒక్కటిగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. అవే డైరెక్షన్ టీమ్, రైటింగ్‌టీమ్. ఈ ఫ్రాంచైజీ వారసత్వాన్ని వీరు ముందుకు తీసుకెళతారని ఆయన భావిస్తున్నారు. రైల్వే మెన్ ఫేమ్ ఆయుష్ గుప్తా మర్దానీ3 స్క్రిప్ట్‌ను అందించారు. రైల్వే మెన్‌తో పరిచయం అయిన ఆయుష్.. స్క్రీన్ ప్లే, స్టోరీ రైటింగ్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. సినిమాకు ఘన విజయాన్ని దక్కించుకుంది. ఇండియాలో బెస్ట్ సిరీస్‌గా ఇది పేరు తెచ్చుకుంది. యష్ రాజ్ ఫిల్మ్స్‌కు సంబంధించిన అభిరాజ్ మినవాలా, మర్దానీ3 చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. బ్యాండ్ బాజా భారత్, గూండే, సుల్తాన్, జబ్ తక్ హై జాన్, టైగర్3 చిత్రాలకు అభిరాజ్ అసిస్టెంట్‌గా వర్క్ చేశారు. ప్రస్తుతం ఇదే బ్యానర్‌లో రూపొందుతొన్న వార్2 చిత్రానికి ఆయన అసోసియేట్ డైరెక్టర్‌గానూ వర్క్ చేస్తున్నారు. ఇప్పుడు మర్దానీ3ని తెరకెక్కించబోతున్నారు.



# 'డ్రింకర్ సాయి' లిరికల్ సాంగ్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా డ్రింకర్ సాయి. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈచిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవ రాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. డ్రింకర్ సాయి సినిమా నుంచి డ్రింక్సు, డ్రింక్సు, డ్రింక్సు.. లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. డ్రింక్సు, డ్రింక్సు, డ్రింక్సు.. లిరికల్ సాంగ్ ను శ్రీ వసంత్ మంచి బీట్‌తో కంపోజ్ చేయగా, చంద్రబోస్ క్యాచీ లిరిక్స్ అందించారు. రాహుల్ సిప్లిగంజ్ ఎనర్జిటిక్‌గా పాడారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే, లక్ష్మీ వైన్సు, దుర్గ వైన్సు, సాయి బాబ వైన్సు, శ్రీనివాస వైన్సు, బాలాజీ వైన్సు, భార్గవి వైన్సు, శ్రీకృష్ణ వైన్సు, శివగణేశ వైన్సు, దేవుళ్లే చెబుతుంటే వెల్ కమ్సు, మీరెందుకు పెడతారు టోల్ గేట్సు, డ్రింక్సు, డ్రింక్సు, డ్రింక్సు..స్వర్గానికి మనకు లింక్సు, డ్రింక్సు, డ్రింక్సు, డ్రింక్సు..మన బాడీకి పెట్రోల్ బంక్సు, డ్రింక్సు, డ్రింక్సు, డ్రింక్సు..కనిపెట్టిన వాడికి థ్యాంక్సు.. అంటూ సాగుతుందీ పాట. నటీనటులు: ధర్మ, ఐశ్వర్య శర్మ, పోసాని కృష్ణమురళి, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, ఎస్ఎస్ కాంచి, భద్రం, కిర్రాక్ సీత, రీతు చౌదరి, ఫన్ బకెట్ రాజేశ్, రాజ ప్రజ్వల్, తదితరులు. టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్ డిజైనర్స్: ఎస్ఎం రసూల్, జోగు బిందు శ్రీ, స్టిల్స్ రాజు వైజాగ్, వీఎఫ్ఎక్స్: సుమరామ్ రెడ్డి.ఎన్ ఆర్ట్: లావణ్య వేములపల్లి కొరియోగ్రఫీ: భాను, మోయిన్ డీవోపీ: ప్రశాంత్ అంకిరెడ్డి ఎడిటింగ్: మార్తాండ్ కె వెంకటేష్ లైన్ ప్రొడ్యూసర్: లక్ష్మీ మురారి మ్యూజిక్: శ్రీ వసంత్, లిరిక్స్: చంద్రబోస్, పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్).






# 'హరికథ' స్ట్రీమింగ్

సరికొత్త కంటెంట్‌ను ఎప్పటికప్పుడు ఓటీటీ లవర్స్‌కు అందిస్తోన్న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ హరికథ అనే మరో సరికొత్త వెబ్ సిరీస్‌ను తీసుకొచ్చింది. హాట్ స్టార్ స్పెషల్స్‌గా నుంచి ఈ సిరీస్ స్ట్రీమింగ్ అవుతోంది. హరికథ వెబ్ సిరీస్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. మ్యాగీ హరికథ సిరీస్‌కు దర్శకత్వం వహించారు. దివి, పూజిత పొన్నాడ, రాజేంద్ర ప్రసాద్, శ్రీరామ్, మోనిక రెడ్డి, అర్జున్ అంబటి, రుచిర సాధినేని, శ్రియా కొట్టం, ఉషా శ్రీ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. మైథాలజీ టచ్‌తో ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన హరికథ వెబ్ సిరీస్‌లో వైవిధ్యమైన కథా కథనాలు, యాక్షన్ ఎపిసోడ్స్, సీజీ వర్క్, రాజేంద్రప్రసాద్, శ్రీరామ్ వంటి మెయిన్ లీడ్ యాక్టర్స్ ఫర్ ఫార్మెన్స్ హైలైట్‌గా నిలుస్తున్నాయి. హాట్ స్టార్‌కు మరో సక్సెస్ ఫుల్ వెబ్ సిరీస్‌ను అందిస్తూ హరికథ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. నటీనటులు:దివి, పూజిత పొన్నాడ, రాజేంద్రప్రసాద్, శ్రీరామ్, మోనిక రెడ్డి, అర్జున్ అంబటి, రుచిర సాధినేని, శ్రియా కొట్టం, ఉషా శ్రీ తదితరులు. టెక్నికల్ టీమ్: ఆర్ట్: కిరణ్ మామిడి, ఎడిటర్: జునైద్ సిద్ధిఖీ, డీవోపీ: విజయ్ ఉలగనాథ్, మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి, రైటర్: సురేష్ జై, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: రామ్మోహన్ రెడ్డి, సుజిత్ కుమార్ చౌదరి కొల్లి, శశికిరణ్ నారాయణ, పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), కో ప్రొడ్యూసర్: వివేక్ కూఛిబొట్ల, ప్రొడ్యూసర్: టీజీ విశ్వప్రసాద్. డైరెక్షన్: మ్యాగీ.



# ఫ్యామిలీ ఎమోషనల్ మూవీ 'బచ్చల మల్లి'

హీరో అల్లరి నరేష్ అప్ కమింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ బచ్చల మల్లి. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన బ్లాక్ బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే విడుదలై టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. బచ్చల మల్లి డిసెంబర్ 20న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత రాజేష్ దండా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**బచ్చల మల్లి కథ ఎప్పుడు విన్నారు? ఈ జర్నీ ఎలా స్టార్ట్ అయింది?**

ఇట్లు మారేడుమిల్లి సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు బచ్చలపల్లి కథ విన్నాను. కథ వినగానే బాడీలో ఒక ఎనర్జీ క్రియేట్ అయింది. మంచి ఎమోషనల్ ఫ్యామిలీ యాక్షన్ డ్రామా. నా మైండ్‌లో ఈ కథ ఉండిపోయింది. ఎక్కడికి వెళ్లినా ఈ కథే గుర్తుకొచ్చేది. నరేష్‌కి కథ చాలా నచ్చింది. అయితే అప్పటికి నరేష్ వేరే సినిమాలు కమిట్ అవ్వడం వల్ల ఆయన కోసం రెండేళ్లు వెయిట్ చేసి ఈ సినిమా చేశాం. బచ్చలమల్లి క్యారెక్టర్ డ్రివెన్ సినిమా. 1980లో జరిగే కథ.

**ఇది రియల్ లైఫ్ స్టోరీనా?**

మా డైరెక్టర్‌ది తుని. అదే ఊర్లో బచ్చలపల్లి అనే ఒక వ్యక్తి ఉన్నారు. కేవలం ఆయన పేరుని మాత్రమే ఈ సినిమా కోసం తీసుకున్నాం. ఇది ఫిక్షనల్ స్టోరీ.

**బచ్చలపల్లి ఎలాంటి క?**

లైఫ్‌లో తప్పులు చేయొచ్చు. కానీ సరిదిద్దుకోలేని తప్పులు చేస్తే ఎలా ఉంటుందో బచ్చలపల్లి చూపించాం. మూర్ఖత్వం బోర్డర్ దాటేసిన క్యారెక్టర్ ఇది. సినిమాలో ఎమోషన్స్ చాలా అద్భుతంగా ఉంటాయి. డైరెక్టర్ సుబ్బు చాలా కసితో సినిమా చేశాడు.

**మీ సినిమాలన్నిటికీ చాలా మంచి పేరు వచ్చింది. కథల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారు?**

నేనొక ఆడియన్‌గానే కథ వింటాను. ఫస్ట్ అఫ్ ఎక్సయిట్ చేస్తేనే సెకండ్ హాఫ్ వింటాను. ఒకే తరహాలో కాకుండా డిఫరెంట్ డిఫరెంట్ సబ్జెక్టులు చేయాలని భావిస్తాను. నా సినిమాలు మీరు గమనిస్తే ఒక దానికి ఒకటి పోలిక లేకుండా అన్ని డిఫరెంట్ జోనర్స్ లో ఉంటాయి.

**విశాల్ చంద్రశేఖర్ మ్యూజిక్ గురించి?**

ఈ సినిమాలో విశాల్ చంద్రశేఖర్ మ్యూజిక్ వన్ అఫ్ ది హైలెట్. పాటలు ఇప్పటికే జనాల్లోకి వెళ్ళాయి. సినిమా చూసిన తర్వాత ఇంకా బాగా కనెక్ట్ అవుతారు. బ్యాగ్రౌండ్ స్కోర్ అద్భుతంగా చేశారు. ఆర్ఆర్‌తో నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళారు. డిఓపి రిచర్డ్ ఎం నాథన్ కూడా చాలా అద్భుతమైన సినిమాటోగ్రఫీ అందించారు.



# ఆత్మవిశ్వాసంతో వ్యవస్థాపకురాలుగా..

జీవితంలో ఎదురయ్యే ప్రతి మలుపుని స్వాగతించడం అందరి వల్లకాదు. అందుకు చాలా ధైర్యం కావాలి. కొన్ని చేదు అనుభవాల్ని ఇచ్చినా, మరి కొన్ని విజయతీరాలకు చేరుస్తాయి. 'యాంట్ మస్కట్' వ్యవస్థాపకురాలు ఆభాగుప్తా ప్రయాణం కూడా అలాంటిదే. ఆత్మవిశ్వాసంతో

ఆమె అందుకున్న విజయమేంటంటే...



నేను పుట్టి పెరిగింది ఝార్ఖండ్లోని బొకారో స్టీల్ సిటీ. డాక్టర్ అవ్వాలనుకున్నా, డెంటల్ పట్ట సీటూ తెచ్చుకున్నా. ఆర్థిక ఇబ్బందుల వల్ల బీఎస్సీలో చేరాల్సి వచ్చింది. తరవాత ఎలాగో ఎంబీఏ పూర్తిచేశా. బెంగళూరులోని ప్రముఖ ఆసుపత్రిలో మేనేజ్మెంట్ ట్రైనీగా ఉద్యోగమొచ్చింది. ఈలోగా పెళ్లికావడం, వెంటనే బాబు పుట్టడంతో కెరియర్కి బ్రేక్ పడింది. బాబా కాస్త పెరిగాక మళ్లీ ఉద్యోగంలో చేరా.. అయితే వ్యాపారంలోకి అడుగు పెడతానని ఎప్పుడూ అనుకోలేదు అంటారు ఆభా.

ఆలోచన ఎలా వచ్చిందంటే...

ముందు పనిచేసిన ఆసుపత్రిలోనే హెచ్ఆర్ డిగ్రీ చేరా. మా హాస్పిటల్ వార్షికోత్సవం... ఉద్యోగులందరికీ బహుమతులు ఇచ్చే బాధ్యత నాపై పడింది. ఆన్లైన్లో వెతికితే అన్నీ ఒకేచోట దొరికాయి. చేసేదేమీ లేక స్థానిక సంస్థల్ని ఆశ్రయించా. నా భర్తతో ఇదంతా చెప్పినప్పుడు ఆయనకూ ఇలాంటి ఎదురైంది అన్నారు. మనమే ఒక గిఫ్టింగ్ సంస్థను పెడదామా అన్నా. ఆలోచన బాగుంది కానీ వ్యాపారమంటే కష్టం. చాలా ఒత్తిళ్లు ఎదుర్కోవాలి. వద్దు అన్నారు. పర్వాలేదు నేను అన్నీ చూసుకుంటానని హామీ ఇచ్చాను. నా విశ్వాసం చూసి కాదనలేకపోయారు. అలా మొదలైందే యాంట్ మస్కట్. . ఆ పేరెందుకంటే... చీమలు కష్టజీవులు తమ కన్నా 50 రెట్లు ఎక్కువ బరువును మోస్తాయి. అందుకే వాటినే సంస్థ లోగోగా ఎంపిక చేసుకున్నా.. 2018లో నేను పొదుపు చేసిన రూ. పదిలక్షలతో వ్యాపారం. ఆఫీసు అవసరాలకు సంబంధించిన వస్తువులన్నీ మా దగ్గర దొరుకుతాయి. బహుమతులు బట్టలోనూ మా దగ్గర కొనొచ్చు. ముద్రణ ప్యాకింగ్ లాంటి వాటికి అవసరమైన సంస్థలను సంప్రదించాల్సిన పని లేదు. అన్నీ మేమే సమకూరుస్తాం. ఇప్పటి వరకూ ఏ ఆన్లైన్ వేదికలోనూ ఈ సదుపాయం లేదు. అందుకే వ్యాపారం విజయవంతం అవుతుంది. అనుకున్నా కాదీ రెండు నెలలైనా అర్డర్లు రాలేదు. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేశా. ఒక్కో కుపెనీ తిరిగి. మా సుష్ట గురించి చెప్పే క్రమంగా విక్రయాలు ప్రారంభమయ్యాయి. లాభాల బాట పడుతున్న సమయానికి బాక్స్ ఉత్పత్తులన్నీ మా దగ్గరే ఉండిపోయాయి. భారీ నష్టం. కోలుకోవడానికి ఏడాది పట్టింది. ప్రస్తుతం మా సంస్థ టర్నోవర్ రూ.16కోట్లకు చేరుకుంది. 350 రకాల ఉత్పత్తులను అందిస్తాం. దాన్ని రూ. 25కోట్లకు పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెబుతున్నారు. అలా కోరుకున్నది దొరికింది. అనుకున్నది జరగడం లేదంటూ చిన్నవాటికే నిరాశ. నిస్పృహల్లోకి వెళ్తే ఈతరానికి అలా ప్రయాణం స్ఫూర్తిదాయకమే కదూ. □

# అందాల రాణి ఆర్మీలో శిక్షణ..



**కశిశ్ మెత్వానీ... ఆర్మీలో చేరబోతోంది అనగానే చాలామంది షాకయ్యారు అందాల కిరీటం దక్కించుకున్న అమ్మాయి... సైన్యంలో చేరుతోందంటే ఆశ్చర్యమేగా మరి అయితే ఆ జాబితాలో ఆమె కుటుంబసభ్యులు కానీ... స్నేహితులు కానీ లేరు. పైగా కశిశ్ తీరు అంతే అనుకుంటారు. ఆసక్తిగా ఉంది కదూ... ఈమె గురించి ఇంకా తెలుసుకుదాం ..** చిన్న జీవితం దాన్ని ఏదోలా జీవించేస్తే ఎలా? ఫలానా వ్యక్తి అనగానే అశ్చర్యపడేలా ఎదగాలి! అంటుంది కాశీ అలాగని ఒక్క రంగంలోనే కొనసాగడమూ ఈమెకి ఇష్టం ఉండదు. 'తోచినవన్నీ చేస్తూ వెళ్లాలి... ప్రతిదానిలోనూ గుర్తింపు సాధించాలి' అన్నదీమె పిలాసఫీ పుట్టింది ముంబయిలో తరువాత షిల్లాంగ్ ఢిల్లీ... ఇలా తల్లిదండ్రుల వృత్తిరీత్యా చాలా చోట్ల పెరిగి చివరకు పుణెలో స్థిరపడింది. ఎనిమిదేళ్లు ఉంటాయేమో ఆ వయసులో తొలిసారి అందాల ప్రపంచం పరిచయమైంది. స్కూల్లో సరదాగా పోటీలు నిర్వహించే పాల్గొంది. అందరి మధ్య ర్యాంప్ మీద నడవడం.... మిరుమిట్లు గొలిపే లైట్లు, అడుగడుగునా క్లిక్ మనిపించే కెమెరాలు ఆ వాతావరణం తనకు బాగా నచ్చింది. ఎక్కడ అందాల పోటీలు జరుగుతున్నా యన్నా పాల్గొనేది. చిన్నతనం నుంచి స్కూలు, కాలేజ్, జిల్లా, రాష్ట్ర స్థాయుల్లో బోలెడు కిరీటాలూ గెలుచుకుంది, మోడల్ గానూ రాణించింది. ఇవన్నీ కాదు.. దేశానికి ప్రాబల్యం వహించేలా గెలవాలని లక్ష్యం పెట్టుకుంది అనుకున్నట్టుగానే 2022లో 'మిస్ ఇంటర్నేషనల్ ఇండియా' కిరీటాన్ని గెలుచుకుంది..చదువు,

**మోడలింగ్ అనుకుంటే...** కశివనతబలా బాగా వాయించగలను భరత నాట్యం చేస్తుంది. జాతీయస్థాయి పిస్తోల్ షూటర్. టేబుల్ టెన్నిస్, బాస్కెటీనాచీ క్రీడల్లోనూ పత్తా చాటి... బహుమతులూ గెలుచుకుంది చర్చల్లోనూ నిపుణురాలే. పోటీలో ఉంటే విజయం తనవే అనేస్తారంతా. 'క్రిటికల్ రాజ్' అనే ఎన్పోఓనీ పురం ప్లాస్మా, అవయవ దానం వాటిపై పనిచేస్తుందీ సంస్థ. పేదలకు విద్య చేరువ అవ్వడానికి ప్రోగ్రామ్ కొనసాగుతోంది. అన్నట్టు తను టెనీ స్పీకర్ కూడా, వీటన్నింటిలోపడే చదువుని పట్టిన పెట్టేసింది అనుకుంటున్నారేమో ఇండియన్ ఇన్ డిగ్రీ ఆఫ్ పెన్స్ వెంగళూరు నుంచి ఎంఎస్సీ న్యూరోసైన్స్ కిసిస్సీ పూర్తిచేసింది. తన ప్రతిభకు గుర్తింపుగా హార్వర్డ్ యూనివర్సిటీలో పీహెల్ని చేసే అవకాశాన్నీ పొందింది. మోడల్గా కాలగనమా వైచదువులకు హార్వర్డ్ వెళ్లడమో చేస్తుంది. అనుకున్నారంతా. ఎప్పట్లాగే చదువుతూనే మోదలింగి చేస్తుందని భావించారు కొందరు. కానీ రెండూ కాదని ఆర్మీలోకి అనుగు పెడతానంది.



24 ఏళ్ల కశిశ్.

**ఫైటర్ పైంట్ అన్నాలని...**చిన్నతనంలో ఆర్మీ స్కూల్లో చదువుకుంది, ఎన్సీపీ క్యాడెట్ కూడా, గణతంత్ర వేడుకల్లో విద్యార్థులకు నాయకత్వం వహించి ప్రధాని నరేంద్రమోదీ చేతులమీదుగా బెస్ట్ క్యాడెట్ అవార్డులో ప్రతి ఒక్కరికీ కలదు. వాటిని సాధించడానికి వైద్యంతోపాటు క్రమశిక్షణ కూడా కావాలి. నాకు వాటిని అందించింది, నన్ను ప్రతిదశలో ముందుకు తీసుకెళ్లింది అక్కడి శక్తే బందుకే నాకు బాగా దేశసేన చేయాలనుకున్నాను. నా కోసం నేను బతకదను నలుగురికి సాయపడాలి తోటివారికీ, రాబోయే తరాలకూ స్ఫూర్తిగా నిలవాలి అనుకునేదాన్ని పైగా ఫైటర్ ఫైలట్ అవ్వాలన్నది నా కలల్లో ఒకటి. ఆర్మీలో చేరడం ద్వారా దేశసేవ చేస్తూనే కన్నీ నెరవేర్చుకుంటోందిఖి అంటోంది కలిక్ ఇందు కోసం కంబైండ్ డిఫెన్స్ సర్వీసెస్ (సీడీఎస్) పరీక్ష రాసింది. అఖిల భారత స్థాయిలో రెండో ర్యాంకునీ సాధించి... చెన్నై ఆఫీసర్స్ ట్రేమింగ్ అకాడమీలో శిక్షణ తీసుకుంటోంది. చాలామంది ఈమెని టాలెంట్ ప్యాక్, ఆత్మవిశ్వాసం.. సేవకు ప్రతిరూపం అంటారు. తను శిక్షణ, ప్రణాళికతో సాగడం క్రమంగా. అలవర్చుకుంటే ఎవరైనా, విజేతలేనంటుంది. ఏదేమైనా కశిశ్ ప్రయాణం మాత్రం ఈ తరానికి స్ఫూర్తిదాయకం.

# అజ్రక్ చీరెలు అదరహో

అజ్రక్ మోడాల్ చీరలు తాజాగా అతివల మనసులను దోచుకుంటున్నాయి. మిలమిల మెరిసిపోతూ, మృదువుగా ఉండే ఈ చీరల ప్రత్యేకత వినూత్నమైన అజ్రక్ డిజైన్లలో దాగి ఉంటుంది. అదరగొట్టేస్తున్న అలాంటి కొన్ని అజ్రక్ చీరలు నవ్య పాఠకుల కోసం... మోడాల్ సిల్క్ మీద అజ్రక్ ప్రింట్లు అద్దుకున్న చీరలే అజ్రక్ మోడాల్ చీరలు. మోడాల్ అనే రయాన్ వస్త్రానికి పట్టును జోడిస్తే తయారయ్యే వస్త్రం మన్నిక ఎక్కువ. సుతిమెత్తగా, సౌకర్యవంతంగా ఉండే ఈ వస్త్రానికి పట్టును జోడించి, విలాసవంతమైన, మెరుపులీనే అందమైన చీరలను రూపొందిస్తూ ఉంటారు. అజ్రక్ అనే ప్రాచీన చేనేత నైపుణ్యం గుజరాత్, రాజస్థాన్లలో రూపం పోసుకుని భారతదేశమంతా విస్తరించింది. ఈ చీరల మీద అద్దే కుర్రచ్ అద్దకాలు విభిన్నంగా ఉండి, చీరలకు సరికొత్త హంగులను తెచ్చిపెడతాయి. ఎరుపు మెరుపు అజ్రక్ చీరల్లో ఎరుపు రంగే ఎక్కువగా ఆకట్టుకుంటూ ఉంటుంది. కాబట్టే ఈ రంగు చీరలు ఎక్కువగా రూపొందుతూ ఉంటాయి. ఎరుపుతో పాటు నలుపు, నీలం రంగుల చీరలు, మిశ్రమ రంగులు చీరలు కూడా మహిళలను ఆకట్టుకుంటున్నాయి. చేనేత పనితనం, అందమైన అద్దకాల సమ్మేళనం వల్ల సృజనాత్మకతతో కూడిన అజ్రక్ చీరలు రూపొందుతున్నాయి. కలకాలం చెక్కుచెదరని రంగులు, అద్దకాలు, మెరుపు కోల్పోని జరీ ఈ చీరల ప్రత్యేకతలు. ఇలా సింగారించాలిఅజ్రక్ చీరలతో పాటు కుట్టించే జాకెట్టుతోనే చీర మొత్తానికి ఆకర్షణ చేకూరుతుంది. కాబట్టి సాదాసీదాగా కాకుండా, వినూత్నమైన తరహాలో జాకెట్లను కుట్టించుకోవాలి. జరీ అంచు చేతుల మీదకు వచ్చేలా, వెనకవైపు డోరీలు ఉండేలా కుట్టించుకోవాలి. కుందన్, పోల్కీ హారాలు, సంప్రదాయ ఆభరణాలు ఈ తరహా చీరలకు ఎంతో బాగా నప్పుతాయి.












ఫ్యాషన్ ఫ్యాషన్

# కళ్లకింద నలుపా.. తగ్గిద్దామిలా!



సమస్య చిన్నదైనా, పెద్దదైనా పరే.. కాస్త ఆలోచించడం మొదలుపెడితే ఓ పట్టాన నిద్రరాదు. ఇలా ఒకటి రెండు రాత్రులు సరిగా విద్రపోకపోతే చాలు... కళ్ల కింద నల్లటి వలయాలు వస్తాయి. ఇదే కాదు, ఒక్కోసారి పోషకాహార లేమి కూడా దీనికి కారణం కావొచ్చు. కానీ, ఒకసారి వస్తే మాత్రం ఓ పట్టాన తగ్గుముఖం పట్టవు. ఇలాంటప్పుడు సులువుగా పోయే ఈ సహజ చిట్కాలు పాటించండి. మీ సమస్య పరిష్కారం కావొచ్చు.

**బాదం నూనె:** విటమిన్క ఎక్కువగా ఉండే బాదం నూనె యాంటిల్ ఇన్ఫ్లమేటరీగా పనిచేసి కళ్లకింద వాపు తగ్గుతుంది. క్రమంగా చర్మ రంగునీ మెరుగుపర స్తుంది. అందుకే రోజూ నిద్రపోయే ముందు.... రెండు చుక్కలు రాసి మృదువుగా రెండు మూడు నిమిషాలైనా మర్దన చేయండి చాలు. ఫలితం కనిపిస్తుంది.

**టొమాటో,** నల్లటి వలయాల్ని తగ్గించే గుణం టొమాటోలకు ఉంది. సమాన పరిమాణంలో నిమ్మరసం, బొమాటో గుజ్జుని తీసుకుని కలుపుకోవాలి. ఈ రసాన్ని కళ్లకింద రాసుకుంటే నల్లటి వలయాలు దూరమవుతాయి. ఇలా రోజుకి రెండు సార్లు చేయగలిగితే మంచి ఫలితం కనిపిస్తుంది.

**టీ బ్యాగులు:** వాడేసిన టీ బ్యాగులను మరోసారి గోరువెచ్చని నీళ్లలో ముంచి తీసి వాటిని మూసిన కళ్లపై ఉంచుకోవాలి. ఇలా చేయడం వల్ల వాపు తగ్గుతుంది. నల్లటి వలయాలు దూరమవుతాయి. హాయిగానూ నిద్రపోవచ్చు. ఇలానే కీరదోస ముక్కల్ని ఉంచుకున్నా ఇన్స్టంట్గా ఉపశమనం లభిస్తుంది. □

# శ్వాసకోశ వ్యాధులు - క్షయ


ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

క్షయ అనే పదం లాటిన్ పదం. ఇది ట్యూబర్క్యులా మైకోబాక్టీరియం. ట్యూబర్కులోసిస్ అనే బాసిల్లెద్వారా కలిగే ఒక అంటువ్యాధి. ఇది ఊపిరితిత్తుల్ని ప్రభావితం చేయడమే కాకుండా ఇతర శ్వాసకోశవ్యాధుల్లో కూడా కన్పిస్తుంది. 33% మందిలో గుప్త క్షయవ్యాధిగా ఉండి. శ్వాసకోశవ్యాధులు వచ్చినపుడు అంటువ్యాధిగా మారే ప్రమాదం ఉంది. శ్వాసకోశ వ్యాధులు 10% మందిలో వస్తే ఇన్ఫెక్షన్స్ శ్వాసకోశవ్యవస్థలోని ఏదైనా భాగాన్ని ప్రభావితం చేయడం వల్ల అధిక మరణాలకి కారణమవుతుంది. ఇది దీర్ఘకాలిక శ్వాసకోశవ్యాధిగా కూడా మారవచ్చు. ప్రపంచవ్యాప్తంగా శ్వాసకోశవ్యాధిగా అనేక వ్యాధుల్లో ఇది ఒక సాధారణ మరియు ముఖ్యమైన కారణంగా పరిణమిస్తుంది. ఇది గాలి ద్వారా రోగులతో సన్నిహితంగా ఉన్నప్పుడు తుమ్మడం, దగ్గడం ద్వారా, ఉమ్మివేయడం ద్వారా కఫం ద్వారా వ్యాప్తిస్తుంది. ఇది స్త్రీలలో కన్నా పురుషుల్లోనే ఎక్కువగా కన్పిస్తుంది. ఇతర శ్వాసకోశ వ్యాధుల్లో క్షయ ఏవిధంగా పరిణమిస్తుందో తెలుసుకుందాం.

**.క్రానిక్ బ్రాంకైటిస్ :** ఇది పిల్లల్లో మరియు పెద్దల్లో కన్పించే సాధారణమైన వ్యాధి. బ్రాంకియల్ ట్యూబ్స్ యొక్క జిగురుపొరల వాపుని బ్రాంకైటిస్ అంటారు. దీన్నే ఛాతీ జలుబు అని అంటారు. దీనివల్ల శ్వాసనాళాల్లో అబ్స్ట్రక్షన్ ఏర్పడుతుంది. ఇది ఎక్కువగా పల్మోనరీ టి.బి.తో కలిసివస్తుంది. ఇది ధదూపపానం చేసేవారిలో వాతావరణ కాలుష్యంలో నివశించేవారిలో ఎక్కువగా కన్పిస్తుంది. దీని వల్ల ఎంఫైసిమా, సెకండరీ ఇన్ఫెక్షన్స్ వచ్చే అవకాశముంది.



**ఎంఫైసిమా :** వీరిలో ఆల్వియోలై ఓవర్ ఇన్ఫ్లేట్ అయి ఉంటుంది. అల్వియోలై గోడల్లో డిస్ట్రక్టివ్ ఛేంజ్స్ ఉంటాయి. బ్రాంకోస్టెనోసిస్ వల్ల బ్రాంకస్లో అబ్స్ట్రక్షన్: ఏర్పడినపుడు టి.బి. వల్ల లోకలైజ్డ్ అబ్స్ట్రక్టివ్ ఎంఫైసిమా వస్తుంది. దీనివల్ల లంగ్ కొలాప్స్, ఫైబ్రోసిస్, నాన్ అబ్స్ట్రక్టివ్ పల్మోనరీ ఓవర్ ఇన్ఫ్లమేషన్ వంటి విషమ పరిస్థితులు ఏర్పడతాయి.

**బ్రాంకైక్టసిస్ :** ఇన్ఫెక్షన్ వల్ల బ్రాంఖియల్ వాల్స్ వీక్ కావడం వల్ల ఫ్లైరల్ ప్రెషర్ పెరిగి బ్రాంకియల్ వాల్స్ సాగినట్లవుతుంది. ఇది కోలప్స్, ఫైబ్రోసిస్ వల్ల జరిగే అవకాశముంది అంతేగాకుండా నరబాంభీయల్ స్ట్రిక్టర్, పారెన్కైమల్ డిసీజ్, ఎండో నరబాంబి యల్ డిసీజ్ వచ్చినప్పుడు నరబాంక్టైక్టసిస్తో క్షయవ్యాధి ఉన్న ప్పుడు వస్తుంది. ఇది ఎక్కువగా ఊపిరితిత్తుల పైభాగంలో కన్పిస్తుంది.

క్రానిక్ కార్పల్మోనెల్ : పరైన్కైమల్ (ఊపియిఇతిత్తుల కణజాలం) వచ్చిన్నం వల్ల పల్మోనరీ వాస్కులారిటీ (రక్త సరఫరా తగ్గుతుంది. దీనివల్ల కుడి వెంట్రికిల్పై వత్తిడి ఏర్పడి పల్మోనరీ హైపర్టెన్షన్ వస్తుంది.

**బ్రాంకోజెనిక్ కార్సినోమా:** పల్మోనరీ ట్యూమర్స్ టి.బితో కలిసి వస్తాయి.

**న్యూమోనియా:** న్యూమోనియా రావడానికిదాదాపు 30 కారణం దీనివల్ల లంగ్అబ్సెస్ రెస్పిరేటరీ ఫెయిల్యూర్, సెప్సిస్ వంటి విషమ పిరిసనతులు ఏర్పడతాయి.

**సార్కయడోసిస్:** ఇది క్రానిక్ ఎపిథిలియాడ్ సెల్ గ్రాన్యులోనూ ఇది ఊపరిరితిత్తులు, లింఫ్నోడ్స్, లివర్ స్లీఎన్, ఎముకలు, చర్మంలో వస్తుంది. □

# ఆరోగ్యానికి అశ్వగంధ-టీ

టీ అంటే తేయాకుతో చేసేదే అనే రోజులు పోయాయి. ఆరోగ్య స్పృహ పెరగడంతో హెర్బల్ చాయ్లకు ప్రాధాన్యత పెరిగింది. వాటిలో ఈ అశ్వగంధ టీ ఒకటి. చిటికెడు అశ్వగంధ పొడి, రెండు తులసి ఆకులు, కాసిన్ని నీళ్లు తీసుకుని వేడి చేసి బాగా మరిగించాలి. అది కప్పు అయ్యాక వడకట్టి కాస్త తేనె కలిపి గోరువెచ్చగా తాగితే సరి. ఈ టీలో ఉండే ఔషధగుణాలు రోగనిరోధక శక్తిని పెంచి మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయని ఆయుర్వేదశాస్త్రం చెబుతోంది. ముఖ్యంగా ఒత్తిడినీ, వాపుల్ని తగ్గించగలదట. జలుబు, శ్వాసకోస ఇబ్బందుల నుంచి తక్షణ ఉపశమనమూ కలిగిస్తుంది. ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ అధ్యయనం రుమటాయిడ్ ఆర్థరైట్స్తో బాధపడేవారికి చక్కటి పరిష్కారమని తెలియజేస్తోంది. మరో పరిశోధన... దీన్ని తీసుకున్నవారిలో రక్తంలో గ్లూకోజ్ నిల్వలు తగరాన్ని గుర్తించింది. థైరాయిడ్, అడ్రినల్ గ్రంథుల పనితీరు మెరుగుపరిచి హార్మోన్ల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచగలదని చెబుతోంది. ఫైటో మెడిసిన్ జర్నల్లో ప్రచురితమైన మరో రిసెర్చ్... ఆశ్వగంధ టీని రోజూ తీసుకుంటూ ఉంటే.. ఆందోళన, డిప్రెషన్ అదుపులోకి వస్తుందని అంటోంది. ఇక, దీన్ని రాత్రిపూట తీసుకుంటే.. మంచి నిద్ర పడుతుందట. ఈ టీలో ఐరన్ ఎక్కువగా ఉండటం వల్ల రక్తహీనత నివారణకూ సాయపడు తుందట. □



# తెలుసుకుందాం..

గర్భ ధారణ సమయంలో పిండ కణాల (ఫీటల్ సెల్స్) తల్లి రక్తప్రవాహంలోకి, కణజాలాల్లోకి ప్రవేశిస్తా యట. అవే స్టెమ్ సెల్స్ పనిచేసి, పాడైపోయిన కోల్పోయినను బాగు చేస్తాయట. మెదడు, రక్తం, చర్మం, కాలేయం... వంటివాటిల్లో ఈ కణాలు ఏళ్లతరబడి ఉండగలవట. దీన్నే 'ఫీటల్ మైక్రోచిమిరిణం' అంటారు. . □

# ఆత్మస్తుతి..పరనింద

శ్రీమహావిష్ణువు అంశతో పృథువు, లక్ష్మీదేవి అంశతో ఆయన అర్ధాంగిగా అర్చి ఆవిర్భవించారు.. పురోహితులు పృథువుకు చక్రవర్తిగా రాజ్యాభిషేకం చేశారు. ఆ రాజదంపతులకు శ్రీమహావిష్ణువు సుదర్శన చక్రాన్ని, పరమేశ్వరుడు అర్ధచంద్రాకార ఒరతో కూడినఖడ్గాన్ని, బ్రహ్మదేవుడు వేదమయ కవచాన్ని, సరస్వతీదేవి ముత్యాల హారాన్ని, వాయుదేవుడు స్వచ్ఛమైన తెల్లని వింజామరలను, ఇంద్రుడు కిరీటాన్ని, యముడు రాజదండాన్ని..

ఇలా దేవతలందరూ విశేష కానుకగా నిలిచారు. ఆ వైభోగాలతో పృథు చక్రవర్తి, ఆయన ధర్మపత్ని సింహాసనంపై రాజఠీవితో భాసిస్తున్నారు. ఇంతలో నందిమాగధులు సభలో ప్రవేశించారు. పొగడ్తలే పనిగా పెట్టుకొని పృథుచక్రవర్తిని అనేక విధాలుగా ప్రస్తుతించారు. స్థితప్రజ్ఞుడైన ఆ చక్రవర్తి ఆ స్తోత్రాలను అలకించి చిరునవ్వు నవ్వుతూ వందిమాగధుల్లారా! నాలో సద్గుణాలు ఉంటే మీరు పొగడవచ్చు. కానీ అటువంటివి ఏవీ నాలో లేవు. మీ స్తుతులకు నేను అర్హుడిని కాను. ఇకముందు నాలో సద్గుణాలు కనిపిస్తే అప్పుడు కీర్తించండి అయితే భగవంతుడైన శ్రీమహావిష్ణువు సుగుణాలు అన్ని లోకాల్లో సుప్రసిద్ధాలు. మొదట ఆయన గుణాలను గానం చేయండి. సర్వ స్తోత్రాలకు అర్హుడు ఆయనే! పైస్థానంలో ఉన్నవారు సామాన్యులే అయినప్పటికీ.. వారికి మహాత్ములు ఆపాదించి పొగుడుతారు మీలాంటి వారు కానీ లేని గుణాలను చూపించడం ఎలా అనిపిస్తుందో? ఎదుటివారి మాటలు విని ఏ వ్యక్తి అయినా తనలో లేని గొప్పతనాన్ని గుర్తించి భ్రమపడితే, గర్వపడితే, అలాంటి మందమతిని చూసి అందరూ లోలోన నవ్వుకుంటారు. ఆ విధంగా అభాసుపాలవుతారు ఎప్పుడు కూడా నిర్మల మనసుతో ఉంటారు. అందరి పట్ల అభిమానం చూపిస్తారు. ఉదాత్తచిత్తులైన వారు ఆత్మస్తుతి, పరనింద దోషమని గుర్తించి వాటికి దూరంగా ఉంటారు. ఈ రెండు భగవంతుణ్ణి మనకు దూరం చేస్తుంది అంటూ వివరించాడు. శ్రీమద్భాగవతంలో సాక్షాత్తు పరమాత్ముడు పృథుచక్రవర్తి రూపంలో పలికిన

ఆధ్యాత్మికం

# ముగ్గులకు ఆహ్వానం



**ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.**

**సూచనలు :**

- ★ గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
- ★ ఇటీవల తీసుకున్న పాస్పోర్ట్సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
- ★ మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
- ★ ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
- ★ ముగ్గులు క్లియర్గా, రంగులతో కనిపించాలి.
- ★ మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.


**మా చిరునామా**
ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.
**Gmail: cheli@vaartha.com**

# వణికించే పేస్ బౌలర్లు


బుమ్రా


రబడా


హర్షల్


దీపక్ చాహర్

## టైటిల్‌పైనే ఫ్రాంచైజీల లుక్
## ఐపిఎల్ కోసం పేస్ బౌలింగ్ బలోపేతం

**న్యూ ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025 టైటిల్ సాధించే దిశగా ఫ్రాంచైజీలు కసరత్తు చేస్తున్నాయి. ఇందులో భాగంగా పేస్ బౌలింగ్‌పైనే దృష్టిసారించాయి. 2025 సీజన్‌కు సిద్ధమైన జట్లు తమ బలహీనతలను తగ్గించుకునేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నాయి. అయితే, కొన్ని జట్లు ప్రత్యేకంగా పేస్ బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేయడంలో సఫలమయ్యాయి. పేస్ బౌలర్లు భాగస్వామ్యాలను విడదీయడం, డెత్ ఓవర్లలో నియంత్రణను కల్పించడం వంటి కీలక బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఈ కారణంగా పేస్ అటాక్ పటిష్ఠత ఐపీఎల్ విజయానికి ఎంతో కీలకం కానుంది. ఐపీఎల్-2025 సీజన్‌కు గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తమ పేస్ బౌలింగ్ విభాగాలను గణనీయంగా బలోపేతం చేశాయి. గుజరాత్ సిరాజ్, రబడా, కృష్ణలతో ముందడుగు వేసింది. ముంబై, బుమ్రా, బౌల్ట్, చాహర్‌లతో పటిష్ఠతను అందుకుంది. హైదరాబాద్ కమిన్స్, షమీ, హర్షల్‌లతో తమ దాడిని సమతుల్యంగా ఉంచింది. వచ్చే ఐపీఎల్ టోర్నమెంట్‌లో వీరి ప్రదర్శన కీలకంగా మారనుంది. గుజరాత్ ఈ సీజన్‌లో పేస్ విభాగాన్ని గణనీయంగా మెరుగుపరిచింది. గత సీజన్‌లో వారి పేస్ బౌలింగ్ విభాగం బలహీనంగా కనిపించగా, ఈసారి మహ్మద్ సిరాజ్, కగిసో రబడా, ప్రసిద్ధ్ కృష్ణల చేరికతో దాన్ని బలపరిచింది. అదనంగా గెరాల్డ్ కోయెట్జీ, ఇషాంత్ శర్మ, అర్షద్ ఖాన్‌లను బ్యాకప్‌లుగా తీసుకుని మరింత దృడంగా కనిపిస్తోంది. సిరాజ్, రబడా పవర్‌ప్లేలో ముమ్మర దాడిని ప్రారంభిస్తే, కృష్ణ మద్దతుగా నిలుస్తారు. డెత్ ఓవర్లలో కూడా ఈత్రయం బాగా రాణించగలదు, అందువల్ల గుజరాత్ పేస్ దాడి సమతుల్యంగా ఉంటుంది. అలాగే గతంలో జస్ప్రీత్ బుమ్రాపై ఎక్కువగా ఆధారపడ్డ ముంబై, ఈసారి ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్‌లను జట్టులో చేర్చింది.

హార్దిక్ పాండ్యా కూడా పేస్ విభాగానికి సమతుల్యతను అందించి, బలాన్ని పెంచాడు. రీస్ టోప్లీ, లిజాద్ విలియమ్స్ వంటి బ్యాకప్‌లతో జట్టు మరింత పటిష్ఠంగా ఉంది. బుమ్రా, బౌల్ట్, చాహర్ పవర్‌ప్లేలో అద్భుతంగా రాణించగలరు, ఇక డెత్ ఓవర్లలోకూడా వారి ప్రదర్శన విశ్వసనీయంగా ఉంటుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ విషయానికి వస్తే ఐపిఎల్‌లో బౌలింగ్ ఎటాక్ అనగానే గుర్తొచ్చే మొదటి పేరు హైదరాబాద్. ఈ సీజన్‌లో దూకుడు బ్యాటింగ్ లైనప్‌తో పాటు గట్టి పేస్ అటాక్‌ను రూపొందించింది. పాట్ కమిన్స్‌ను నిలుపుకుని, మహ్మద్ షమీ, హర్షల్ పటేల్‌లను జట్టులో చేర్చింది. షమీ, కమ్మిన్స్ పవర్‌ప్లేలో కీలక పాత్ర పోషిస్తే, డెత్ ఓవర్లలో హర్షల్ పటేల్ కీలకంగా వ్యవహరిస్తారు. షమీ, హర్షల్ ఇద్దరూ గతంలో పర్పుల్ క్యాప్ విజేతలు కావడం, జట్టుకు గొప్ప అనుభవాన్ని తెచ్చిపెట్టింది.

బ్రైడాన్ కార్సే, జయదేవ్ ఉనద్కట్, సిమర్‌జీత్ సింగ్ వంటి బ్యాకప్‌లతో సన్‌రైజర్స్ పేస్ అటాక్ మరింత బలంగా కనిపిస్తోంది. ఈ మూడు జట్లు తమ పేస్ బౌలింగ్ విభాగాలను పటిష్టం చేయడం ద్వారా ఐపీఎల్ 2025లో విజయవంతమైన ప్రదర్శన కోసం సిద్ధంగా ఉన్నాయి. టోర్నమెంట్‌లో ఈజట్ల పేస్ బౌలింగ్ ఎలా ప్రభావం చూపుతుందో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది.



## జూనియర్ మహిళల ఆసియా కప్
# భారత్ జట్టు ఖరారు
### తెలంగాణ, ఆంధ్ర అమ్మాయిలకు చోటు
### 15న తొలి పోరులో పాకిస్థాన్‌తో ఢీ

**న్యూ ఢిల్లీ:** జూనియర్ మహిళల ఆసియా కప్‌లో పాల్గొననున్న భారత అండర్-19 జట్టును ఖరారు చేస్తూ భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెలక్టర్లు నిర్ణయం తీసుకున్నారు. కౌలాలంపూర్ వేదికగా ఈ నెల 15 నుంచి 22 వరకు జూనియర్ మహిళల ఆసియా కప్ జరగనుంది. ఈ జట్టులో తెలంగాణకు చెందిన గొంగడి త్రిష, కేసరి ధృతి, ఆంధ్రప్రదేశ్ అమ్మాయి షబ్నమ్ చోటు దక్కించుకున్నారు. సెలెక్షన్ కమిటీ 15 మందితో కూడిన జట్టును ప్రకటించింది. నికీప్రసాద్ భారత జట్టుకు సారథ్యం వహించనుండగా, తసనికా చాల్కె వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనుంది. అండర్-19 ప్రపంచ కప్‌లో ఆడిన అనుభవం ఉన్న త్రిషతో పాటు మహిళల ఐపిఎల్లో గుజరాత్ జెయింట్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న షబ్నమ్ ఇందులో చోటు దక్కించుకున్నారు. కాగా బంగ్లాదేశ్, శ్రీలంక, మలేసియా గ్రూప్-బిలో ఉన్నాయి. టోర్నీ ఆరంభ పోరులో ఆదివారం చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో భారత జట్టు తలపడుతుంది. గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచిన రెండేసి జట్లు సూపర్-4కు అర్హత సాధించనున్నాయి. అందులో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు ఈ నెల 22 జరగనున్న ఫైనల్లో తలపడనున్నాయి. ఇక భారత జట్టులో నికీప్రసాద్ (కెప్టెన్), సనికా చాల్కె (వైస్ కెపెన్ట్), గొంగడి త్రిష, కమలిని, భావిక అహిరె, ఈశ్వరి అవాసరె, మిథిలా వినోద్, జోషిత, సోనమ్ యాదవ్, పరుణిక సిసోడియా, కేసరి ధృతి, ఆయుషి శుక్లా, అనందిత కిషోర్, షబ్నమ్, నందన. స్టాండ్‌బైలుగా హర్లీగాలా, హ్యాపీ కుమారి, గగులోత్ కావ్యశ్రీ, గాయత్రి ఉన్నారు.

## జనవరిలో ఐఎస్‌పిఎల్ సీజన్ 2
### వేలంలో 20.50 లక్షలతో అభిషేక్ ముంబై సొంతం



**న్యూ ఢిల్లీ:** ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ (ఐఎస్‌పిఎల్)-2025, రెండో సీజన్‌కు రంగం సిద్ధమైంది. వచ్చే జనవరి 26 నుంచి ఫిబ్రవరి 15వతేదీ వరకు జరిగే టోర్నీ కోసం ముంబైలో ఆటగాళ్ల వేలంపాట నిర్వహించారు. ఇందులో లుధియానాకు చెందిన అభిషేక్ కుమార్ దాల్హోర్‌ను రికార్డు స్థాయిలో 20.50 లక్షల రూపాయలకు ముంబై మాజీ జట్టు సొంతం చేసుకుంది. లీగ్‌కు ఎంపికైన అతి పిన్న వయసు (15 ఏండ్లు) ప్లేయర్‌గా శ్రీనగర్‌కు చెందిన షరిక్ యాసిర్ నిలిచాడు. దేశంలోని 55 నగరాల నుంచి దాదాపు 30 లక్షలకు పైగా ప్లేయర్లు దరఖాస్తు చేసుకోగా, 350 మందికి వేలంలో అవవకాశం లభించింది. ఇందులో నుంచి 96 మంది ప్లేయర్లను ఆయా ఫ్రాంచైజీలు ఎంపిక చేసుకున్నాయి. హైదరాబాద్ నుంచి ప్రముఖ సినీ నటుడు రామ్‌చరణ్ యాజమాన్యంలో ఫాల్కన్ రైజర్స్ హైదరాబాద్ పోటీపడుతున్నది.



## గెలిచి నిలిచిన గాయత్రి-ట్రెసా జోడీ

**న్యూ ఢిల్లీ:** బ్యాడ్మింటన్ సీజన్ ముగింపు టోర్నమెంట్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో భారత్ జోడీ పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ తొలి విజయం నమోదు చేసుకుంది. మొదటిసారి ఈ టోర్నీకి అర్హత సాధించిన గాయత్రి-ట్రెసా జంట తొలి లీగ్ మ్యాచ్‌లో ప్రపంచ నంబర్ జోడీ చేతిలో ఓడినా, రెండో మ్యాచ్‌లో తిరిగి పుంజుకుంది. గ్రూప్ ఎలో భాగంగా చైనాలోని హాంగ్జౌలో జరిగిన పోరులో గాయత్రి-ట్రెసా ద్వయం 21-19, 21-19తో ప్రపంచ ఆరో ర్యాంకర్, మలేసియాకు చెందిన పియర్లీటాన్-థీనా మరళీధరన్ జంటపై గెలుపొందింది. 46 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో మలేసియా జోడీ ఒకదశలో వరుసగా 6 పాయింట్లు సాధించి ఆధిక్యం కనపర్చే ప్రయత్నం చేయగా, భారత్ జంట కీలక సమయాల్లో విజృంభించి గేమును సొంతం చేసుకుంది. అలాగే రెండో గేమ్‌లోనూ ఆధిక్యం చేతులు మారుతూ సాగినా, చివరకు గాయత్రి-ట్రెసా జంటనే విజయం వరించింది

## ప్రొ కబడ్డీలో తెలుగు టైటాన్స్ ఓటమి
### 27-33 తేడాతో దబంగ్ ఢిల్లీ గెలుపు



**న్యూ ఢిల్లీ:** ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) 11వ సీజన్లో తెలుగు టైటాన్స్ జట్టు ఖాతాలో మరో పరాజయం చేరింది. పూణేలో జరిగిన పోరులో తెలుగు టైటాన్స్ 27-33 పాయింట్ల తేడాతో దబంగ్ ఢిల్లీ చేతిలో ఓటమిపాలైంది. టైటాన్స్ తరఫున విజయ్ మలిక్ 10 పాయింట్లు, ఆశిష్ నర్వాల్ 8 పాయింట్లు సాధించారు. దబంగ్ ఢిల్లీ తరఫున స్టార్ రెయిడర్ నవీన్ కుమార్ 11 పాయింట్లతో రాణించగా, ఆశు మలిక్ 9 పాయింట్లతో అతడికి సహకరించాడు. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లోన ఢిల్లీ 21 రెయిడ్ పాయింట్లు సాధించగా, టైటాన్స్ 20 రెయిడ్ పాయింట్లు సాధించింది.

అయితే టైటాన్స్ రెండుసార్లు ఆలౌటై ప్రత్యర్థికి 4 పాయింట్లు సమర్పించుకోగా ఢిల్లీ జట్టు ఒకేసారి ఆలౌటైంది. తాజా సీజన్లో 19 మ్యాచ్ ఆడిన టైటాన్స్ 10 విజయాలు, 9 పరాజయాలతో 55 పాయింట్లు ఖాతా లో వేసుకొని ఆరో స్థానంలో నిలిచింది. ఇక దబంగ్ ఢిల్లీ 18 మ్యాచ్‌లు ఆడగా, 9 విజయాలు, 5 పరాజయాలు, 4 టైలతో 61 పాయింట్లు సాధించి రెండో స్థానానికి ఎగబాకింది.

కాగా యూపీయోధాస్, బెంగాల్ వారియర్స్ మధ్య జరిగిన మరో మ్యాచ్ 31-31 పాయింట్లతో టైగా ముగిసింది. యూపీ యోధాస్ తరఫున గగన్ గౌడ 11 పాయింట్లతో రాణించగా, బెంగాల్ వారియర్స్ తరఫున ప్రణయ్ 10 పాయింట్లతో సత్తాచాటాడు. పాయింట్ల పట్టికలో యూపీ యోధాస్ 59 పాయింట్లతో నాలుగో స్థానానికి చేరగా, బెంగాల్ వారియర్స్ 40 పాయింట్లతో 9వ స్థానంలో ఉంది.

# ఆరోసారి ఫోర్బ్స్ జాబితాలో నిర్మలమ్మ

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి అరుదైన గౌరవం దక్కించుకున్నారు. 2024 సంవత్సరానికి గానూ ప్రపంచంలోనే అత్యంతశక్తిమంతమైన మహిళల జాబితాను ఫోర్బ్స్ తాజాగా ప్రకటించింది. ఇందులో వరుసగా ఆరోసారి నిర్మలమ్మకు చోటు లభించింది. భారత్ నుంచి మొత్తం ముగ్గురు మహిళలు ఈ జాబితాలో ఉండగా, వారిలో ఆర్థిక మంత్రి (నిర్మలా సీతారామన్) అగ్రస్థానంలో ఉండటం విశేషం. ప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో నిర్మలా సీతారామన్ 28వ స్థానంలో నిలిచారు. ఆమె 32వ స్థానంలో ఉన్న సంగతి తెలిసిందే. ఇక, భారత్ నుంచి హెచ్‌సీఎల్ కార్పొరేషన్ చైర్పర్సన్ రోష్నీ నాదార్ మల్హోత్రా (రోష్నీ నాదార్ మల్హోత్రా) ఈ జాబితాలో 81వ స్థానం దక్కించుకున్నారు. ఈమె 60వ స్థానంలో ఉన్నారు. బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందర్ షా తాజా జాబితాలో 82వ స్థానంలో నిలిచారు. ఆమె కూడా శక్తిమంతమైన మహిళగా చోటు దక్కించుకున్నారు. ఇక, ఈ జాబితా కమీషన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లెయెన్ మరోసారి అగ్ర స్థానం దక్కించుకున్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ అధిపతి క్రిస్టినా లగార్డ్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని రెండు, మూడు స్థానాలను సొంతం చేసుకున్నారు. బిలేట్స్ మాజీ భార్య మిలిందా. ఫ్రెంచ్ గేట్స్ (8వ స్థానం), అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ మాజీ సతీమణి స్కాట్ (3వ స్థానం), ప్రముఖ పాప్ గాయని టేలర్ స్విఫ్ట్ (23వ స్థానం) వంటి వారు ఈ జాబితాలో ఉన్నారు.



భారత్‌ని తొలి, పూర్తిస్థాయి ఆర్థికమంత్రి అయిన నిర్మలా సీతారామన్, రాజకీయాల్లోకి రాక ముందు బ్రిటన్ అగ్రికల్చర్ ఇంజినీర్స్ అసోసియేషన్, బీబీసీ వరల్డ్ సర్వీస్‌లలో కీలక పదవులు నిర్వర్తించారు. హెచ్‌సీఎల్ వ్యవస్థాపకుడు శివన్‌దార్ కుమార్తె రోష్నీ నాదార్ మల్హోత్రా, జులై 2020లో హెచ్‌సీఎల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వ్యూహాత్మక నిర్ణయాలతో కంపెనీని అగ్రపదంలో నడిపిస్తున్నారని ఫోర్బ్స్‌ని ప్రకటించింది. 1978లో కిరణ్ మజుందర్ షా బయోకాన్ను నెలకొల్పారు. ఆ తర్వాత కాలంలో ఆమె భారత్‌లో అత్యంత సంపన్న మహిళల్లో ఒకరుగా ఎదిగారు. బయోకాన్కు మలేషియాలోని జోహర్‌లో ఆసియాలోనే అతిపెద్ద ఇన్సులిన్ పరిశ్రమ ఉంది.

## మహిళల కోసం 'ఉబేర్ మోటో ఉమెన్'

**వాషింగ్టన్, డిసెంబరు 13:** అమెరికన్ కంపెనీ ఉబేర్ తాజాగా మహిళలకు ఒక గుడ్ న్యూస్ అందించింది. బెంగళూరులో మహిళలకు మాత్రమే బైక్ రైడ్స్ అందించడం ఇదే తొలి సారి. ఉబేర్ ఒక ప్రకటనలో ఈఆన్‌డిమాండ్ టూవీలర్ సర్వీస్ మహిళలను మహిళా డ్రైవర్లతో కలుపుతుందని ఇంకా మహిళల భద్రత అలాగే అవసరాలను తీర్చడానికి రూపొందించారు. దీనితో పాటు మహిళా డ్రైవర్లకు డబ్బు సంపాదించడానికి ఒక అవకాశం కూడా లభిస్తుంది అని తెలిపింది. మహిళా రైడర్లు, డ్రైవర్ల నుండి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఈ సర్వీస్ ప్రారంభించినట్లు కంపెనీ తెలిపింది. ఉబేర్ మోటో ఉమెన్ అనేది మహిళా డ్రైవర్లతో ప్రయాణించడానికి ఇష్టపడే మహిళలకు సురక్షితమైన, అనుకూలమైన అప్షన్. ఉబేర్ ఇండియా అండ్ దక్షిణాసియా రీజినల్ బిజినెస్ ఆపరేషన్స్ హెడ్ అభిషేక్ పాధ్యే మాట్లాడుతూ ఉబేర్ మోటో ఉమెన్‌తో మేము మహిళలకు సురక్షితమైన ఇంకా సౌకర్యవంతమైన రైడ్ అప్షన్ అందించడమేకాకుండా భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగంలో పోటీపడేలా మహిళా డ్రైవర్లకు అవకాశం కల్పిస్తున్నాము. అలాగే మొబిలిటీసెగ్మెంట్లలో డబ్బు సంపాదించే అవకాశాన్ని కూడా అందిస్తోందని అన్నారు. బెంగళూరులోని అన్ని ప్రముఖప్రాంతాల్లో 'ఉబేర్ మోటో ఉమెన్' అందుబాటులో ఉంటుందని కంపెనీ తెలిపింది. ఉబర్‌రైడర్స్ ప్రయాణ వివరాలను రియల్‌టైం ట్రాకింగ్ చేసేందుకు ఐదు కాంటాక్ట్స్‌కి షేర్ చేయవచ్చు. అయితే యూజర్ ప్రైవసీ రక్షించడానికి ఫోన్ నంబర్స్ అలాగే డ్రాప్‌ఆఫ్ లొకేషన్‌లు గుర్తించకుండా చేస్తుంది. ఉబేర్ ప్రోయాక్టివ్ సెక్యూరిటీ రైట్ చెక్స్, లాంగ్ స్టెప్స్, మిడ్‌వే డ్రాప్స్ లేదా రూట్ చేంజెస్ వంటి సమస్యలని మాని టర్ చేస్తుంది అలాగే అవసరమైనప్పుడు సహాయం అందిస్తుంది. మహిళా రైడర్లు ఇంకా డ్రైవర్లు ఉబేర్ 24/7 సేఫ్టీ హెల్ప్‌లైన్ కు యాక్సెస్ పొందుతారు, ఇంకా అవసరమైతే మహిళలకు అత్యవసర సహాయాన్ని కూడా అందిస్తుంది. మరోవైపు ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై సహా హైదరాబాద్ వంటి ఇతర ప్రముఖ నగరాల్లో కూడా ఈ సర్వీస్ తీసుకురావాలని కంపెనీ చూస్తుంది. మహిళల భద్రత ఉబేర్ మోటో విమెన్ సురక్షి తమైన ప్రయాణాన్ని అందించడానికి కంపెనీ లేటెస్ట్ టెక్నాలజీతో కూడిన సేఫ్టీ ఫీచర్స్ ఉపయోగిస్తుంది.



## భారీ లాభాల్లోకి స్టాక్ సూచీలు

**ముంబై, డిసెంబరు 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం భారీ నష్టాల్లోకి జారుకున్న సూచీలు, మళ్లీ అంతే బలంగా పుంజుకొన్నాయి. ఉదయం 1100 పాయింట్లకుపైగా నష్టాల్లోకి జారుకున్న సెన్సెక్స్ చివరికి 840 పాయింట్లు పెరిగి 82,133.12 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 219.60పాయింట్లు పెరిగి 24,768.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.79గా ఉంది. టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిసాయి. భారతీ ఎయిర్ టెల్, ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, టైటాన్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్‌ధర 73.94డాలర్లు, బంగారంఔన్సు 2,688డాలర్ల వద్ద కొనసాగింది.



# వాణిజ్యం

## అమెజాన్ రూ.8.3 కోట్లు విరాళం

**వాషింగ్టన్, డిసెంబరు 13:** కొద్ది రోజుల్లో అమెరికా అధ్యక్ష పీఠాన్ని అధిరోహించనున్న డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకార నిధికి అమెజాన్ ఒక మిలియన్ డాలర్ల(రూ.8.3 కోట్లు) విరాళంగా ఇవ్వాలని యోచిస్తోంది. తన ప్రైమ్ వీడియో సర్వీస్లో ట్రంప్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కూడా ప్రసారం చేయనుందని కంపెనీ ప్రతినిధి ఇప్పటికీ ధ్రువీకరించారు. ఇందు కోసం అమెజాన్ మరో రూ.8.3 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ నేపథ్యంలో త్వరలో దికోస్ ట్రంపును కలవబోతున్నట్లు కూడా వార్తలొస్తున్నాయి. ఇప్పటికి చైర్మన్ మార్క్ జూకర్‌బర్గ్ ఇటీవల ట్రంప్ నివాసంలో కలిసి తన ప్రమాణ స్వీకార నిధికి ఒక మిలియన్ డాలర్లను విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. కాబోయే అధ్యకుడితో తమ సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు ప్రధాన టెక్ కంపెనీలు ప్రయత్నిస్తున్నట్లు తెలిస్తుంది. కాగా, ట్రంప్ తన మొదటి పదవీకాలంలో అమెజాన్ను విమర్శించారు. గతంలో టెజోస్కు చెందిన వాషింగ్టన్ పోస్ట్ రాజకీయ కవరేజీపై ట్రంప్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. 2019లో ట్రంప్ మొదటి హయాంలో పెంటగాన్ కాంట్రాక్టుకు సంబంధించి అమెజాను విరుద్ధంగా వ్యవహరించారనే వాదనలున్నాయి. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత బిజోస్ న్యూయార్క్‌లో జరిగిన డీల్ బుక్ సమ్మిట్లో మాట్లాడుతూ ట్రంప్ రెండోసారి అధికారంలోకి రావడంపై సంతోషంగా ఉన్నానని చెప్పారు. ప్రస్తుతం ఆయన అనుసరిస్తున్న ప్రణాళికలను సమర్థిస్తున్నట్టు తెలిపారు. 2021జనవరి 6న అమెరికా కేపిటల్ భవనంపై జరిగిన దాడి తర్వాత ట్రంప్ ఫేస్ బుక్ ఖాతాను నిలిపేస్తున్నట్లు మెటా ప్రకటించింది. 2023 ప్రారంభంలో కంపెనీ తన ఖాతాను పునరుద్ధరించింది.



## ఐదేళ్లలో 8వేల మారుతి సర్వీసింగ్ కేంద్రాలు

**ముంబై, డిసెంబరు 13:** వాహన తయారీ దిగ్గజం మారుతీ సుజుకీ ఇండియా దేశవ్యాప్తంగా సర్వీసింగ్ కేంద్రాలను విస్తరిస్తోంది. 2030-31 నాటికి మొత్తం 8,000 టచ్ పాయింట్లు అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా చేసుకున్నట్టు సంస్థ ఎండీ, సీఈవో హిసాటీ టాకేయూచీ తెలిపారు. నెక్సా 500వ టచ్ పాయింట్‌ను కంపెనీ తాజాగా ప్రారంభించింది. సెక్సా, అరీనా బ్రాండ్లలో మారుతీ సుజుకీ ఇండియాకు ప్రస్తుతం దేశవ్యాప్తంగా 5,240 సర్వీసింగ్ కేంద్రాలు ఉన్నాయి. కస్టమర్లకు సౌలభ్యం, ఉత్తమ కారు యాజమాన్య అనుభవాన్ని స్థిరంగా అందించడమే మా లక్ష్యం. వినియోగదార్లకు దగ్గరవ్వాలి. అక్కడ మారుతీ సుజుకీ సర్వీస్ టచ్‌పాయింటిని కనుగొనగలమన్న భరోసా వారికి ఉంటుంది. వార్షిక తయారీ పథకం, అమ్మకాలను ప్రణాళికలు పెంచడానికి ప్రణాళిక చేస్తున్నందున సర్వీస్ నెట్‌వర్కు ఏకకాలంలో బలోపేతం చేస్తాం అని టాకీయూచీ వివరించారు. మారుతీ సుజుకీ తన మొదటి నెక్సా సర్వీస్ సెంటర్‌ను 2017 జూలైలో ప్రారంభించింది. 2023-24లో 90 కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఒక సంవత్సరంలో ఇదే అత్యధికం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు కంపెనీ కొత్తగా 78 నెక్సా సర్వీస్ టచ్‌పాయింట్లను తెరిచింది. 500ల సర్వీస్ టచ్పాయింట్ల మైలురాయిని 7 సంవత్సరాల 5 నెలల వ్యవధిలో చేరుకుంది.



## ఆర్‌బిఐకి బాంబు బెదరింపులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మరోసారి బాంబు బెదరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. ఇ-మెయిల్ ద్వారా బాంబు బెదరింపులు వచ్చాయి. మెయిల్‌లోని సందేశం మొత్తం రష్యన్ భాషలో ఉందని ఆర్‌బిఐ తెలిపింది. నెల వ్యవధిలో ఇలాంటి సంఘటన జరగడం ఇది రెండోసారి. బెదరింపులకు పాల్పడిన వ్యక్తిపై ముంబైలోని మాతా రమాబాయి మార్గ్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ విషయంపై పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. నిందితుడిని పట్టుకొనేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారని బ్యాంకు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, ఈ యేడాది నవంబరు 16న ఆర్‌బిఐకి కస్టమర్ కేర్ నంబర్‌కు బాంబు బెదరింపు కాల్ వచ్చింది. ఆ సమయంలో కాల్ చేసిన వ్యక్తి లష్కరే తోయిబా సిఇఒగా తనను తాను పేర్కొన్నారు. బెదరించే ముందు ఫోన్‌లో పాట పాడినట్లు తెలిసింది. లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ 2008లో ముంబైలో దాడులకు పాల్పడిన విషయం విదితమే. ఇది భారత్‌లోనే అత్యంత ఘోరమైన ఉగ్రవాద దాడుల్లో ఒకటి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.